ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
3-2-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 3, పేజీలు : 10+4 వెల : 6.50



టిఎస్‌ఎస్‌పిడిసిఎల్‌లో 1601 ఉద్యోగాలకు ప్రకటన 2లో
తమిళనాట భారీ వర్షాలు, స్కూళ్లు బంద్ 5లో




# దివికేగిన 'కళాతపస్వి'

## దిగ్గజ దర్శకుడు కె విశ్వనాథ్ కన్నుమూత

ఒక శంకరాభరణం, సాగర సంగమం, స్వాతిముత్యం, సిరిసిరి మువ్వ వంటి సినిమాలతో తెలుగు ఆత్మగౌరవాన్ని జాతీయ స్థాయిలో రెపరెపలాడించిన దిగ్దర్శకుడు ఇక లేరు. తెలుగు సినిమాలకు సిరివెన్నెలలు కురిపించిన ఆపద్బాంధవుడు పరమపదించారు. తెలుగు సినిమాల్లో సంగీతానికి పెద్ద పీట వేసి, శృతి లయలు నేర్పిన దర్శక యశస్వి గురువారం అర్ధరాత్రి కన్నుమూశారు.

తెలుగు చలన చిత్రరంగంలో దర్శక ధ్రువతార ఐదు దశాబ్దాలుపైగా సినీ ప్రస్థానం సిరిసిరి మువ్వ, శంకరాభరణం, సాగరసంగమం వంటి ఎన్నో కళాత్మక చిత్రాల సృష్టికర్త

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి2:** కళాతపస్వి, ప్రముఖ దర్శకుడు కె.విశ్వనాథ్(93) దివంగతులయ్యారు. ఒక శంకరాభరణం, సాగర సంగమం,స్వాతిముత్యం,సిరిసిరి మువ్వ వంటి సినిమాలతో తెలుగు ఆత్మగౌరవాన్ని జాతీయ స్థాయిలో రెపరెప లాడించిన దిగ్దర్శకుడు ఇక లేరు. తెలుగు సినిమాలకు సిరివెన్నెలలు కురిపించిన ఆపద్బాంధవుడు పరమపదించారు. తెలుగు సినిమాల్లో సంగీతానికి పెద్ద పీట వేసి,శృతి లయలు నేర్పిన దర్శక యశస్వి గురువారం అర్ధరాత్రి కన్నుమూశారు. కొన్ని రోజులుగా వయసు రీత్యా వచ్చిన అనారోగ్య సమస్యలతో సతమతం అవుతున్నారు. ఆయన ≫2



ఢిల్లీ లిక్కర్ కేసు:

# ఇడి ఛార్జిషీట్‌లో కవిత, కేజ్రీవాల్

### లిక్కర్ వ్యాపారితో కేజ్రీవాల్ వీడియో కాల్: ఇడి ఆరోపణ

### వైఎస్సార్సీ ఎంపి మాగుంట సహా ఛార్జిషీటులో 17 మంది

### ఆ ఆరోపణలు కల్పితం: ఢిల్లీ సిఎం కేజ్రీవాల్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి2:** ఢిల్లీ లిక్కర్ స్కాం కీలక మలుపు తిరిగింది. ఢిల్లీ మద్యం కుంభకోణం మనీలాండరింగ్ కేసులో ఈడీ దాఖలు చేసిన సప్లిమెంటరీ చార్జిషీట్‌ను రౌస్ అవెన్యూ ప్రత్యేక కోర్టు పరిగణనలోకి తీసుకుంది. చార్జిషీట్‌లో పేర్కొన్న నిందితులకు న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఈనెల 23కి వాయిదా వేసింది. ఈడీ దాఖలు చేసిన సప్లిమెంటరీ చార్జిషీట్‌లో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్,తెలంగాణ ఎమ్మెల్సీ కవితతో పాటు వైసీపీ ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి సహా 17 మంది పేర్లను ప్రస్తావించింది. లిక్కర్ స్కాం ఆరోపణలు ఎదుర్కొంటున్న కవిత 10 సెల్‌ఫోన్లు మార్చినట్లు ఈడీ చార్జ్‌షీటులో ఆరోపించింది. సాక్ష్యాలు ధ్వంసం చేసిన వారిలో కవిత పేరును ప్రస్తావించింది. ఎమ్మెల్సీ కవిత అనుచరుడు వి.శ్రీనివాసరావును విచారించినట్టు ఈడీ వివరించింది. వి.శ్రీనివాసరావు వాంగూల్మాన్ని చార్జిషీట్‌లో ప్రస్తావించింది. కవిత ఆదేశంతో అరుణ్‌పిళ్లైకి శ్రీనివాసరావు రూ.కోటీ ఇచ్చారని ఈడీ వెల్లడించింది. ఈ కేసుకు సంబంధించి జనవరి 6న 13,657 పేజీల అనుబంధ చార్జిషీట్‌ను దాఖలు చేసిన ఈడీ ఐదుగురి పేర్లు,ఏడు కంపెనీలను చేర్చింది.విజయ్‌నాయర్,అభిషేక్ బోయినపల్లి,శరత్‌చంద్రారెడ్డి,బినోయ్‌బాబు,అమిత్ అరోరాలను నిందితులుగా చేర్చింది. సౌత్ గ్రూప్ లావాదేవీల్లో శరత్ చంద్రారెడ్డి, అభిషేక్,విజయ్ నాయర్ కీలక వ్యక్తులుగా ఉన్నారు. మొత్తం చార్జిషీట్‌పై 428 పేజీలతో ఈడి ఫిర్యాదు ≫2

# నేటి నుంచి అసెంబ్లీ

### గవర్నర్ ప్రసంగం తీరుపైనే అందరి దృష్టి

### రెండేళ్ల తర్వాత సభలోకి రానున్న గవర్నర్

### అమీతుమీకి సిద్ధమైన అధికార, విపక్షాలు

### శాసనసభ వద్ద మూడు అంచెల్లో పోలీసు బందోబస్తు



గురువారం అసెంబ్లీ వద్ద పోలీసుల భారీ బందోబస్తు దృశ్యం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి2:** రాష్ట్ర బడ్జెట్ సమావేశాల నిర్వహణకు సర్వం సిద్ధమైంది. అధికార,విపక్షాలు సభలో అమీతుమీకి సిద్ధమయ్యాయి. సభలో ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు విపక్షాలు సిద్ధం కాగా, విపక్షాల ఆరోపణలను తిప్పికొట్టేందుకు అధికార పక్షం సన్నద్ధమైంది. ఈ నేపథ్యంలో బడ్జెట్ సమావేశాలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి.2023-24 ఆర్థిక సంవత్సర వార్షిక పద్దుకు ఆమోదం కోసం... శాసనసభ,శాసనమండలి ఈనెల 3వ తేదీ నుంచి సమావేశం అవుతున్నాయి. ఉభయ సభల సంయుక్త సమావేశంతో సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ఉద్దేశించి శుక్రవారం మధ్యాహ్నం 12:10 గంటలకు గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ప్రసంగిస్తారు. రెండేళ్ల తర్వాత సభ్యులను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించనున్నారు. కొత్త సమావేశం కానుందన.. గత ఏడాది బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా గవర్నర్ ప్రసంగం లేదు. దీనిపై రాజ్‌భవన్,రాష్ట్ర ప్రభుత్వం మధ్య వివాదం రేగింది. ప్రస్తుతం కూడా గత సమావేశాలను కొనసాగిస్తూ గవర్నర్ ప్రసంగానికి అవకాశం లేదని మొదట తెలిపారు. అయితే, తన ప్రసంగం లేకపోవడంతో బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ మొదట అనుమతి ఇవ్వలేదు. దీనిపై ప్రభుత్వం రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానాన్ని ఆశ్రయించింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సూచన మేరకు.. ఇరు పక్షాల న్యాయవాదులచర్చల అనంతరం రాజ్‌భవన్,రాష్ట్ర ≫2



3లో

ఈ కొత్త రాష్ట్రాన్ని కాపాడుకునే బాధ్యత నాది -గవర్నర్ తమిళిసై

# వారి దృష్టి ఎన్నికలపైనే

### ఆర్థికాభివృద్ధి కోసం తపిస్తే భారత్ నం.1 అవుతుంది..

### బడ్జెట్‌లో దేశాభివృద్ధికి నిధులు లేవు

### 'డీ కోడ్ ది ఫ్యూచర్' సదస్సులో ఐటి మంత్రి కెటిఆర్



**హైదరాబాద్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** భారత్‌లో ఆర్థిక అభివృద్ధికంటే కూడా రాజకీయాలపై ఎక్కువ దృష్టి పెడతారని ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి కె.తారకరామారావు అన్నారు. ఇతర దేశాల మాదిరిగా మనదేశంలో ఆర్థిక అభివృద్ధిపై దృష్టిపెడితే నెంబర్‌వన్‌గా ఎదుగుతామన్నారు. గురువారం నేషనల్ హ్యూమన్ రిసోర్స్ డెవలప్‌మెంట్ జాతీయ సదస్సు హైదరాబాద్‌లో జరిగింది. గురువారం నుంచి మూడు రోజుల పాటు ఈ సదస్సు జరగనుంది. ఈ సదస్సుకు 1000 మంది డెలిగేట్లు, 100మంది వక్తలు పాల్గొంటున్న సదస్సు మంత్రి కెటిఆర్ ప్రారంభించారు. ఈ జాతీయ సదస్సుకు దేశ వ్యాప్తంగా ఉన్న హెచ్ఆర్ నిపుణులు హాజరు అయ్యారు. హెచ్ఆర్‌లో వస్తున్న మార్పులు, టెక్నాలజీ పరంగా తీసుకుంటున్న చర్యలపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. ఇది 25వ సారి జరుగుతున్న వార్షిక సదస్సు అని, ఈ సమావేశాలు హైదరాబాద్ ఆతిథ్యం ఇవ్వడం సంతోషకంగా ఉందని వక్తలు అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన డీ కోడ్ ది ఫ్యూచర్ అనే అంశంపై మంత్రి కెటిఆర్ మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చైనా మానవ వనరులను సమృద్ధిగా ఉపయోగించుకుంటే జపాన్ అతిపెద్ద మూడో ఆర్థిక వ్యవస్థగా ఉందన్నారు. జపాన్ వ్యవస్థలపై పెట్టుబడులు సరిగాపెడుతుందన్నారు. కానీ భారత్‌లో అందుకు భిన్నంగా ఉందన్నారు. భారత్‌లో ఆర్థికాభివృద్ధి కంటే కూడ రాజకీయాలపై దృష్టి పెడతారన్నారు. ఇతర దేశాల మాదిరిగా మన కూడా ఆర్థిక వ్యవస్థ దృష్టిసారించాలన్నారు. తెలంగాణలో తలసరి ఆదాయం 2014లో రూ.1.24లక్షలు ఉందని, ప్రస్తుతం తలసరి ఆదాయం రూ.2.78లక్షలు అయిందన్నారు. దేశంలో తలసరి ఆదాయం రూ.1.49లక్షలు మాత్రమే అన్నారు. మన దేశం ఆర్థిక వనరులను ఉపయోగించుకుంటే ఇప్పటికే నెంబర్‌వన్ స్థానంలో ఉండేదన్నారు. కానీ ఇక్కడ రాజకీయాలవైపు ఎక్కువ దృష్టిసారిస్తారన్నారు. తెలంగాణ తలసరి ఆదాయం కంటే దేశ తలసరి ఆదాయం చాలా తక్కువగా ఉందన్నారు. దేశం ఎలాంటి నాయకుల చేతుల్లో ఉందో అర్థమవుతుందన్నారు.

భారత్‌లో ఎంతో మంది తెలివైన నేతలు ఉన్నారని, అయితే మెరుగైన ఆర్థిక వ్యవస్థ, భవిష్యత్తు తరాలకు మనకంటే మ ంచి భవితను అందించే అంశాలపై వారు దృష్టి పెట్టట్లేదన్నారు. ప్రజాస్వామ్య దేశమైన భారత్‌తో ఏడాదంతా ఎక్కడో ఒక చోట ఎన్నికలు జరుగుతూనే ఉంటాయన్నారు. వారి దృష్టంతా ఎన్నికలపైనే ఉంటుందన్నారు. దేశంలో ఇప్పుడున్న ప్రధాన సమస్య ఇదేనన్నారు. బుధవారం కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టిందని, అప్పటికే అనేక రాష్ట్రాలు తమ ప్రతిపాదనలు కేంద్రానికి పంపాని అన్నారు. కానీ దేశ అభివృద్ధి కోసం కేటాయింపులు చేసినట్లు ఎక్కడా కనిపించలేదన్నారు. చైనా, జపాన్ లాంటి దేశాలు అభివృద్ధిలో దూసుకెళ్తున్నాయన్నారు. మన దేశంలో 60శాతం జనాభా యువతే, దేశంలో ఎన్నికల కోసమే ప్రభుత్వాలు పనిచేస్తాయన్నారు. మన యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారన్నారు. ≫2

# 6 నుంచి రేవంత్ యాత్ర

## ప్రజల గొంతుక అసెంబ్లీలో వినిపిస్తా

### బడ్జెట్ సమావేశాలు 30-35 రోజులు నిర్వహించాలి: సిఎల్‌పినేత భట్టి



**హైదరాబాద్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** ప్రజా సమస్యలు, ప్రభుత్వ వైఫల్యాలను ఎజెండా తీసుకుని ప్రజల గొంతుక అసెంబ్లీలో గలం వినిపించనున్నట్లు సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క అన్నారు.గురువారం సిఎల్‌పి కార్యాలయంలో మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ శాసనసభ సమావేశాలు కనీసం 30 నుంచి 35 రోజులు పాటు నిర్వహించాలని బిఏసి సమావేశంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేయనున్నట్లు తెలిపారు.నీళ్లు, నిధులు, నియామకాలు, ఆత్మగౌరవం కోసం కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రాన్ని సాధించుకున్నామని, వీటితో ముడిపడి ఉన్న సమస్యలన్నింటిని పరిష్కరించాలని అసెంబ్లీలో ప్రస్తావిస్తానన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి ఎనిమిది సంవత్సరాలు అవుతున్న నిరుద్యోగ, యువతీ యువకులు ఉద్యోగాల కోసం ఎదురు చూస్తూనే ఉన్నారన్నారు. కోదోగ్యాల నోటిఫికేషన్ల గురించి స్పష్టమైన సమాధానం లేదన్నారు. వ్యవసాయానికి సంబంధించి విద్యుత్ కోతలు, రుణమాఫీ, పోడు భూముల సమస్యలు, ధరణి డబుల్ బెడ్ రూం ఇండ్లు, ≫2

### మేడారం సమ్మక్క సారలమ్మ నుంచి ప్రారంభం

### తొలి విడతలో 50-60 కి.మీ

### టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లురవి




**హైదరాబాద్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పాదయాత్ర చేపట్టనున్నట్లు ఆ పార్టీ సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి తెలిపారు. గురువారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈనెల 6వ తేది నుంచి రేవంత్ రెడ్డి పాదయాత్ర చేపడుతున్నారని, ములుగు నియోజకవర్గంలోని మేడారం సమ్మక్క, సారలమ్మ నుంచి పాదయాత్ర ఉంటుందన్నారు. తొలివిడతో 50-60 కిలోమీటర్లు పాదయాత్ర ఉంటుందన్నారు. తాను కూడా బెల్లయ్య నాయక్‌ను ఆదర్శంగా తీసుకుని రేవంత్‌తో నడుస్తానన్నారు. పాదయాత్ర మొదట భద్రాచలం నుంచి అనుకున్నాం, కానీ బడ్జెట్ సమావేశాల కారణంగా సిఎల్‌పి నేత భట్టి అసెంబ్లీలో ఉంటారు అందుకే లోకేషన్ మార్చుకున్నట్లు తెలిపారు. అన్ని జిల్లాలో పాదయాత్ర ఉంటుందన్నారు. మరో సీనియర్ నేత చామల కిరణ్ మాట్లాడుతూ కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు నడవటం మామూలు కాదని, ఎండా, వాన, చలి అని లెక్క చేయకుండా నడిచారన్నారు. కుటుంబాన్ని వదలి నాలుగున్నర నెలలు నాలుగువేల కిలోమీటర్లు నడిచారన్నారు.

# జులై 1న గ్రూప్-4 పరీక్ష

### ఉదయం పేపర్-1.. మధ్యాహ్నం పేపర్-2

### నేటితో ముగియనున్న దరఖాస్తు గడువు



**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ కోసం తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీ ఎస్‌సీ) జారీచేసిన గ్రూప్-4 పరీక్షను జులై 1న నిర్వహించనున్నారు. పరీక్షను 33 జిల్లాల్లోనూ నిర్వహించనున్నట్టు టీఎస్‌సీఎస్‌సీ గురువారం ఒకప్రకటనలో స్పష్టంచేసింది. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ కేటగిరీల ప్రభుత్వ ఉద్యోగాలభర్తీకోసం టీఎస్‌పీఎస్‌సీ డిసెం బర్1, 2022న గ్రూప్-4 నోటిఫి కేషన్‌ను.. నోటిఫికేషన్ నంబర్ ≫2




గురువారం కేరళలోని కన్నూరులో మంటల్లో కాలిపోతున్న కారు

# కారులో మంటలు.. దంపతులు సజీవదహనం

## గర్భిణిని ఆసుపత్రికి తీసుకెళ్తుండగా దుర్ఘటన

**కన్నూరు,ఫిబ్రవరి 2:** ప్రయాణిస్తున్న కారు హటాత్తుగా మంటల్లో చిక్కుకోవడంతో గర్భిణీభార్యతోపాటు భర్త ఇరువురూ కారులోనే సజీవదహనం అయిన సంఘటన కేరళలోని కన్నూరువద్ద జరిగింది. అత్యంత విషాదంగా మారిన ఈ సంఘటనలో 26 ఏళ్ల రీషా అనే యువతి, ఆమె భర్త 35 ఏళ్లప్రిజిత్‌లు ఒక జిల్లా ఆసుపత్రికి వెళుతున్నారు. ఆమెకు నొప్పి ఎక్కువ కావడంతో ఆసుపత్రికి తీసుకెళుతున్నట్లు పోలీసులు తెలిపారు. మారుతి ఎస్‌ప్రెస్సో కారులో ఆరుగురుప్రయాణిస్తున్నారు. నలుగురు వెనుక సీటులో ఉంటే ఒక చిన్నారి కూడా ఉంది. వెనుకసీటులో ఉన్నవారుమాత్రం ప్రమాదంనుంచి తప్పించుకోగలిగారు. ముందుసీట్లో ఉన్న దంపతులు మాత్రం ప్రమాదంలో చిక్కుకునిపోయారు.

సమయానికి తలుపులు తెరచుకోకపోవడంతో వారంతా కారులోనే ఉండిపోయి మంటల్లో చిక్కుకుని దగ్ధం అయిపోయారు. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఇహుటాహుటిన ప్రమాద ప్రాంతానికి వెళ్లారు. అప్పటికే ప్రిజిత్ రీషాలు చనిపోయారు. ప్రత్యక్ష సాక్షులు కూడా వారిద్దరినీ రక్షించేందుకు ఎంతోప్రయత్నంచేసారు. కానీ వీలుకాకపోయింది. కొందరు స్థానికులు కారువద్దకుపరుగులుతీసినా ఎక్కడ పేలుతుందోనన్న భయంతో వారు వెనక్కు తగ్గారు. కారు ముందు సీటుప్రాంతానికే మంటలు వ్యాపించాయి.వెనుకసీటులో ఉన్నవారిని ఆసుపత్రిలో చేర్పించి చికిత్సచేయిస్తు న్నట్లు పోలీసులు తెలిపరాఉ. కన్నూరు సిటీ కమిషనర్ అజిత్‌కుమార్ మాట్లాడుతూ ఇద్దరు మాత్రం మం టల్లో ఆహుతి అయిపోయారని, వెనుకసీటులో ఉన్నవారు సురక్షితంగానే ఉన్నట్లు తెలిపారు.

# ప్రజల గొంతుక అసెంబ్లీలో వినిపిస్తా

>> ఇంటి స్థలాలు, పెరుగు తున్న నిత్యావససర వస్తువుల ధరల నియంత్రణ, పెట్రోల్, డీజిల్ ధరలు, పెంచిన కరెంటు చార్జీల గురించి అసెంబ్లీలో ఖచ్చితంగా ప్రజల గొంతుకగా మాట్లాడనున్నట్లు తెలిపారు. ఇరిగేషన్ ప్రాజెక్టులు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అప్పులు, తదితర ప్రజలఅంశాలపై శాసనసభలో లేవనెత్తి లోతుగా చర్చించడానికి ప్రభుత్వానికి ఒత్తిడి తీసుకునిరానున్నట్లు తెలిపారు. ప్రజలు ఇచ్చిన విజ్ఞప్తులు, పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో వచ్చిన వినతులు అన్నింటిని పరిష్కరించాలని అసెంబ్లీలో లేవనెత్తనున్నట్లు ఎలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రూ.45లక్షల కోట్ల బడ్జెట్ వ్యవసాయరంగానికి కేటాయింపులు సరిగా లేవన్నారు. 2022-23 సంవత్సరంలో వ్యవసాయరంగానికి బడ్జెట్‌లో 3.84శాతం నిదులు కేటాయించగా, ఈ సంవత్సరం 3.20శాతానికి కుదించారన్నారు. కరోనా సమయంలో చాలా మందికి ఉపాధినిచ్చి ఆదుకున్న మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకానికి గత రెండు సంవత్సరాల నుంచి మోడి ప్రభుత్వం బడ్జెట్‌లో భారీగా నిధులను కోత పెట్టారన్నారు. కార్పోరేట్ అగ్రికల్చర్ చేయడానికి మోడి ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసే దిశగా కుట్రలు చేస్తుందన్నారు. ఆదాని చేసిన అతిపెద్ద ఆర్థినేరం గురించి కేంద్ర ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. హాత్ సే హాత్ జోడో యాత్ర గురించి ఈనెల 4వ తేదిన రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మణిక్‌రావ్ ఠాక్రే ఆధ్వర్యంలో సమావేశం జరుగుతుందన్నారు. కార్యాచరణ ప్రణాళికను పార్టీ ప్రకటిస్తుంద్నారు. హాత్ సేహాత్ జోడో యాత్రలో పార్టీ అధిష్టానం ఎక్కడి నుంచి పాల్గొనమంటే అక్కడ నుంచి పాల్గొంటానన్నారు.

# టిఎస్ఎస్పీడిసిఎల్‌లో 1601 ఉద్యోగాలకు ప్రకటన

## 1553 జూ. లైన్‌మెన్, 48 అసిస్టెంట్ ఇంజనీర్లు

### నిరుద్యోగులకు గుడ్ న్యూస్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి2:** తెలంగాణలో నిరుద్యోగులకు గుడ్ న్యూస్. దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ(టిఎస్ఎస్‌పిడిసిఎల్)లో 1601 ఉద్యోగాల భర్తీకి ప్రకటన విడుదలైంది. డైరెక్ట్ ప్రాతిపదికన 1553 జూనియర్ లైన్‌మెన్,48 అసిస్టెంట్ ఇంజనీర్ పోస్టులను భర్తీ చేసేందుకు ఆ సంస్థ గురువారం ఓ ప్రకటన విడుదల చేసింది.

అయితే, ఈ ఉద్యోగాలకు సంబంధించి అన్ని వివరాలతో కూడిన నోటిఫికేషన్‌ను ఈనెల 15 లేదా ఆ తర్వాత తమ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచుతామని పేర్కొంది. రాతపరీక్ష,నైపుణ్యం అధారంగా అభ్యర్థులను ఎంపిక చేయనున్నారు. గతేడాది మే నెలలోనే 1000 జూనియర్ లైన్‌మెన్ ఉద్యోగాలకు పరీక్ష నిర్వహించినప్పటికీ కొందరు వ్యక్తులు ఈ పరీక్షలో అవకతవకలకు పాల్పడినట్లు ఆరోపణలు రావడంతో పోలీసులు దర్యాప్తు చేసిన విషయం తెలిసిందే. దీంతో అభ్యర్థుల ప్రయోజనాల్ని దృష్టిలో ఉంచుకొని నియామక ప్రక్రియను రద్దు చేశారు. తాజాగా, టిఎస్ఎస్పీడిసిఎల్‌లో ఉద్యోగాల భర్తీకి వెంటనే నోటిఫికేషన్ జారీ చేయాలంటూ విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి ఆ సంస్థ చైర్మన్ రఘుమారెడ్డిని ఆదేశించిన నేపథ్యంలో తాజా ప్రకటన వెలువడింది.

జూనియర్ లైన్‌మెన్ ఉద్యోగాలకు పదో తరగతిలో పాటు ఐటిఐ(ఎలక్ట్రికల్ ట్రేడ్, వైర్‌మెన్) లేదాఇంటర్ ఒకేషనల్ కోర్సు (ఎలక్ట్రికల్ ట్రేడ్) ఉత్తీర్ణులై ఉండాలి. రాత పరీక్ష ఆధారంగా ఎంపిక చేస్తారు. జూనియర్ లైన్‌మెన్ ఖాళీలకు రాత పరీక్షతో పాటు పోల్ క్లయింబింగ్ టెస్ట్ నిర్వహిస్తారు. వయో పరిమితి 18 నుంచి 35 ఏళ్లు, వేతన శ్రేణి రూ.24,340 నుంచి రూ.39,405గా నిర్ణయించారు. అదే అసిస్టెంట్ ఇంజనీర్(ఎలక్ట్రికల్) ఉద్యోగాలకైతే ఇంజనీరింగ్‌లో డిగ్రీ(ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్) ఉండాలి. వయోపరిమితి 18 నుంచి 44 ఏళ్ల మధ్య ఉండొచ్చు. వేతన శ్రేణి రూ.64,295 నుంచి రూ. 99,345గా నిర్ణయించారు.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:02/02/23

DAY - SINGAM SERIES Dr No:172
1st Prize Rs.100000/- 135286
2nd Prize Rs.7000/- 47676
3rd Prize Rs.3500/-
03404 14611 21233 29930 34087
42761 49442 62141 82449 97594
4th Prize Rs.200/-
0541 3316 3755 4426 5444 7102 8547
8738 9201 9850
5th Prize Rs.100/-
2551 2923 3855 4184 4669 4856 7424
7593 9036 9948
6th Prize Rs.50/-
0023 1709 3220 4517 5736 7607 9384
0240 1766 3258 4571 5986 7838 9494
0340 1807 3288 4585 6012 7917 9595
0360 1842 3344 4625 6017 7930 9701
0388 1968 3438 4655 6177 7947 9761
0500 2099 3575 4864 6184 8318 9826
0650 2169 3637 4917 6653 8381 9877
0987 2305 3706 5129 6755 8586 9899
1038 2312 3749 5175 6885 8617 9920
1105 2482 3814 5234 6967 8801 9994
1171 2528 3938 5330 7122 8917
1343 2533 4127 5341 7274 8935
1525 2636 4332 5404 7309 9222
1547 2748 4343 5629 7413 9237
1573 2800 4442 5693 7414 9274

DAY - KUIL SERIES Dr No:172
1st Prize Rs.100000/- 336167
2nd Prize Rs.7000/- 23113
3rd Prize Rs.3500/-
18890 18913 21213 35580 44659
49123 54103 65049 81708 82705
4th Prize Rs.200/-
1073 1206 1287 1574 1751 2058 2276
2677 3558 6080
5th Prize Rs.100/-
0735 6027 6945 7813 8013 8246 8556
8714 9074 9440
6th Prize Rs.50/-
0162 1627 3204 5479 6411 7313 8948
0168 1741 3652 5555 6532 7321 9095
0325 1845 3681 5704 6540 7566 9341
0431 1858 3867 5728 6545 7716 9391
0629 2124 3963 5757 6623 7734 9516
0674 2370 3995 5774 6684 7935 9754
0708 2427 4150 5870 6758 8052 9836
0734 2637 4277 5933 6841 8183 9917
0906 2652 4384 5956 6916 8362 9918
0983 2755 4452 6112 6962 8369 9975
1077 2907 4483 6126 7021 8405
1093 2959 4582 6260 7153 8499
1164 3028 4999 6264 7196 8500
1432 3105 5373 6294 7262 8574
1499 3163 5477 6327 7311 8884

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:02/02/23

DAY - ROSA SERIES Dr No:172
1st Prize Rs.100000/- 762839
2nd Prize Rs.7000/- 99421
3rd Prize Rs.3500/-
06420 08229 11155 45071 48443
50959 70560 81693 88753 90220
4th Prize Rs.200/-
0704 1212 3004 3667 5406 5975 7272
7341 8309 9392
5th Prize Rs.100/-
0603 1759 2379 2671 3001 3966 4461
6659 7301 9975
6th Prize Rs.50/-
0022 1621 3054 4899 6838 7733 9145
0048 1857 3319 5060 6930 7772 9366
0113 1944 3440 5160 7041 7823 9514
0250 1994 3517 5331 7056 7903 9854
0267 2033 3579 5427 7096 8121 9862
0307 2063 3589 5531 7111 8433 9897
0408 2176 3840 5667 7113 8504 9901
0479 2182 3887 5841 7145 8536 9935
0605 2219 3905 5904 7265 8688 9939
0617 2420 4134 5921 7304 8732 9954
0655 2465 4191 6224 7513 8789
0860 2536 4342 6338 7532 8888
0874 2563 4445 6353 7594 9020
1519 2573 4658 6416 7685 9046
1550 2776 4878 6728 7727 9127

DAY - DEAR SERIES Dr No:172
1st Prize Rs.100000/- 235624
2nd Prize Rs.7000/- 54543
3rd Prize Rs.3500/-
38401 38493 39863 49102 63129
80096 82701 93503 97484 99312
4th Prize Rs.200/-
0030 2034 2806 3288 5261 6179 7281
8084 8854 9216
5th Prize Rs.100/-
1674 1929 2225 2239 3936 6633 6717
7458 8979 9331
6th Prize Rs.50/-
0141 1824 3096 4258 5483 7289 8910
0211 1838 3139 4290 5518 7461 9132
0236 1893 3415 4377 5583 7501 9145
0297 1989 3621 4402 5649 7564 9348
0386 2207 3800 4435 5920 7689 9450
0513 2282 3844 4485 5948 7974 9483
0567 2304 3856 4731 5961 8022 9516
0712 2492 3862 4970 5995 8127 9754
0849 2621 3919 4976 6069 8265 9810
0872 2640 3969 5041 6388 8318 9910
0977 2670 4005 5042 6461 8518
1052 2791 4138 5136 6794 8541
1139 2824 4148 5219 7076 8551
1357 2920 4206 5228 7133 8700
1367 3091 4216 5304 7176 8791

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:02/02/23

DAY - THANGAM SERIES Dr No:172
1st Prize Rs.100000/- 482893
2nd Prize Rs.7000/- 20364
3rd Prize Rs.3500/-
02302 04771 12054 39405 50754
52197 73501 82988 84424 84497
4th Prize Rs.200/-
0459 0635 2653 3422 3604 5785 7089
7999 8034 8770
5th Prize Rs.100/-
0036 0050 1171 1626 4509 4817 4823
6705 8112 9252
6th Prize Rs.50/-
0032 1175 2978 4110 5936 7632 9246
0127 1199 3482 4194 5941 7634 9408
0248 1288 3521 4206 6000 7662 9411
0506 1343 3540 4258 6036 7749 9432
0508 1411 3555 4259 6049 8077 9626
0584 1535 3556 4322 6126 8176 9707
0634 1666 3562 4451 6140 8209 9776
0747 1853 3657 4483 6381 8239 9889
0773 1866 3659 4488 6525 8385 9949
0912 2137 3663 4684 6608 8653 9959
0968 2342 3720 5303 7109 8851
0978 2434 3776 5436 7122 8871
1138 2795 3935 5636 7215 8933
1143 2940 3980 5683 7589 9019
1147 2953 4106 5691 7613 9042

DAY - VAIRAM SERIES Dr No:31
1st Prize Rs.50000/- 619745
2nd Prize Rs.7000/- 36207
3rd Prize Rs.3500/-
00073 03758 34322 44046 50215
54265 54947 81317 86553 90139
4th Prize Rs.200/-
0576 1275 1481 4201 5116 6209 6411
6701 7588 7643
5th Prize Rs.100/-
0598 0891 3904 5966 7284 7468 7808
8049 8266 8898
6th Prize Rs.50/-
0048 1514 3332 4659 6000 7533 8703
0366 1952 3414 4681 6037 7657 9087
0477 2205 3439 4721 6070 7676 9164
0498 2213 3533 4737 6098 7689 9215
0521 2478 3553 4790 6102 7725 9228
0527 2525 3828 4868 6189 7846 9261
0570 2544 4224 4960 6419 7850 9264
0601 2545 4226 5162 6628 7866 9518
0818 2620 4236 5183 6775 7886 9538
0866 2626 4248 5261 6876 7982 9992
1055 3043 4284 5316 6934 8148
1065 3145 4387 5468 7036 8239
1221 3234 4413 5592 7306 8305
1404 3297 4566 5620 7358 8443
1446 3322 4575 5698 7377 8538

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:02/02/23

DAY - NALLANERAM SERIES Dr No:172
1st Prize Rs.50000/- 658835
2nd Prize Rs.7000/- 93100
3rd Prize Rs.3500/-
04464 04805 13770 44844 51724
56108 59927 69950 86390 96425
4th Prize Rs.200/-
0515 2688 3356 3877 4587 4894 7463
7792 8603 8690
5th Prize Rs.100/-
0311 0571 1382 3098 4515 5735 6851
7359 8428 9863
6th Prize Rs.50/-
0061 1676 3246 5210 6628 7681 9171
0078 1751 3316 5307 6713 7698 9294
0122 1986 3892 5378 6956 7732 9354
0263 2002 3898 5408 7035 7808 9556
0323 2072 3937 5459 7074 8010 9577
0379 2104 3985 5514 7240 8149 9724
0577 2115 4204 5520 7245 8325 9826
0676 2229 4292 5585 7256 8331 9860
0765 2370 4564 5639 7342 8655 9974
0830 2395 4766 6071 7385 8808 9998
0974 2682 4773 6136 7414 8871
0999 2854 4954 6270 7551 8959
1088 2990 4973 6363 7560 8966
1159 3203 4980 6542 7608 9119
1177 3225 5202 6581 7634 9134

DAY - MANI SERIES Dr No:31
1st Prize Rs.50000/- 336201
2nd Prize Rs.7000/- 77000
3rd Prize Rs.3500/-
23509 25391 37545 43372 63417
64686 74651 93264 93621 95715
4th Prize Rs.200/-
0423 1777 3040 3371 4165 5351 7165
7488 8467 9242
5th Prize Rs.100/-
2151 3015 3075 3391 4178 4432 4497
5140 5608 7299
6th Prize Rs.50/-
0060 1886 4111 5479 6658 7952 9160
0123 2024 4186 5520 6670 8078 9184
0298 2191 4216 5564 6710 8329 9270
0372 2196 4362 5720 6804 8387 9319
0384 2366 4539 5831 6813 8416 9359
0685 2585 4580 5840 7032 8482 9367
0694 2948 4634 5863 7125 8571 9636
0860 2963 4661 5937 7250 8598 9838
0914 3252 4765 6049 7262 8618 9879
0992 3317 4776 6070 7371 8657 9898
1403 3369 4792 6082 7615 8732
1421 3605 4862 6093 7716 8784
1566 3611 5061 6220 7739 8856
1616 3720 5460 6443 7890 9029
1863 3919 5477 6593 7916 9044

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:02/02/23

DAY - KUMARAN SERIES Dr No:172
1st Prize Rs.50000/- 725115
2nd Prize Rs.7000/- 45734
3rd Prize Rs.3500/-
04260 09345 26626 31187 47641
49199 60747 63644 82689 96825
4th Prize Rs.200/-
1958 2985 3585 4172 5977 6085 6358
7692 8039 9219
5th Prize Rs.100/-
3060 3488 3672 3715 5000 5047 5357
6013 8291 9476
6th Prize Rs.50/-
0270 1461 2936 4182 6177 7442 8529
0321 1643 3072 4376 6435 7721 8530
0332 1983 3076 4386 6514 7747 8675
0333 1997 3130 4390 6602 7761 8845
0432 2103 3221 4485 6606 7820 8997
0446 2180 3247 4751 6617 7838 9139
0471 2229 3266 4866 6642 7968 9234
0623 2278 3269 4869 6772 8052 9804
0704 2302 3366 4949 6862 8101 9855
0933 2386 3512 5073 7091 8137 9946
1045 2393 3518 5245 7093 8242
1132 2490 3552 5453 7313 8278
1172 2497 3742 5480 7316 8336
1395 2736 4108 5566 7345 8379
1421 2929 4154 5725 7355 8402

DAY - VISHNU SERIES Dr No:172
1st Prize Rs.50000/- 434766
2nd Prize Rs.7000/- 62138
3rd Prize Rs.3500/-
03379 03586 19062 24632 26676
26863 27806 57317 82710 86532
4th Prize Rs.200/-
1148 2541 3109 3615 4240 4267 4335
5629 7538 8130
5th Prize Rs.100/-
0605 1857 1877 2126 2131 3528 4343
5088 6680 7610
6th Prize Rs.50/-
0000 1956 3939 5128 6687 7577 9488
0090 1991 3968 5194 6719 8105 9630
0178 2159 3989 5229 6743 8172 9653
0339 2759 4168 5252 6919 8264 9689
0402 2764 4184 5279 7122 8320 9703
0448 2835 4646 5479 7148 8420 9760
0635 2920 4692 5600 7202 8545 9779
0846 3107 4702 5620 7240 8558 9848
1168 3655 4800 5694 7355 8715 9936
1176 3677 4897 5846 7358 8717 9996
1529 3680 4986 5890 7388 8735
1602 3718 5033 6086 7451 8776
1659 3759 5083 6141 7548 8901
1722 3869 5090 6193 7574 8957
1800 3910 5126 6559 7576 9301

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:02/02/23

SWARNALAXMI SERIES Dr No:172
1st Prize Rs.50000/- 859244
2nd Prize Rs.7000/- 15530
3rd Prize Rs.3500/-
15826 26404 37358 37944 48155
59412 61214 72519 83602 94212
4th Prize Rs.200/-
0894 1437 1458 1881 3363 3517 3558
4586 5049 9849
5th Prize Rs.100/-
3006 3109 3668 4591 5537 5997 8205
8408 8680 9018
6th Prize Rs.50/-
0038 1501 3075 4415 6190 7688 8823
0238 1643 3116 4540 6238 7796 9213
0264 1711 3222 4541 6246 7831 9274
0298 1749 3251 4545 6285 7838 9288
0317 1796 3272 4746 6600 7910 9299
0570 1848 3639 4873 6677 7959 9428
0671 2034 3789 4948 6769 8043 9582
0779 2044 3885 5047 6936 8071 9839
0897 2360 3927 5050 7019 8194 9875
1038 2385 3940 5205 7178 8284 9985
1105 2484 3961 5398 7244 8297
1122 2515 4128 5483 7266 8405
1335 2876 4253 5563 7388 8471
1343 2953 4280 5606 7389 8595
1486 3064 4283 5869 7645 8778

DAY - LION SERIES Dr No:31
1st Prize Rs.50000/- 193869
2nd Prize Rs.7000/- 82196
3rd Prize Rs.3500/-
14230 25590 36308 47644 47989
69146 69612 71569 82473 93381
4th Prize Rs.200/-
1033 2228 3564 4715 5409 6242 6624
7235 7746 8254
5th Prize Rs.100/-
1582 1586 1950 5742 5876 5999 6913
7072 7442 9329
6th Prize Rs.50/-
0128 1756 3449 4465 6239 7523 8837
0190 1777 3514 4622 6298 7531 9020
0448 1808 3531 4846 6311 7708 9211
0451 1887 3624 4980 6395 7724 9356
0489 2006 3641 5046 6481 7769 9460
0580 2423 3692 5102 6524 7840 9585
0632 2424 3751 5117 6583 7850 9598
0760 2470 3835 5237 6672 7992 9627
0832 2503 3862 5440 6687 8103 9771
0952 2573 3873 5477 6857 8189 9952
0953 2814 3962 5785 7041 8349
0956 2847 4037 5874 7111 8387
1077 2960 4195 6137 7136 8468
1124 3262 4250 6141 7333 8588
1651 3312 4421 6158 7429 8753

# ఇడి ఛార్జిషీట్‌లో కవిత, కేజ్రీవాల్

>> నివేదికను కోర్టుకు అందించింది. సౌత్ గ్రూప్ నుంచి రూ.100 కోట్ల లావాదేవీలు జరిగినట్లు దర్యాప్తులో గుర్తించామని ఈడీ స్పష్టం చేసింది, వీటి ఆధారాలను సప్లిమెంటరీ చార్జిషీట్‌లో ఈడీ పేర్కొన్నట్లు సమాచారం. సమీర్ మహేంద్ర నుంచి విజయ్ నాయర్ భారీగా ముడుపులు అందుకోవడంతో పాటు కవిత సన్నిహితుడైన అరుణ్ పిళ్లై సైతం భారీగా ప్రయోజనం పొందిన విషయాన్ని ప్రస్తావించింది. మనీలాండరింగ్‌కు సంబంధించి మొత్తం 17 మంది పేర్లను సప్లిమెంటరీ చార్జిషీట్‌లో ఈడీ పేర్కొంది. లిక్కర్ స్కాం ఆరోపణలు ఎదుర్కొంటున్న విజయ్ నాయర్ ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌తో ఫేస్ టైం వీడియోకాల్ ద్వారా సమీర్ మహేంద్రుతో మాట్లాడించినట్లు ఈడీ చార్జిషీట్‌లో పేర్కొంది. ఈ లావాదేవీల ద్వారా వచ్చిన సొమ్మును ఆమ్ ఆద్మీ పార్టీ గోవాలో ఎన్నికల ప్రచారానికి వాడుకుందని ఆరోపించింది. ఆప్‌కు చెందిన సర్వే బృందాల కార్యకర్తలకు రూ.70లక్షలను నగదు రూపంలో చెల్లింపులు జరిగినట్లు ఈడీ పేర్కొంది. లిక్కర్ లైసెన్సులు ఇప్పించేందుకుగానూ ఆప్ నాయకుల తరఫున విజయ్ నాయర్ సౌత్ గ్రూప్ నుంచి రూ.100 కోట్లు అడ్వాన్స్ తీసుకున్నట్లు గుర్తించినట్లు ఈడీ చెబుతోంది. సౌత్ గ్రూప్‌లో ఎమ్మెల్సీ కవిత,వైసీపీ ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి,అరబిందో పార్మాకు చెందిన శరత్‌చంద్రారెడ్డి ఉన్నారని వారి ప్రతినిధులుగా అభిషేక్ బోయిన్‌పల్లి,రామచంద్ర పిళ్లై,బుచ్చిబాబు వ్యవహరించినట్లు చార్జిషీట్‌లో స్పష్టం చేసింది. మొత్తంమీద తీహార్ జైల్లో ఉన్న సమీర్ మహేంద్రు,శరత్‌రెడ్డి,అభిషేక్ బోయినపల్లి,విజయ్ నాయర్,బినోయ్ బాబు, అమిత్ అరోరా, ఇటీవల అప్రూవర్‌గా మారిన దినేష్ అరోరాతో పాటు ముందస్తు బెయిల్ తీసుకున్న ఇద్దరు మాజీ అధికారులు కుల్దీప్‌సింగ్,నరేంద్రసింగ్,ముత్తాగౌతమ్,అరుణ్ పిళ్లై,సమీర్ మహేంద్ర కంపెనీలను చార్జిషీట్‌లో ప్రస్తావించారు. నవంబర్ 26న మద్యం విధానం వ్యవహారంలో మనీలాండరింగ్ కేసులో 3వేల పేజీలతో ఈడీ తొలి చార్జిషీట్ దాఖలు చేసింది. తొలి చార్జిషీట్‌లో సమీర్ మహేంద్రు,అతనికి చెందిన నాలుగు కంపెనీలపై ఈడీ అభియోగాలు నమోదు చేసింది. సమీర్ మహేంద్ర మనీలాండరింగ్ వ్యవహారంలో దాఖలు చేసిన తొలి చార్జిషీట్‌పై ఫిబ్రవరి 23న విచారణ జరగనుంది.

ఢిల్లీ లిక్కర్ స్కాం చార్జిషీట్‌లో ఈడీ తన పేరు చేర్చడంపై ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ స్పందించారు. ఈడీ చార్జిషీట్ కల్పితమని అన్నారు. అవినీతికి వ్యతిరేకంగా ఈడీ పనిచేయడం లేదన్న ఆయన... అధికారంలో ఉన్న పార్టీ కోసం ఎమ్మెల్యేలను కొనేందుకు,ప్రభుత్వాలను కూల్చేందుకు పనిచేస్తోందని ఆరోపించారు. మోడీ అధికారంలోకి వచ్చాక ఇప్పటి వరకు ఈడీ 5000 చార్జిషీట్లు దాఖలు చేసిందని ఇందులో ఎంత మందికి శిక్ష పడిందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈడీ దాఖలు చేసే చార్జిషీట్లన్నీ బూటకమని కేజ్రీవాల్ తేల్చేశారు. ఈడీని కేంద్రం కేవలం విపక్ష సర్కార్లను కూల్చేందుకే వాడుకుంటున్నారని మండిపడ్డారు. అవినీతిని అంతమొందించేందుకు ఈడీ కేసులు నమోదు చేయడం లేదని, ఎమ్మెల్యేలను బిజెపి కొనుగోలు చేసేందుకు ఉపకరించేందుకే కేసులతో భయపెడుతున్నదని అన్నారు.

# నేటి నుంచి అసెంబ్లీ

>> ప్రభుత్వం మధ్యం ఒప్పందం కుదిరింది. గవర్నర్ ప్రసంగానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించడంతో.... బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు గవర్నర్ అంగీకరించారు. అందుకు అనుగుణంగా శుక్రవారం ఉభయ సభల సంయుక్త సమావేశం జరగనుంది. ఈసారి సభలో గవర్నర్ ప్రసంగం ఎలా ఉంటుందన్న అంశంపైనే అందరి దృష్టి పడింది. ఆమె నేరుగా ప్రభుత్వం పంపిన ప్రసంగ పాఠాన్ని చదువుతారా? తన సొంతంగా ఏవైనా వాక్యాలు చేరుస్తారా? అలా చేరిస్తే ప్రభుత్వం ఏం చేయనుందనేది చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వం అందజేసే ప్రసంగ పాఠమే సభ్యులు పరిగణలోకి తీసుకోవాల్సి ఉంటుందని కొందరు చెబుతున్నారు. ప్రసంగం విషయంలో ఏదైనా అస్పష్టత ఉంటే, ప్రభుత్వం సభలో తీర్మానం ప్రవేశపెట్టే అవకాశం ఉందని అంటున్నారు. కాగా, శుక్రవారం నాటి కోసం గవర్నర్ ప్రసంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రాజ్‌భవన్‌కు పంపింది. అయితే దానికి గవర్నర్ రాత్రి పొద్దుపోయే వరకు కూడా ఆమోదముద్ర వేయలేదన్న ప్రచారం ఉంది. గవర్నర్ ఆమోద ముద్ర రాగానే గవర్నర్ ప్రసంగం ప్రతులను ప్రచురించి సభలో సభ్యులకు అందజేసేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను సిద్దం చేసుకుంది. గవర్నర్ ప్రసంగం పూర్తి అయిన తర్వాత అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన అసెంబ్లీ వ్యవహారాల సలహా కమిటీ (బిఏసి) సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు, అసెంబ్లీ వ్యవహారాల మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, ప్రభుత్వ చీఫ్ విప్ ధాస్యం వినయ్ భాస్కర్, ఆర్థిక మంత్రి హారీశ్‌రావు, కాంగ్రెస్ పక్ష నేత భట్టి విక్రమార్క, ఎంఐఎం పక్ష నేత అక్బరుద్దీన్ ఓవైసి, బిజెపి పక్ష నేత ఈటల రాజేందర్ హాజరవుతారు. ఈ సమావేశంలో సభను ఎన్ని రోజులు నిర్వహించాలి, బడ్జెట్‌ను ఏ రోజు ప్రవేశపెట్టాలి, గవర్నర్ ప్రసంగంపై ఎప్పుడు చర్చ చేయాలి, బడ్జెట్ డిమాండ్లపై ఎప్పుడు చర్చ చేయాలి,బిల్లుల ప్రవేశం, స్వల్పకాలిక వ్యవధి చర్చల అజెండా తదితర అంశాలపై చర్చించి ఓ నిర్ణయానికి వస్తారు. తర్వాత శాసనమండలిలో కూడా మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అధ్యక్షతన మండలి వ్యవహారాలల సలహా కమిటీ(బిఏసి) అటు సమావేశం నిర్వహణ కోసం సన్నాహకాలు పూర్తి చేశారు. సిఎస్, వివిధ శాఖల అధికారులు,పోలీస్ అధికారులతో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి,అసెంబ్లీ వ్యవహారాల శాఖా మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి సమావేశమయ్యారు. సమావేశాల నిర్వహణపై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ పరంగా శాఖల నుంచి ఇవ్వాల్సిన సమాధానాలు,సమావేశాల సన్నద్ధతపై అధికారులతో మున్సిపల్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్‌కుమార్ సమీక్ష నిర్వహించారు. ఈనెల 6న ఉదయం 10-30 గంటలకు ఆర్థిక మంత్రి హారీష్‌రావు బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. అసెంబ్లీ నిర్వహణ సందర్భంగా పరిసర ప్రాంతాల్లో వందల సంఖ్యలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మూడు అంచెల్లో బందబోస్తు ఏర్పాటు చేశారు. అన్ని చోట్ల సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఇదే సమయంలో అసెంబ్లీ ముందు నుంచి వాహనాల రాకపోకల విషయంలో జాగ్రత్తలు తీసుకున్నారు. సమీప ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.



దాదాసాహెబ్‌ఫాల్కే అందుకుంటున్న విశ్వనాథ్ (ఫైల్)



విశ్వనాథ్‌తో సిఎం కెసిఆర్ (ఫైల్)

# దివికేగిన 'కళాతపస్వి'

>> అనారోగ్య సమస్యలు తీవ్రం కావడంతో ఓ ప్రైవేటు ఆసుపత్రికి కుటుంబ సభ్యులు తీసుకెళ్లారు. కానీ ఆయన తుదిశ్వాస విడిచారు. ఆయనకు ఏ సినిమా అత్యధిక ఖ్యాతి తెచ్చిపెట్టిందో ఆ సినిమా విడుదలైన రోజే పరమపదించడం కాకతాళీయం. ఫిబ్రవరి 2,1980న శంకరాభరణ విడుదలైన రోజు, అదే ఫిబ్రవరి 2వ తేదీ,2023న కళాతపస్వి విశ్వనాథుని పరమపదం. దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత పద్మశ్రీ కె.విశ్వనాథ్ తెలుగు సినీ లోకానికి ఎంతో సేవ చేశారు. 1930 ఫిబ్రవరి 19న గుంటూరులోని రేపల్లెలో జన్మించారు.మద్రాస్‌లో విష్ణు స్టూడియోస్‌లో సౌండ్ రికార్డ్ అసిస్టెంట్‌గా తన సినీ జీవితాన్ని ప్రారంభించారు. 1957లో వచ్చిన తోడికోడళ్లు సినిమాకు సౌండ్ ఇంజనీర్‌గా సినిమా కేరీర్‌ను ప్రారంభించారు. ఆ చిత్ర సమయంలో ఆయన పనితనం గుర్తించిన దర్శకుడు ఆదుర్తి సుబ్బారావు విశ్వనాథ్‌కు సహాయ దర్శకుడిగా ఆవకాశం ఇచ్చారు. అన్నపూర్ణమ పిక్చర్స్‌లో దర్శకుడుగా కేరీర్‌ను ప్రారంభించారు. పాతళ భైరవి సినిమాకు సహాయ దర్శకుడుగా పనిచేశారు. 1965లో ఆత్మగౌరవం సినిమాకు పూర్తి స్థాయి డైరెక్టర్‌గా పనిచేసి అదే ఒరవడిని కొనసాగించారు. ఆ సినిమా విజయం సాధించినా ఆయనకు వెంటనే అవకాశాలు రాలేదు, మొదట్లో కొన్ని కమర్శియల్ సినిమాలకు డైరెక్టర్ చేశారు. తర్వాత ఆయన దర్శకత్వంలో వచ్చిన శారత,సిరిసిరి మువ్వ చిత్రాలు మంచి విజయాలు సాధించాయి. ఆయన సినిమాల్లో ప్రముఖంగా చెప్పుకోవాల్సిన చిత్రం శంకరాభరణం. కమల్ హాసన్‌తో ఆయన తీసిన స్వాతిముత్యం ఆస్కార్ బరిలో భారత అధికారిక ఎంట్రీగా ఎన్నికైన ఏకైక తెలుగు చిత్రం. ఆయన దర్శకత్వంలో ఇలా అనేక చిత్రాలు విజయవంతమై ప్రేక్షల ఎంతో ఆదరణ పొందాయి. కళాతపస్వి పరమపదించడంపై తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, కల్వకుంట్ల చంద్రశేఖరరావు తీవ్ర ద్రిగ్భాంతిని వ్యక్తం చేశారు. తెలుగు సినీ దర్శకుల్లో విశ్వనాథ్ అగ్రగణ్యుడని ఏపీ సిఎం జగన్ కొనియాడారు. విశ్వనాథ్ మహాభినిష్క్రమణం తెలుగు సినీ రంగానికి తీరని లోటని పేర్కొన్నారు.

కళాతపస్వి కె.విశ్వనాథ్ కన్నుమూయడంపై పలువురు మంత్రులు,నేతలు సంతాపాలు తెలిపారు. తెలుగు సినిమా దిగ్గజం కళా తపస్వి కె.విశ్వనాథ్ మరణం పట్ల రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన తీసిన సినిమాలు తెలుగు సినిమాకే గర్వకారణమన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి, సినిమాటోగ్రఫీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు సంతాపం తెలిపారు. కళా తపస్వి విశ్వనాథ్ మరణం పట్ల బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సినీ పరిశ్రమకు తీరని లోటని పేర్కొన్నారు, ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.



విశ్వనాథ్‌తో చిరంజీవి (ఫైల్)



విశ్వనాథ్‌తో కమల్‌హాసన్ (ఫైల్)

## వారం - వర్జ్యం

3-2-2023 శుక్రవారం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, మాఘ మాసం, శుక్ల పక్షం, కార్తి శ్రవణం త్రయోదశి సా.06-44; పునర్వసు పూర్తి

వర్జ్యం రా.07-52 ల 09-37

రా.కా.ఉ.10-30-12.00

యమగండం మ.3-00 ల 4-30 వ

దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ

మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** తీర్థ యాత్రలు చేస్తారు. ఆకస్మిక సంఘటనలు జరుగుతాయి.

**వృషభం:** విద్యార్థులకు శుభ యోగం. అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయి.

**మిథునం:** కోర్టు వ్యవహారాలు సానుకూలం. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**కర్కాటకం:** వృథా కాలక్షేపం చేస్తారు. ఉద్యోగులకు అదనపు ఆదాయం.

**సింహం:** ఆదాయానికి మించిన ఖర్చులు. వివాదాలకు దూరంగా వుంటే మంచిది.

**కన్య:** శుభ వార్తలు వింటారు. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. ప్రయాణ సూచన.

**తుల:** ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి. విద్యార్థులు అధిక శ్రమ చేయాల్సి ఉంటుంది.

**వృశ్చికం:** మీ శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. ప్రముఖులతో పరిచయం.

**ధనుస్సు:** వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది. సాహస నిర్ణయాలు తీసుకుంటారు.

**మకరం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**కుంభం:** అనూహ్యంగా మొండి బకాయిలు వసూలు. మిత్రులను కలుసుకుంటారు.

**మీనం:** ఉత్సాహంగా గడుస్తుంది. క్రయ-విక్రయాలు సామాన్యంగా వుంటాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# ఎన్నికలపైనే

>> ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని మనం ఆలోచన చేయడం లేదన్నారు.ఎవరో ఉద్యోగాలు సృష్టిస్తారని ఎదురుచూడం ఎందుకన్నారు. మన దేశం నుంచి ప్రపంచస్థాయిలో గుర్తించదగిన బ్రాండ్స్ ఎందుకు రావడం లేదన్నారు. ఆవిష్కరణలు చేస్తూ చిన్న చిన్న దేశాలుముందుకు వెళ్తున్నాయన్నారు. సింగపూర్ మన హైదరాబాద్ కంటే చిన్నగా ఉంటుందన్నారు. కానీ ఈ రోజు ఆర్థిక వ్యవస్థ విషయంలో వేగంగా ముందుకుపోతుందన్నారు. దేశాభివృద్ధిలో తెలంగాణ పాత్ర గణనీయమైందన్నారు. దేశ జిడిపిలో ఐదుశాతం వాటా రాష్ట్రానిదే. తెలంగాణ త్రి ఐ అటే ఇన్నోవేషన్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఇంక్లూసివ్ గ్రోత్ విధానంతోముందుకు పోతుందన్నారు. టిఎస్ఐపాస్‌తో కంపెనీలకు ఆన్‌లైన్‌లో 15 రోజుల్లో అనుమతులు ఇస్తున్నామన్నారు. 16వ రోజు అనుమతి రాకపోతే ఆటోమెటిగ్‌గా అనుమతి ఇచ్చినట్లే అవుతుందన్నారు. అమెజాన్‌కు చెంది ప్రపంచంలోనే పెద్ద క్యాంపస్ హైదరాబాద్‌లో ఉందని, గుగుల్, ఉబర్ లాంటి కంపెనీలు తమ రెండవ క్యాంపస్‌లను అమెరికా తరువాత హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తున్నాయన్నారు. ఇతర దేశాల మాదిరిగా భారత్‌లోనూ ఆర్థికాభివృద్ధిపై దృష్టిసారిస్తే నెంబర్ స్థానానికి వస్తామన్నారు.

ప్రపంచ వ్యాక్సిన్ కేపిటల్‌గా హైదరాబాద్ వెలుగొందుతుందని అన్నారు. 1/3వ వంతు వ్యాక్సిన్‌లు ఇక్కడి నుంచే తయారవుతున్నాయన్నారు. ఐటి, అగ్రికల్చర్ గ్రోత్ ప్రతియేడాది పెరుగుతున్నాయన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట కాళేశ్వరంను నాలుగు సంవత్సరాలలో పూర్తిచేసినట్లు తెలిపారు. సిఎం కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అద్భుతంగా అభివృద్ధిలో ముందుకెళ్తుందన్నారు.

# గ్రూప్-4 పరీక్ష

>> 19-2022ను జారీ చేసింది. గ్రూప్-4 నోటిఫికేషన్‌ను జారీ చేసిన సమయంలో 9163 పోస్టులను భర్తీ చేయనున్నట్లు ప్రకటించినప్పటికీ.. ఆ తరువాత వాటిలో పోస్టులను తగ్గించారు. అనంతరం బీసీ గురుకులాల్లోని 141 పోస్టులను కలిపి ప్రస్తుతం 8180 పోస్టులకు గ్రూప్-4 పరీక్షను నిర్వహించనున్నారు. గ్రూప్-4 పరీక్షను జులై 1న ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్‌లలో నిర్వహిస్తారు. ఉదయం 10 గంటల నుంచి 12.30 గంటల వరకు జనరల్ స్టడీస్‌లో పేపర్-1ను నిర్వహిస్తారు. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటలవరకు సెక్రెటేరియల్ ఎబిలిటీస్‌పై పేపర్-2ను నిర్వహిస్తారు. పేపర్-1ను 150 మార్కులకు..పేపర్-2ను కూడా 150మార్కులకు ఓఎంఆర్ షీట్‌లో పరీక్షను నిర్వహించనున్నట్లు కమిషన్ కార్యదర్శి గురువారం జారీ చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. గురువారం సాయంత్రం వరకు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 9,08,061 మంది పరీక్షకు దరఖాస్తు చేసుకున్నారు. నేటితో దరఖాస్తు గడువు ముగియనుంది.

భారీ ఊరట పేరిట

## మధ్యతరగతి వేతన జీవులకు కేంద్రం మొండిచేయి

సిసిజిజిఒఒ జాతీయ ఉపాధ్యక్షుడు వి.కృష్ణమోహన్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని స్వల్పంగా పెంచి మధ్యతరగతి వేతన జీవులకు భారీ ఊరట పేరుతో ప్రచారం చేసుకోవడం సమంజసం కాదని కేంద్ర ప్రభుత్వ గెజిటెడ్ ఆఫీసర్స్ ఆర్గనైజేషన్స్ కాన్ఫెడరేషన్(సీసీజీజీఓఓ) జాతీయ ఉపాధ్యక్షుడు వి.కృష్ణమోహన్ పేర్కొన్నారు. పాత, కొత్త పన్ను విధానాలను కొనసాగిస్తూ క్రమంగా పాత పన్ను విధానాన్ని ఎత్తేయటానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు ఈ బడ్జెట్ ద్వారా స్పష్టమైందని, పరోక్ష పన్నుల ద్వారా వేతనాల నుంచి ఆదాయాన్ని రాబట్టుకుంటున్న ప్రభుత్వం వాటిపై భారీగా పన్ను వేయటమే అర్ధరహితమని, కార్పొరేట్లు, ధనికులకు అధిక పన్ను రాయితీ ఇచ్చిన ప్రభుత్వం చిన్న, మధ్యతరగతి ఉద్యోగులకు ఏమాత్రం ప్రయోజనం కలిగించలేదని పేర్కొన్నారు. కొత్త పన్ను విధానంలో పన్నురాయితీ రూ.5లక్షల నుంచి రూ.7లక్షలకు పెంచారని, కాని కొత్త విధానంలో ఎలాంటి మినహాయింపులుండబోవని పేర్కొన్నారు. ఈ బడ్జెట్ ద్వారా ధరలు ఏమాత్రం తగ్గే అవకాశం లేదని, గృహ నిర్మాణానికి ప్రోత్సాహం లేదని, కేంద్రం ఎన్నికలకు ముందు ప్రతిపాదించిన ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్ అమలు కోసం విధించిన ఆదాయ పరిమితి రూ.8లక్షలకు పెంచినా కొంత మేరకు మేలు జరిగేదని అన్నారు. బడ్జెట్ సగటు వేతన జీవులకు ఏమాత్రం సంతృప్తిని కలిగించలేదని, ద్రవ్యోల్బణం పెరిగి నిజ ఆదాయం తగ్గి దేశ చరిత్రలో డాలర్‌తో రూపాయి మారవ విలువ పాతాళానికి తగ్గిన తరుణంలో మధ్యతరగతి ఉద్యోగవర్గాలకు ఊరటనిచ్చేలా ఆదాయ పన్ను స్టాండర్డ్ డిడక్షన్‌తోపాటు పొదుపు మొత్తాను పెంచకపోవడం తీవ్ర నిరాశకు గురిచేసిందన్నారు.

## ఇంటర్ పరీక్షలు ముగిసే వరకు మిట్టల్‌ను బోర్డు కార్యదర్శిగా కొనసాగించాలి

నేడు భోజన విరామ సమయంలో విద్యా పరిరక్షణ సమితి నిరసన

**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ముగిసే వరకు నవీన్ మిత్తల్ ను ఇంటర్ బోర్డు కార్యదర్శి, ఇంటర్ విద్య కమిషనర్‌గా అదనపు బాధ్యతల్లో కొనసాగించాలని తెలంగాణ ఇంటర్ విద్యా పరిరక్షణ సమితి డిమాండ్ చేసింది. ఈ మేరకు ఇంటర్ విద్యా పరిరక్షణ సమితి రాష్ట్ర వ్యాప్తంగా నేడు(శుక్రవారం) మధ్యాహ్న భోజన విరామ సమయంలో ప్లకార్డులతో ప్రదర్శనలు చేపట్టాలని నిర్ణయించినట్టు సమితి రాష్ట్ర కన్వీనర్లు మాచర్ల రామకృష్ణ గౌడ్, కొప్పిశెట్టి సురేష్, జంగయ్య తెలిపారు. నవీన్ మిత్తల్ ఇంటర్ బోర్డు కార్యదర్శి, ఇంటర్ విద్య కమిషనర్‌గా అధానపు బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఇంటర్ బోర్డుతోపాటు.. కమిషనరేట్‌లోనూ ఎన్నో సంస్కరణలను తీసుకొచ్చారని వారు గుర్తు చేశారు. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఇంటర్ విద్యార్థుల జవాబుపత్రాల ఆన్‌లైన్ మూల్యాంకనానికి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. ఇంటర్ పరీక్షలు ముగిసే వరకు ఆయనకే అదనపు బాధ్యతలను ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. విద్యా ర్థుల శ్రేయస్సు దృష్ట్యా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవాలని కోరుతూ నేడు మధ్యాహ్న భోజన విరామ సమయంలో ప్లకార్డులతో రాష్ట్రంలోని ప్రభుత్వం జూనియర్ కాలేజీల్లో ప్రదర్శనలు చేపట్టాలని నిర్ణయించినట్టు వారు తెలిపారు.


**తెలంగాణ ప్రభుత్వం**
**ఫారం-6**

జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూసేకరణ) నాగర్‌కర్నూల్ జిల్లా

**ప్రాథమిక ప్రకటన**

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19(1) ప్రకారము

**G2/1577/2022** తేది: 29.12.2022.
గజిట్ నం.252/22

నాగర్‌కర్నూల్ జిల్లా నాగర్‌కర్నూల్ మండలంలోని తూడుకుర్తి గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన ఎ.0.10 గుంటలు భూమి మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకం క్రింద ప్రజా ప్రయోజనార్థం అనగా డిస్ట్రిబ్యూటరి కెనాల్-8 యొక్క మైనర్-1 ఆర్ నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ॥లు 0.10 గుం॥ భూమి డిస్ట్రిబ్యూటరి కెనాల్-8 యొక్క మైనర్-1 ఆర్ నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను ప్రాథమిక ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

**షెడ్యూల్**

గ్రామము : తూడుకుర్తి మండలం : నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్

| క్ర. సం. | సర్వే నెం./ ఎస్. డి. నెం. | పట్టా/ ఇనాం ఈ॥, | భూవర్గీకరణ మెట్ట/ అరుతడి /తరి | భూ సేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము ఎ. గుంటలు | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల ఇతర వ్యక్తులు | పరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు చెట్ల పేర్లు | చెట్ల సంఖ్య | నిర్మాణముల వర్ణము | విస్తీర్ణము |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 766 | లావుని పట్టా | మెట్ట | 0.10 | యస్.శాంతమ్మ భర్త: మశన్న (0.02) మండ్ల వెంకటస్వామి తండ్రిగంగన్న (0.08) | 758 | 771 | 768 | 765 | లేవు | లేవు | లేవు | లేవు |
| | | | మొత్తం | 0.10 | | | | | | | | | |

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19(1)ని అనుసరించి సంబంధిత వ్యక్తులందరి దృష్టికి ఇట్టి విషయాన్ని తెస్తూ ఈ ప్రకటన జారీ చేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 12లో గల అధికారాలను అనుసరించి జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్‌గారు, ప్రత్యేక ఉపకలెక్టరు, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్, మరియు వారి సిబ్బందికి సదరు భూమిలో ప్రవేశించి సర్వే మరియు ఇతర పనులు చేపట్టుటకు అధికారామివ్వనైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి జిల్లా కలెక్టరు గారి అనుమతి లేకుండా షెడ్యూల్‌లో ప్రకటించిన భూములకు సంబంధించి క్రయ, విక్రయాలు లేదా ఏ విధమైన లావాదేవిలు జరుపరాదని తెలియజేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 15 ననుసరించి ప్రతిపాదిత భూసేకరణ పై ఏమైన అభ్యంతరములుగాని, ఆక్షేపణలుగాని ఉన్న యెడల సంబంధిత వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురించబడిన తేది నుండి 60 (అరువది) దినములలోగా ప్రత్యేక ఉప కలెక్టరు, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూలు గారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకొనవచ్చును.

భూసేకరణ తలపెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్‌కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

ఇట్టి ప్రతిపాదించిన భూసేకరణ తెలంగాణ ప్రభుత్వము నీటిపారుదల శాఖ G.O.Ms.No.51, తేది :25.07.2017 ద్వారా భూసేకరణ, నష్టపరిహారము, పునరావాస, పునరుపాధి కల్పన చట్టము, 2013లోని అధ్యాయము-II మరియు అధ్యాయము-III అనగా సామాజిక ప్రభావిత అధ్యాయము మరియు ఆహార భద్రత నుండి మినహాయింపును ఇవ్వడము జరిగినది.

సం/- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే) (FAC), యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్ సం/- అదనపు కలెక్టర్ నాగర్‌కర్నూల్ సం/-జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్

DIPR.NO: 1190/LA/PP/Advt/Pub/2022-23


# ఈ కొత్త రాష్ట్రాన్ని కాపాడుకునే బాధ్యత నాది

- గవర్నర్ తమిళిసై సౌందరరాజన్
- ఎన్ఐఎన్‌లో ఘనంగా ప్రారంభమైన ఐఎపిఎస్ఎం గోల్డెన్ జూబ్లీ వేడుకలు
- ఆరోగ్యవంతమైన సమాజం కోసం వైద్యులు కృషి చేయాలి



వేడులకల్లో పాల్గొన్న గవర్నర్ తమిళిసై సౌందరరాజన్

**హైదరాబాద్ (తార్నాక), ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని కాపోడుకోవలసిన భాధ్యత తనదని రాష్ట్ర గవర్నర్ తమిలిసై సౌందరాజన్ పేర్కొన్నారు. ఐసీఎంఆర్.. ఎన్ఐఎన్ సహకారంతో బీబీనగర్‌లోని ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్‌స్ కమ్యూనిటీ అండ్ ఫ్యామిలీ మెడిసన్ విభాగం, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ప్రివెంటీవ్ అండ్ సోషల్ మెడిసిన్(ఐఏపిఎస్ఎం) 50వ వార్షిక గోల్డెన్ జూబ్లి వేడుకలు గురువారం తార్నాకలోని ఎన్ఐఎన్‌లో ఘనంగా ప్రారంభమయ్యాయి.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన తమిలి సై సౌందరాజన్ వేడుకలను జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ తమిలి సై సౌందరాజన్ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజం కోసం పోషకాహార నిపుణులు, వైద్యులు కృషి చేయాల్సిన భాద్యత ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పోషహాకారంపై అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుడే పుట్టిన పిల్లలను ఏవిధంగా కాపాడుకుంటామో అంతే జాగ్రత్తగా చూసుకుంటానని చెప్పారు.

తెలంగాణ, పుదుచెరి రాష్ట్రాలను కవలపిల్లలుగా తాను చూసుకుంటానన్నారు. ట్రైబల్ మహిళలు ఐరన్ లోపంతో బాధపడుతున్నారని వారికి ఐరన్‌పై అవగాహన కల్పించాలని సూచించారు. కరోనా సమయంలో వైద్యుల పాత్ర ఎంతో గొప్పదన్నారు. సైంటిస్టులు అంకిత భావంతో మన దేశంలో తయారు చేసిన కరోనా వ్యాక్సిన్‌ను మనదేశానికి సరిపోగా ఇంకా 150 దేశాలకు అందించడం ఎంతో గర్వకారణం అన్నారు.

ఇంకా ఎంతో మంది పౌషకాహార లేమితో బాదపడుతున్నారని వారికి మొదటగా డాక్టర్లే సూచనలు, సలహాలు అందజేయాలని సూచించారు. బీబీనగర్ ఎయిమ్స్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ వికాస్ భాటియా మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రజారోగ్యం ఆవిష్కరణలు అత్మపరిశీలన, వన్ హెల్త్ వన్ ప్లానెట్ అనే థీమ్‌తో ఈ జాతీయ సదస్సును నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా సావనీర్‌ను ఆవిష్కరించారు. అనంతరం పలువురికి అవార్డులను, బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐన్ఐఎన్ డైరెక్టర్ డా. హేమలత, డా. పురుషోత్తం గిరి, ప్రొ. నీరబ్ అగర్వాల్, డా. ఎం.ఖాద్రి, డా. భుషన్, డా. మీలై పాండాతో పాటు పలువురు పాల్గొన్నారు.

# బదలీల కోసం 60వేల మంది దరఖాస్తు

ముగిసిన సర్టిఫికెట్ వెరిఫికేషన్

నేటి నుంచి డిఇఒల ద్వారా సర్టిఫికెట్ వెరిఫికేషన్

7న సీనియారిటీ లిస్టు ప్రకటన

**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉపాధ్యాయుల బదలీల కోసం 60వేల మంది దరఖాస్తు చేసుకున్నారు. బదలీల కోసం ఉపాధ్యాయుల నుంచి దరఖాస్తులను జనవరి 28 నుంచి ఫిబ్రవరి 1 వరకు స్వీకరించారు. బదలీల కోసం దరఖాస్తు చేసుకున్న ఉపాధ్యాయులు సమర్పించిన పాయింట్ల సర్టిఫికెట్స్‌ను పాఠశాల, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జనవరి 31 నుంచి ఫిబ్రవరి 2 వరకు పరిశీలించారు. సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ స్కూల్ స్థాయిలో ముగిసింది. వాటిని తదుపరి పరిశీలన కోసం నేడు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయానికి పంపించనున్నారు. డీఈవోలు వాటిని 3 నుంచి 6వ తేది వరకు పరిశీలిస్తారు. అనంతరం ఫిబ్రవరి 7న బదలీలకు అర్హులైన వారి సీనియారిటీ లిస్టును ప్రకటి స్తారు. అందులో ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే .. ఆధారాలతో డీఈవోలకు సమర్పించడానికి 8వ తేది వరకు అవకాశం కల్పించారు. ఉపాధ్యాయుల నుంచి వచ్చిన అభ్యంతరాలను ఫిబ్రవరి 8 నుంచి 10 వరకు డీఈవోలు, ఆర్‌జేడీలు పరిష్కరించాల్సి ఉంటుంది. అనంతరం ఫిబ్రవరి 11న ఫైనల్ సీనియారిటీ లిస్టును డీఈవో ఆఫీసుల్లో ప్రకటిస్తారు. గ్రేడ్-2 హెడ్మాష్టర్స్ వెబ్ ఆప్షన్లు ఇవ్వడానికి 11, 12 తేదిల్లో అవకాశం కల్పించారు.


**తెలంగాణ రాష్ట్ర అటవీశాఖ**
**ఖమ్మం అటవీ డివిజన్**
**ఖమ్మం జిల్లా**

**ఇ-టెండరు ప్రకటన**

తేదీ: 01.02.2023

తెలంగాణ రాష్ట్ర అటవీశాఖ, ఖమ్మం అటవీ డివిజినల్ అధికారి, ఖమ్మం వారి పరిధిలో గల 01 (ఒకటి) ఫారెస్ట్ బీట్ ఆఫీస్ వారి కార్యాలయం నిర్మాణం టేకులపల్లి, ఖమ్మం కొరకు ఇ-టెండర్లు ఆహ్వానించబడుచున్నవి. పూర్తి టెండరు ప్రకటన కొరకు ఆన్‌లైన్‌లో పాల్గొనుటకు **https://tender.telangana.gov.in** వెబ్‌సైట్‌ను తేదీ: 04.02.2023 తరువాత దర్శించగలరు. ఇతర వివరముల కొరకు ఆఫీస్ పనివేళలలో సంప్రదించవలసిన నెంబరు సూపరింటెండెంట్- 9542663213.

సం/-.అటవీ డివిజినల్ అధికారి,ఖమ్మం.

DIPR.No.3372-DP/CL/Advt/1/2022-23 తేదీ: 02.02.2023


# జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

- హెల్త్ కార్డులు, ఇళ్ల స్థలాలపై త్వరలో నిర్ణయం: మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు తెలిపారు. జర్నలిస్టుల హెల్త్‌కార్డులు, ఇండ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం త్వరలోనే తగిన నిర్ణయం తీసుకుంటుందన్నారు. హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (హెచ్‌యూజే-టీడబ్ల్యుజేఎఫ్) రూపొందించిన 2023 డైరీని మంత్రి హరీష్ రావు సహచర మంత్రులు వేముల ప్రశాంత్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, సబితా ఇంద్రారెడ్డిలతో కలిసి గురువారం హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు అరుణ్, జగదీష్ పాల్గొన్నారు.

జర్నలిస్టుల హెల్త్ స్కీమ్, ఇండ్ల స్థలాల అంశం ప్రభుత్వం దృష్టిలో ఉన్నాయని మంత్రి హరీష్ రావు జర్నలిస్టు సంఘం నాయకులు తెలిపారు. అందరికీ మేలు జరిగేలా సీఎం కేసీఆర్ నిర్ణయం ఉంటుందన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రైవేటు హాస్పిటల్స్‌లో జర్నలిస్టుల హెల్త్ కార్డులను పూర్తిస్థాయిలో అనుమతించేలా చర్యలు తీసుకుంటున్నారు.

## మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు బదలీలు, పదోన్నతులు చేపట్టాలి: టిఎస్ఎంఎస్‌టిఎఫ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని మోడల్ స్కూల్స్‌లో పనిచేసే ఉద్యోగులు, సిబ్బందికి బదలీలు, పదోన్నతులు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్(టీఎస్ఎంఎస్‌టీఎఫ్) డిమాండ్ చేసింది. బదలీలు, పదోన్నతులు చేపట్టాలని కోరుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి.. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు బి కొండయ్య, ప్రధాన కార్యదర్శి ఎస్ మహేష్‌తో కలిసి గురువారం విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణకు వినతిపత్రం ఇచ్చారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు గత 10 సంవత్సరాలుగా ఒకేచోట పనిచేస్తూ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్సీ అన్నారు. బదలీల కోసం చాలా కాలంగా ఎదురు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉపాధ్యాయులతోపాటు మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు కూడా బదలీలు, పదోన్నతులు చేపట్టాలని వారు కోరారు. మోడల్ స్కూల్స్ ఏళ్ల తరబడి పనిచేస్తున్నప్పటికీ తమకు పదోన్నతులు చేపట్టకుండా.. బదలీలు చేయకుండా ఒకే దగ్గర పనిచేయాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం బదలీలకు మినహాయింపు జీవో ఉన్నందున ఈ సమయంలోనే తమకు కూడా బదలీలు, పదోన్నతులు చేపట్టాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## 7 నుంచి 14 వరకు అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్

మెడికల్ అండ్ హెల్త్ సర్వీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు


**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ పరిధిలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 7 నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను చేపట్టనున్నారు. వెంగళ్‌రావ్‌నగర్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కార్యాలయంలో ఫిబ్రవరి 7 నుంచి 14 వరకు అభ్యర్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించనున్నట్టు మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు మెంబర్ సెక్రటరీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని సూచించారు.

# బిఆర్ఎస్ గూండాలే పాదయాత్రను అడ్డుకున్నారు

- బంగారు తెలంగాణ ఆ కుటుంబానికే అంకితం
- ఉద్యోగాలు లేక పెరుగుతున్న నిరుద్యోగం
- నాడు ముగిసిన చోటునుండే ప్రారంభమైన పాదయాత్ర
- ప్రజాప్రస్థాన యాత్రలో షర్మిల ఘాటు విమర్శలు
- భారీగా మోహరించిన పోలీసుల బలగాలు

**ప్రభాతవార్త- చెన్నారావుపేట:** అధికార బిఆర్ఎస్ పార్టీ గుండాలే తన పాదయాత్రను అడ్డుకోగా శాంతి భద్రతల పేరుతో పోలీసులు బలగాలు తనను అన్యాయంగా అరెస్టు చేసి హైదరాబాద్‌కు తరళించారని తెలంగాణ వైఎస్సార్ పార్టీ అధ్యక్షురాలు షర్మిల ఘాటుగా విమర్శించారు. షర్మిల చేపట్టిన ప్రజాప్రస్థానం పాదయాత్ర గత నవంబర్ 28న మండలంలో ప్రారంభమైన విషయం తెలిసిందే. అట్టియాత్రను అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలు మండలంలోని శంకరంతండా, లింగగిరి గ్రామాల్లో అడ్డుకోగా పోలీసులు బలవంతంగా అరెస్టు చేసి హైదరాబాద్‌కు తరళించారు. యాత్ర అర్థాంతరంగా ఆగిపోయింది. అనంతరం షర్మిల న్యాయస్థానాన్ని ఆశ్రయించగా కోర్టు అనుమతి, కొన్ని శరతులతో ప్రభుత్వం పాదయాత్రకు అనుమతించింది. దీంతో వైఎస్ షర్మిల తిరిగి పాదయాత్ర మండలంలోని శంకరంతండా సమీపం నుండే గురువారం సాయంత్రం తిరిగి ప్రారంభించింది.

### ఉత్సాహంగా సాగిన పాదయాత్ర



కాగా ఈ పాదయాత్ర మండలంలో ఎంతో ఉత్సాహంగా కొనసాగింది. ఆగిన చోట పూలవానతో స్వాగతించగా షర్మిల పాదయాత్ర లింగగిరి, లింగగిరి క్రాస్‌రోడ్డు, తోపనగడ్డతండా మీదుగా నెక్కొండ మండల కేంద్రానికి చేరుకుంది. ముందుగా క్రాస్‌రోడ్డులోని వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి నివాల్లర్పించారు. అలాగే నెక్కొండలో వైఎస్ఆర్ జంక్షన్‌లో విగ్రహానికి నివాళుర్పించారు. ఈ కూడళ్లలో ఏర్పాటు చేసిన సమావేశంలో షర్మిల ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.

### బంగారు తెలంగాణతో అప్పుల రాష్ట్రం

తెలంగాణ ఉద్యమంలో బంగారు తెలంగాణ తెస్తానని చెప్పిన ముఖ్యమంత్రి కేసిఆర్ అప్పుల తెలంగాణ చేశాడన్నారు. కేవలం రాష్ట్రంలో కుటుంబ పాలన కొనసాగుతుందన్నారు. ఇలాంటి మోసపూరిత ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. రాష్ట్రంలో ఉద్యోగాలు లేక నిరుద్యోగ సమస్య రోజు రోజుకు పెరిగిపోయిందన్నారు. కేవలం ఇంటికే ఉద్యోగాలు లభించాయన్నారు.

### ధరణి పేరుతో దగా దోపిడీ

ప్రభుత్వం దరణి పోర్టల్ ఏర్పాటుతో ప్రజలను దగా చేస్తుందని షర్మిల పేర్కొన్నారు. ప్రజల భూములను కాపాడాల్సిన ప్రభుత్వం దరణితో దోచుకుంటుందన్నారు. విచ్చల విడిగా రేట్లు పెంచి ప్రజల రక్తాన్ని తాగుతున్నారన్నారు. దరణిలో జరుగుతున్న మోసాలను ప్రజలు ఎండగట్టాలన్నారు. అంతేగాక రెవెన్యూ వ్యవస్థనే నాషనం చేశాడన్నారు. కాగా ఐదేండ్లు పాలన కొనసాగించిన నాటి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలే ప్రజలకు అండగా నిలిచాయన్నారు. ఆపదలో ఉన్నవారి కోసం 108, 104 ఉచిత వైద్య సేవలు ఆరోగ్యశ్రీ, విద్యార్థుల కోసం ఫీజు రియంబర్స్‌మెంట్ పెద్ద మొత్తంలో వ్యవసాయ పంట రుణాల మాఫీ చేసిన ఘతన వైఎస్‌దే అన్నారు.

నాడు లింగగిరి క్రాస్‌రోడ్డు వద్ద టీఆర్ఎస్ గుండాలు దాడులు చేస్తుండగా వైఎస్ అభిమాన మహిళా గొడ్డలితో ఒంటిచేతితో అడ్డుకుందన్నారు. అలాంటి అభిమానం ఎంతో మంది ప్రజల్లో ఉందన్నారు. ఇందుకోసం తాను లింగగిరి గ్రామ ప్రజలకు, కార్యకర్తలకు అభిమానుల రునం తీర్చుకోలేనిదన్నారు. రాష్ట్రంలో కొనసాగుతున్న ముఖ్యమంత్రి కేసిఆర్ అక్రమ పాలనకు చరమ గీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్నందున మరోసారి ముఖ్యమంత్రి ప్రజల వద్దకు వస్తారన్నారు.

### పోలీసుల భారీ బందోబస్తు

కాగా పాదయాత్ర మండలంలో జరుగుతున్న నేపథ్యంలో పోలీసు యంత్రాంగం మరోసారి అప్రమత్తమైంది. గతంలో జరిగిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం, కమిషనరేట్ ఆదేశాల మేరకు పాదయాత్రకు పటిష్ట బందోబస్తు చేపట్టారు.

శంకరంతండాను మొదలుకొని నెక్కొండ వరకు అడుగడుగున పోలీసుల బలగాలో మోహరించాయి. డీసీపీతో పాటు ఎసిపిలు సిఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, పహారా కొనసాగించాయి. వీరితో పాటే షర్మిల తమ యొక్క వ్యక్తిగత భద్రత సిబ్బంది, కార్యకర్తలు నాయకులు తరళిరావడంతో పాదయాత్ర పాత్రం జనంతో నిండిపోయింది. ఏదేమైనా పాదయాత్ర ఎలాంటి ఆటంకాలు లేకుండా సాఫిగా కొనసాగడంతో పోలీసు యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది.

## రెడ్డి ప్రజాప్రతినిధుల మధ్య చిచ్చు పెడుతోన్న చంద్రబాబు

ఒసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జి.కరుణాకర్‌రెడ్డి

**హైదరాబాద్(సైఫాబాద్), ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** రెడ్డి సామాజికవర్గానికి చెందిన ప్రజా ప్రతినిధులను ప్రలోభాలతో లోంగతీసుకుని సమాజంలో చిచ్చుపెట్టి అలజడులు సృష్టించేందుకే టిడిపి జాతీయ అధ్యక్షుడు ఎన్.చంద్రబాబు నాయుడు ప్రయత్నిస్తున్నారని ఓసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జి.కరుణా కర్‌రెడ్డి ఆరోపించారు. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు రెడ్డి సామాజిక వర్గాన్ని అణిచివేసిన చంద్రబాబునాయుడు ప్రస్తుతం కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఆనం రామ నారాయణరెడ్డి, డి.ఎల్.రవీం దర్‌రెడ్డి, వీరశివారెడ్డి లాంటివారితో పాటు సిఎం జగన్‌మోహన్‌రెడ్డిపై అసత్య ఆరోపణలు గుప్పించడం సరికాదన్నారు. రెడ్డి ప్రజాప్రతినిధులు చంద్రబాబు ట్రాప్‌లో పడకుండా జాగ్రత్త వహించాలని, రెడ్లవైఖరిపై అరాచిక దోరణితో ప్రవర్తిస్తున్న టిడిపిలో ఇమడలేరనే విషయాన్ని తెలుసుకోవాలని ఆయన సూచించారు. గత ఎన్నికల్లో చంద్రబాబు రెడ్లను అణగదొక్కిన నేపథ్యంలో టిడిపి నుంచి ఒక్క రెడ్డి ఎమ్మెల్యే కూడా గెలవలేకపోయారని పార్టీ ఆవిర్భావం నుంచి ఇలాంటి సంఘటన ఎప్పుడు జరగలేదన్నారు. వైఎస్ఆర్ పార్టీలో రెడ్ల ఆదిపత్యం ఉందని నామినేటేడ్ పదవులు రెడ్లకు ఎక్కువగా ఇచ్చారని నిత్యం ఆరోపిస్తున్న చంద్రబాబు వైఎస్ ఆర్‌సిపి లోని రెడ్డి ప్రజాప్రతినిధులను ఎందుకు ప్రలోభపెడుతున్నారో స్పష్టం చేయాలని జి.కరుణాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన 350 మందికిపైగా హత్యకు గురైనారని గ్రామీణ ప్రాంతాలలో ఇరువర్గాలకు చెందిన రెడ్ల మధ్య ఫ్యాక్షన్ ప్రభావాన్ని సృష్టించి ఆర్థికంగా, ప్రాణ నష్టం కలిగేలా చేసి పైశాచిక ఆనందాన్ని చంద్రబాబు పోందారని ఆయన ధ్వజమెత్తారు. గతంలో దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, ప్రస్తుత సిఎం జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ఫ్యాక్షనిజాన్ని పూర్తిగా నిర్మూలించి శాంతి భద్రతలకు ప్రాధాన్యత ఇస్తుంటే చంద్రబాబు మాత్రం రాయలసీమ, పల్నాడు ప్రాంతాలలో ప్రశాంతతను దెబ్బతీసి అల్లర్లు సృష్టిస్తున్నారని జి.కరుణాకర్‌రెడ్డి ఆరోపించారు.


**తెలంగాణ ప్రభుత్వం**
**ఫారం-6**

జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూసేకరణ) నాగర్‌కర్నూల్ జిల్లా

**ప్రాథమిక ప్రకటన**

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19(1) ప్రకారము

**G2/1519/2022** తేది: 29.12.2022.
గజిట్ నం.254/22

[illegible]

**షెడ్యూల్**

గ్రామము : [illegible] మండలం : [illegible] జిల్లా : నాగర్‌కర్నూల్

| క్ర. సం. | సర్వే నెం./ ఎస్. డి. నెం. | పట్టా/ ఇనాం ఈ॥, | భూవర్గీకరణ మెట్ట/ అరుతడి /తరి | భూ సేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము ఎ. గుంటలు | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల ఇతర వ్యక్తులు | పరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు చెట్ల పేర్లు | చెట్ల సంఖ్య | నిర్మాణముల వర్ణము | విస్తీర్ణము |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 116 | పట్టా | మెట్ట | 1.00 | [illegible] | 115 | 102 | 117 | 115 | లేవు | లేవు | లేవు | లేవు |
| | | | మొత్తం | 1.00 | | | | | | | | | |

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19(1)ని అనుసరించి సంబంధిత వ్యక్తులందరి దృష్టికి ఇట్టి విషయాన్ని తెస్తూ ఈ ప్రకటన జారీ చేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 12లో గల అధికారాలను అనుసరించి జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్‌గారు, ప్రత్యేక ఉపకలెక్టరు, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్, మరియు వారి సిబ్బందికి సదరు భూమిలో ప్రవేశించి సర్వే మరియు ఇతర పనులు చేపట్టుటకు అధికారామివ్వనైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి జిల్లా కలెక్టరు గారి అనుమతి లేకుండా షెడ్యూల్‌లో ప్రకటించిన భూములకు సంబంధించి క్రయ, విక్రయాలు లేదా ఏ విధమైన లావాదేవిలు జరుపరాదని తెలియజేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 15 ననుసరించి ప్రతిపాదిత భూసేకరణ పై ఏమైన అభ్యంతరములుగాని, ఆక్షేపణలుగాని ఉన్న యెడల సంబంధిత వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురించబడిన తేది నుండి 60 (అరువది) దినములలోగా ప్రత్యేక ఉప కలెక్టరు, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూలు గారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకొనవచ్చును.

భూసేకరణ తలపెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్‌కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

ఇట్టి ప్రతిపాదించిన భూసేకరణ తెలంగాణ ప్రభుత్వము నీటిపారుదల శాఖ G.O.Ms.No.51, తేది :25.07.2017 ద్వారా భూసేకరణ, నష్టపరిహారము, పునరావాస, పునరుపాధి కల్పన చట్టము, 2013లోని అధ్యాయము-II మరియు అధ్యాయము-III అనగా సామాజిక ప్రభావిత అధ్యాయము మరియు ఆహార భద్రత నుండి మినహాయింపును ఇవ్వడము జరిగినది.

సం/- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే) (FAC), యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్ సం/- అదనపు కలెక్టర్ నాగర్‌కర్నూల్ సం/-జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్

DIPR.NO:1184/LA/PP/Advt/Pub/2022-23


వార్త

శాస్త్ర పండితుడైనప్పటికీ లోకజ్ఞానం లేకుంటే మూర్ఖునితో సమానమే.
–చాణక్యుడు

# సమస్యల వలయంలో గిరిజనం!

గిరిజన సంక్షేమం అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్నామని వేలాది కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నామని నేతలు ఒకపక్క గొప్పలు చెప్పుకుంటున్నా మరొకపక్క కనీస వైద్యసదుపాయాలు లేక అర్ధాకలితో అల్లాడుతున్న కోట్లాది గిరిపుత్రుల బాధలు వర్ణనాతీతం. వైద్యసదుపాయాల మాట అటుంచి కడుపునిండ తిండిలేక పౌష్టికాహారం లోపించి వేలాది మంది గిరిపుత్రులు రకరకాల వ్యాధులబారిన పడుతున్నారనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా అర్ధాకలితో అల్లాడుతూ పౌష్టికాహారం లోపంతోపాటు స్వచ్ఛమైన తాగునీరులేక వేలాది మంది గిరిపుత్రులు అంధులుగా మారుతున్నారనే వార్తలు చూసి ఆవేదన చెందని ప్రజాస్వామ్యవాదులుండరు. భావిభారత పౌరులుగా ఎదగాల్సిన గిరిపుత్రులు రేచీకటి, గ్లోకోమా, క్యాటరాక్ట్ విటమిన్ 'ఎ' లోపంతో క్రమేపీ కనుచూపు కోల్పోతున్నారు. సర్వేంద్రియాల్లో కళ్లు అత్యంత ప్రధానమైనవి.అవే మూసుకుపోయి అంధులుగా మారితే ఆ వ్యక్తితోపాటు కుటుంబ పరిస్థితి కూడా ఎంత దారుణంగా ఉంటుందో ఊహించుకోవచ్చు. అవిద్య, అజ్ఞానం, మూఢత్వం,దారిద్ర్యం, ప్రకృతితోపాటు తోటిమానవుడి దోపిడీలతో భారత్‌లో గిరిజన ప్రాంతాలు అతలాకుతలం అవుతున్నాయి. ఆదివాసులకు ప్రత్యేక ప్యాకేజీలంటూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయిస్తున్న కోట్లాది నిధుల్లో నాలుగోవంతు కూడా వారికి చేరడం లేదు. స్వాతంత్య్రం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటినా ఇప్పటికీ నడవడానికి సరైన బాటలు లేని గ్రామాలు ఎన్నో ఉన్నాయి. బస్సులు ఎక్కనివారే కాదు చూడని వారు కూడా ఎందరో ఉన్నారంటే అతిశయోక్తికాదు. భారత రాష్ట్రపతిగా గిరిజన తెగకు చెందిన ద్రౌపదిముర్ము ఇటీవల బాధ్యతలు చేపట్టిన తర్వాత దేశవ్యాప్తంగా ఆదివాసుల సమస్యలపై విస్తృత చర్చ జరుగుతున్నది. 2011 జనాభా లెక్కల ప్రకారం భారత్‌లో పదకొండు కోట్ల మందికిపైగా గిరిజనులు ఉన్నారు. వైద్యం,విద్య విషయంలో పాలకులు పూర్తిగా నిర్లక్ష్యం చేశారనేచెప్పొచ్చు. ఆదివాసుల ఆరోగ్య పరిస్థితిని అధ్యయనం చేసేందుకు ప్రముఖ గ్రామీణ ఆరోగ్యరంగ నిపుణులు డాక్టర్ అభయ్‌బంగ్ నేతృత్వంలో కేంద్రప్రభుత్వం ఒక కమిటీని నియమించింది. ఆ కమిటీ దేశంలోని గిరిజన ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించి నాలుగేళ్లక్రితం ఒక నివేదికను సమర్పించింది. మలేరియా కేసులు అత్యధికంగా ముప్పైశాతంపైగా ఆదివాసుల ప్రాంతాల్లో వెలుగు చూస్తున్నాయని, ప్రతి నలుగురిలో ఒక గిరిజనుడు అధికరక్తపోటుతో బాధపడుతున్నాడని ఆ నివేదిక స్పష్టం చేసింది. పొగాకు వినియోగం ఎక్కువగా ఉండడంతో అధికశాతం గిరిజనులు క్షయబారిన పడుతున్నారని, ఐదేళ్లలోపు గిరిపుత్రులలో నలభైశాతంపైగా సరైన పౌష్టికాహారం కొరవడి గిడసబారిపోతున్నారని, పదహారు శాతం పిల్లల్లో ఈ సమస్య మరింత తీవ్రంగా ఉందని యునిసెఫ్ గతంలోనే స్పష్టంచేసింది. అంతేకాదు వయసుకు తగ్గఎత్తు, బరువు లేరని నివేదిక వెల్లడించింది. ప్రపంచవ్యాప్తంగా చూసినా ఆదివాసుల జీవన విధానంలో సారూప్యత కన్పిస్తుంది. భూమి, వనరులపైనే వారి జీవనం ఆధారపడి ఉంటుంది. సంప్రదాయం, సంస్కృతి తమచుట్టూ ఉన్న అడవి, వనరులతోనే వారి జీవనం పెనవేసుకొని ఉంటుంది. అధికశాతం ఇప్పటికీ నాటువైద్యం వైపే మొగ్గు చూపుతున్నారు. పసర్లు, వేర్లతో వైద్యం చేసుకొనిఆరోగ్యాన్ని చెడగొట్టుకుంటున్నారు. ఇతర విషయాలు ఎలాఉన్నా గిరిజనుల విషయంలో వైద్యసేవలను నిర్లక్ష్యం చేయడం క్షమార్హంకాదు. అంతరిక్షంవైపు అత్యాధునిక ఉపగ్రహాలు విజయవంతంగా ప్రయోగించగలుగుతున్న ఈ తరుణంలో కలుషితనీరు, దోమకాటుతో విషజ్వరాలు ప్రబలితే వాటిని అడ్డుకోలేక చతికిలపడడం దురదృష్టకరం. అమాయక గిరిజనులు పెద్దఎత్తున ప్రాణాలుకోల్పోతున్నా నిలువరించలేక పోవడం బాధాకరం. స్వాతంత్య్రం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటినా గిరిజన ప్రాంతాల్లో డెబ్బై శాతం గిరిజన గ్రామాలకు నేటికీ సురక్షిత తాగునీటి వసతిలేదు. ఆపద వస్తే దగ్గరలోని ఆస్పత్రికి చేర్చేందుకు సరైన రోడ్డు రవాణా సౌకర్యం లేదనేచెప్పొచ్చు. భారత్‌లోని మొత్తం గిరిజనుల్లో ఎనభైమూడు శాతం మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, రాజస్థాన్, గుజరాత్, జార్ఖండ్, కర్ణాటక, తెలంగాణ తదితర రాష్ట్రాల్లో ఉన్నాయి. ఈశాన్య రాష్ట్రాల్లో బీహార్, జమ్ముకాశ్మీర్, తమిళనాడులో 15.3శాతం గిరిజనులు నివసిస్తున్నారు. వారివారి అవసరాల మేరకు విద్యాసౌకర్యాలుకానీ, వైద్యవసతులుకానీ ప్రభుత్వపరంగా పూర్తిగా కల్పించలేదనే చెప్పొచ్చు. అటవీ ప్రాంతాల్లో గిరిజనుల మరణాలు సంభవిస్తే యుద్ధప్రాతిపదికపై చర్యలంటూ హడావుడి చేయడం పది, పదిహేను రోజులపాటు వైద్యక్యాంపులు నిర్వహించడం లాంటి తాత్కాలిక చర్యలే తప్ప శాశ్వత పరిష్కారాల వైపు అడుగులుపడడంలేదు. కనీసం వారికి కేటాయించిన నిధులు వారికే అందేలాచూడడంలో కొన్ని రాష్ట్రప్రభుత్వాలు ఘోరంగా విఫలమ వుతున్నాయి. గిరిజన సంక్షేమం కోసమే ఏర్పాటుచేసిన ఐటిడిఏలు కూడాఆశించినఫలితాలు ఇవ్వలేకపోతున్నాయి. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కోట్లాది రూపాయలు ఖర్చుపెడుతున్నా కొన్నిప్రాంతాల్లో ఆరోగ్యకేంద్రాలు ప్రారంభించారు. భవనాలునిర్మిస్తున్నారు. డాక్టర్లను కిందిస్థాయి ఉద్యోగులను నియమిస్తున్నారు. కానీ అక్కడికి వారిని పంపడంలో విఫలమవుతున్నారు. దీనికితోడు గిరిజన ప్రాంతాలకు సరఫరా అవుతున్న మందులు నాసిరకంగా ఉండడంతో రోగాలు తగ్గక, నమ్మకం సన్నగిల్లి మళ్లీగిరిజనులు నాటువైద్యంవైపేమొగ్గుచూపుతు న్నారు. ఇప్పటికైనా రాజకీయాలకు అతీతంగా వారి అభ్యున్నతికి పాటుపడాలి. ముఖ్యంగా వైద్య, విద్యవంటి కనీస సదుపాయాలను అందించాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. దీనిని విస్మరిస్తే చరిత్ర క్షమించదు.

తాను చెప్పిన మాటలపై రాజకీయవేత్తకు నమ్మకం ఉండదు. కాబట్టి ఇతరులు వాటిని నమ్మితే అతను ఆశ్చర్యపోతాడు.



చార్లెస్ డిగాల్

రాజు చేతి కత్తి రక్తాన్ని వర్షిస్తుంది. సుకవి చేతి కలం సుధలు కురుస్తుంది. అతడు యావత్ ప్రపంచాన్నిపాలిస్తాడు. ఇతడు ఇహపరాలను ఏలుతాడు.



గుర్రం జాషువా

# ప్రజావాక్కు

## జోడోయాత్ర ముగిసింది

రాహుల్ గాంధీ రాజకీయంగా తమ పార్టీ ఎంత బలపడినా జాతీయ స్థాయిలో బిజెపికి ప్రత్యామ్నాయం కాలేదు సరికదా ఆ దగ్గరకుకూడా రాలేదన్నది కఠినవాస్తవం. ఇప్పుడు చూడాల్సింది ఏరాష్ట్రానికి ఆరాష్ట్రంలో తన బలం పెంచుకోవడంతో పాటు కలిసొచ్చే ప్రాంతీయ పార్టీలను వెతుక్కోవడం. అవసరమైతే కొంచెం తగ్గి ప్రత్యామ్నాయం బలంగా తయారయ్యేలా సర్దుబాటు ధోరణితో ముందుకు వెళ్లడం. నాయకత్వం తనకే కావాలన్న ధోరణికాకుండా మంచి టీంప్లేయర్‌గా వ్యవహరించగలిగేలా తమనుతాము మలుచుకోవడం. కన్యాకుమారి నుండి కాశ్మీర్‌వరకు 12రాష్ట్రాలు,రెండు కేంద్రపాలిత ప్రాంతాల మీదుగాఐదు నెలలపాటు రాహుల్ చేపట్టిన భారత్‌జోడో యాత్ర ఒకమంచి కార్యక్రమం. ఈయాత్రతో కాంగ్రెస్‌పార్టీకి రాజకీయంగా ఉపయోగం ఎంతన్నది పక్కన పెడితే రాహుల్‌గాంధీ వ్యక్తిగత ప్రతిష్ట ఎంతోకొంత పెంచింది ఈ యాత్ర ఆయనకు మొదటి అడుగు అంతే. ఇంకా మరిన్ని అడుగులు పడాలి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

## తెలంగాణలో పరిశోధనలు

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతిష్టాత్మకమైన వివిధసంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శం. రాష్ట్రంలోఉన్న వివిధయూనివర్సిటీల నుండి పరిశోధనలు చేసిన పిహెచ్‌డి పట్టభద్రుల చేత క్షేత్రస్థాయిలో పరిశీలన చేయించాలి. ప్రజలకు సంక్షేమ పథకాలపై అవగాహన కలిగించాలి. నిరుద్యోగ పరిశోధక పట్టభద్రులు సేవలను తెలంగాణ రాష్ట్ర సమగ్రఅభివృద్ధికి సేవలను వినియోగించుకోవాలి. పరిశోధకులకు గతంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఫెలోషిప్‌లను చాలా తగ్గించింది. కొన్నింటిని రద్దు చేయడం జరిగింది. కనుక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరిశోధకుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సొంతంగా రాష్ట్ర బడ్జెట్‌లో ప్రత్యేకంగా నిధులు కేటాయించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్‌జిల్లా

## అంతా ప్రజల చేతుల్లో ఉంది

ఈ ఎనిమిదేళ్లలో తమ ప్రభుత్వం దేశాన్ని ఎంతోఅభివృద్ధి చేసిందని ప్రజల కోసం ఎన్నో పథకాలు రూపొందించి అమలు చేసిందని తమ పార్టీగురించి మోడీ గురించి కేంద్ర మంత్రులు, బిజెపి నాయకులు సభలు,సమావేశాల్లో గొప్పగా చెప్పుకుంటున్నారు. ఇందుకోసం రేడియోను ఉపయోగించుకుంటున్నారు. సోషల్ మీడియాలో అదే పనిగా ప్రచారం చేసుకుంటూ ప్రజల దృష్టి తమపై పడేలా చూసుకుంటున్నారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## ముఖ్యమంత్రి తీరు హాస్యాస్పదం!

ప్రతిపక్ష నేతగా జగన్‌మోహన్ రెడ్డి అమరావతి రాజధానిగా మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నామని, అసెంబ్లీలో అమరావతి రాజధానిగా అప్పటి ప్రభుత్వం ప్రవేశపెట్టిన తీర్మానానికి మద్దతు పలికారు. అలాగే ఎన్నికల సందర్భంలో అమరావతే రాజధానిగాఉంటుందని, తాము అధికారంలోకివస్తే అమరావతిని మరింత అభివృద్ధిచేస్తామని నమ్మబలికారు. తీరా అధికారంలోకి వచ్చాక, అసలు రాజ్యాంగంలో రాజధానే లేదన్నారు. మరల అందుకు విరుద్ధంగాఅభివృద్ధి వికేంద్రీకరణ అంటూ మూడు రాజధానుల తీర్మానంతో బిల్లు పాస్‌చేశారు. న్యాయస్థానం వివరణ అడగడంతో న్యాయపరమైన చిక్కులు వస్తాయన్న భయంతో మూడు రాజధానుల తీర్మానానికి నీళ్లొదిలి ఒకే రాజధానిగా అమరావతే ఉంటుంది, మూడురాజధానుల తీర్మానాన్ని ఉపసంహరించుకున్నామని అఫిడవిట్ కోర్టుకు సమర్పించారు. అఫిడవిట్ దాఖలు చేశారంటే అధికారాన్ని అంగీకరించడమే కదా? ఒకసారి అఫిడవిట్ దాఖలు చేసిన తర్వాత అందుకు విరుద్ధమైన నిర్ణయం చేయడం కోర్టు ధిక్కరణ అవుతుంది కదా!

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## చారిత్రక కట్టడాలను కాపాడుకుందాం

రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో మన పూర్వీకులు నిర్మించిన అపురూప, చారిత్రక కట్టడాలుశిథిలావస్థకు చేరువలో ఉన్నాయి. అనేక కోటలు, బురుజులు కాలగమనమున కూలిపోతున్నాయి. కరీంనగర్‌లోని ఎలగాంధుల ఖిల్లా, ఖిలా వరంగలులో రాతిస్తంభాలు, రామప్ప, వేయిస్థంభాల గుడి ఇలాఎన్నో అపురూప శిల్పకళా సంపద భవిష్యత్‌లో కనుమరుగు అవుతుందని భావన కలుగుతుంది. బహుజనుల రాజ్యాధికారం కోసం ఉద్యమించిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయిపాపన్న నిర్మించిన చారిత్రక కట్టడాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## మాట నిలబెట్టుకోవాలి!

వైకాపా తన ఎన్నికల వాగ్దానపత్రంలో అధికారంలోకి వస్తే రాష్ట్రంలోసహకార పాలడైరీలకు పాలుపోస్తే ప్రతిలీటరు పాలకు ప్రభుత్వం నాలుగురూపాయలు సబ్సిడీ ఇస్తుందని పాడి రైతులకు హామీఇచ్చారు. మూడున్నర సంవత్సరాలు గడిచినా ఇంత వరకు ఆ హామీ నెరవేర్చలేదు. ముఖ్యమంత్రి మాట తప్పారని పాడి రైతులు ఎంతోఆశగా సబ్సిడీకోసం ఎదురు చూస్తున్నారు. ముఖ్యమంత్రి రైతు పక్షపాతి. అన్నమాట నిలబెట్టుకొని పాడి రైతులకు న్యాయం చేయాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# సామాన్యుల సంక్షేమంపై బడ్జెట్లు దృష్టి పెట్టాలి

**రైతు సంఘాలకు సంవత్సరం క్రితం ఇచ్చిన హామీ కనీస మద్దతు ధర చట్టంగురించి, మద్దతుధర పెంచే అంశంగురించి బడ్జెట్లో ప్రస్తావించకపోవడం రైతులను విస్మరించడమే. సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తామని వెల్లడించారు. కానీ అందుకు తగ్గ బడ్జెట్ కేటాయింపులు కానీ ఏర్పాట్లు కానీలేవు. సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించిన శ్రీలంక ప్రభుత్వం ఆర్థికవ్యవస్థ కుప్పకూలింది. ప్రజాస్వామిక ప్రభుత్వాలు ప్రజల బాగోగుల కోసం, ప్రజల అభివృద్ధి కోసం పాటుపడకుండా, వారికి అవసరమయ్యే విధంగా బడ్జెట్ రూపొందించకుండా పెట్టుబడిదారుల కోసం, వారిని ఆకర్షించడం కోసం బడ్జెట్ రూపకల్పన చేయడం ప్రజాస్వామ్య పద్ధతులకు విరుద్ధం.**



తండ సదానందం

ప్రతి సంవత్సరం జనవరి చివరి వారం వచ్చిందంటే కేంద్రప్రభుత్వం నుండి సామాన్యులకు ఏదైనా సహాయం అందుతుందా అని, ప్రభుత్వం తమ అభివృద్ధికి సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంటుందా అని, దానితో తమ జీవితాలు చక్కబడతాయని ఆశతో ఎదురుచూడటం ఆనవాయితీ. ఫిబ్రవరి ఫస్ట్ ప్రతి సంవత్సరంలాగే కేంద్ర ఆర్థిక శాఖమంత్రి పార్లమెంట్‌లో తన వెంట తెచ్చుకున్న అటువంటి బడ్జెట్ కాపీలను ఆసాంతం అక్షరం పొల్లుపోకుండా చదివి వినిపించడం, స్వపక్షం వాళ్లు బల్లలు చర్చడం, విపక్షం వాళ్లు నినాదాలు చేయడంతో పుణ్యకాలం కాస్త ముగిసిపోయి పార్లమెంటు రేపటికి వాయిదా పడుతుంది. అంకెల గారడి బడ్జెట్ గత సంవత్సరాల లాగానే ఈ సంవత్సరం కూడా పేదల సంక్షేమానికి అంతగా ఉపయోగపడదని తెలిసి బాధపడుతూ తమతమ పనులలో మునిగిపోవడం పరిపాటి. ఆ క్రమంలోనే కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మల సీతారామన్ ఉదయం 11గంటలకు పార్లమెంటులో తమ సుదీర్ఘ బడ్జెట్ ప్రసంగాన్ని చదివి వినిపించారు. అందులో పెద్దగా కొత్తదనం ఏదీలేదు. సామాన్యులకు అంతగా ఉపయోగకరంగా, వారి అవసరాలను తీర్చేదిగా, వారి సమస్యలను పరిష్కరించేదిగా లేకుండా కొత్త సీసాలో పాత సారాయిలాగా, ఎప్పటిలాగే కేంద్ర బడ్జెట్ ఉసురు మనిపించింది. ఒక దేశం సమగ్ర అభివృద్ధితో ముందుకు వెళ్లాలంటే ఆ దేశ కేంద్రబడ్జెట్ అత్యంత కీలకం. ఆ బడ్జెట్‌ని అనుసరించి రాష్ట్రాల బడ్జెట్ కూడా తయారవుతుంది. రాష్ట్రాల బడ్జెట్‌కు కేంద్ర బడ్జెట్‌కు చుక్కాని లాగావ్యవహరిస్తుంది. ఆ విధంగా అత్యంత కీలకమైన కేంద్ర బడ్జెట్ పేదల మధ్యతరగతి వర్గాల వారి ఆకాంక్షలను నెరవేర్చేదిగా లేకుండా వారి భారాన్ని తగ్గించేదిగా, వారి అభివృద్ధికి చేయూతనిచ్చేదిగా లేకపోవడం గమనార్హం. గత ఎనిమిది సంవత్సరాలుగా అభివృద్ధి సంక్షేమంపై అరకొర కేటాయింపులు మాత్రమే కొనసాగుతున్నాయి. బడ్జెట్ కాగితాల్లో చెప్పే మొత్తాలకు వాస్తవవ్యయాలకు చాలా తేడాఉంటుంది. అమృతకాలంలో ప్రవేశపెట్టిన బడ్జెట్ అని ఏడు ప్రధాన అంశాలకు ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు ఆర్థికమంత్రి ప్రకటించారు. సమీకృత అభివృద్ధి, అభివృద్ధి ఫలాలు ప్రతిఒక్కరికి అందేలా చూడడం, మౌలిక సదుపాయాలు పెట్టుబడులు, వ్యక్తుల్లోని సామర్థ్యాన్ని వెలికి తీయడం, గ్రీన్‌ఎనర్జీ, యువశక్తి, ఆర్థికరంగాన్ని బలపరచడం వంటి అంశాలతో కేంద్రంముందుకు వెళుతుందన్నారు. ఈ యేడాది వృద్ధిరేటు ఏడుశాతం ఉంటుందని ఆర్థిక సర్వే అంచనా అని పేర్కొన్నారు. తొమ్మిది ఏళ్లలో తలసరి ఆదాయం రెట్టింపు అయిందని, అన్నివర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా బడ్జెట్ ప్రవేశపెడుతున్నట్లు ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలకంటే బలమైన ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశంగా భారత్ అభివృద్ధి చెందిందని 2024 వరకు ఉచిత ఆహారపంపిణీ పథకం కొనసాగిస్తామని ప్రకటించారు. మొత్తం బడ్జెట్ వ్యయం 45.03 లక్షల కోట్లు. ప్రణాళిక వ్యయం 19.44లక్షల కోట్లు. ప్రణాళికేతర వ్యయం 25.59 లక్షల కోట్లు. ఇందులో ఎస్సీ,ఎస్టీ వర్గాలకు 15వేల కోట్లు, రైల్వేలకు 2.40లక్షల కోట్లు, రైతులకు కోట్ల వ్యవసాయ రుణాలు, సహకార సంఘాల డిజిటలైజేషన్ కోసం2516 లక్షల కోట్లు, గిరిజన మిషన్‌కోసం పదివేల కోట్లు, పిఎం ఆవాస్‌యోజన కోసం 79వేల కోట్లు, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ అభివృద్ధి కోసం 5943 కోట్లు, 38,800 ఉపాధ్యాయుల పోస్టుల నియామకం, తెలుగు రాష్ట్రాల్లో గిరిజన యూనివర్సిటీలకు 37కోట్లు, 22 ఎయిమ్స్‌ల అభివృద్ధికి 6835కోట్లు, వ్యవసాయ అభివృద్ధికి ప్రత్యేక నిధిఏర్పాటు, 157నర్సింగ్ కాలేజీల ఏర్పాటు, రాష్ట్రాలకు వడ్డీలేని రుణాలకోసం 13.7 లక్షల కోట్లు, 100 మౌలిక వసతుల ప్రాజెక్టులకు 75వేల కోట్లు వెచ్చిస్తున్నట్లు తదితర కేటాయింపులతో 2047లక్ష్యంగా పథకాలు రూపొందిస్తున్నట్లు బడ్జెట్లో పేర్కొన్నారు. కానీ ప్రజలు ఆశించినంతగా బడ్జెట్ కేటాయింపులు లేవు. దిగువ మధ్యతరగతి, మధ్యతరగతి వర్గాల ప్రజల ప్రయోజనాల



కోసం ఉపయోగపడే విద్య, వైద్యం, వ్యవసాయరంగంలో ఆశాజనకమైన కేటాయింపులు, నూతన పథకాల అమలు లాంటి ప్రస్తావనలేవు. కొవిడ్-19 మహమ్మారి కారణంగా పాఠశాలలు, కళాశాలలు మూసివేతకు గురైదేశవ్యాప్తంగా విద్యార్థులకు విద్యాభ్యాసం కష్టంగా ఉంది. ఆన్‌లైన్ తరగతులకు హాజరు కావడానికి కావలసిన ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్, ఇంటర్నెట్ సౌకర్యం లాంటివి లేక విద్యార్థులలో అనేక అంతరాలను పెంపొందించాయి. అలాంటి తరుణంలో ప్రభుత్వం గత రెండు ఆర్థికసంవత్సరాల్లో మొదట అనుకున్న దానికంటే తక్కువ ఖర్చుచేసింది. ఈ బడ్జెట్‌లో కూడా ప్రభుత్వవిద్యను బలోపేతం చేయడానికి బలహీనవర్గాల వారిని, మహిళలను ఉన్నత విద్యవైపు ఆకర్షించడానికి, కేంద్రం పెట్టే వ్యయం ఏమూలకు సరిపోదు. విశ్వవిద్యాలయాలలో ఉపాధ్యాయుల కొరత, మౌలిక వసతుల లేమి, తగ్గిపోయిన పరిశోధన ఆవిష్కరణలు, నిధుల కొరతతో కొట్టుమిట్టాడుతున్నాయి. వీటిపై స్వల్ప, మధ్య ఆదాయ దేశాల్లో 1.5 శాతం ఖర్చు చేస్తే భారత్‌లో ఒకటి శాతంలోపే. ఆరోగ్యం, రక్షణ, వ్యవసాయ పరిశ్రమలలో పరిశోధన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుంటే భారతదేశంలో కోతలు విధిస్తున్నారు. ఆశ్చర్యకరంగా మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంకోసం ఈ బడ్జెట్లో కేటాయింపులు భారీగా తగ్గించబడ్డాయి. గ్రామీణ అభివృద్ధికి గతయేడాది 2,43,417 కోట్లు కేటాయించగా ఈ యేడాది రెండు లక్షల 38వేల 204 కోట్లు కేటాయించడం జరిగింది. గతంతో పోలిస్తే తగ్గింది. రాబోయే సంవత్సరానికి ఆరోగ్యంపై ప్రణాళికా వ్యయం 88,956 కోట్లకు పెరిగింది. గమనించదగ్గ విషయం ఏమిటంటే గత యేడాది సవరించిన అంచనాలు 86,606 కోట్ల కంటే 77,350 కోట్లు తక్కువగా ఉన్నాయి. ఆహార సబ్సిడీలపై గత యేడాది రెండు లక్షల 87వేల 194 కోట్లు కాగా ఈ సంవత్సరం 1,97,350 కోట్లు. ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నభోజనానికి సంబంధించిన పిఎం పోషణ్‌పై గతఏడాది బడ్జెట్ అంచనాలతో పోలిస్తే ప్రణాళిక వ్యయం పెరిగిన వాస్తవానికి సవరించిన అంచనాల కంటే వెయ్యి కోట్లు తక్కువ. పిఎం కిసాన్ కోసం కేటాయింపులు గత యేడాది బడ్జెట్ అంచనాల కంటే తక్కువ. ఇలా తక్కువ ఆదాయ వర్గాల వారికి ప్రయోజనం చేకూరే రంగాలలో కేటాయింపులు తగ్గించి, అత్యధిక ఆదాయవర్గాల వారికి ప్రయోజనం చేకూర్చే విధంగా బడ్జెట్ తయారు చేయడం బాధాకరం. ఒక లక్ష 56కోట్ల రూపాయలను జిఎస్టీ కలెక్షన్స్ పేరిట వసూలు చేస్తూ, సామాన్యులు ఉపయోగించే పెట్రోల్, డీజిల్‌పై పన్నులు, గ్యాస్ ధరలు తగ్గించకపోవడం ఇబ్బందికరం. తొమ్మిదేళ్లలో తలసరి ఆదాయం రెట్టింపైదని, 1,97,000గా నమోదయిందని పేర్కొన్నారు. కానీ సగటు భారతీయుని ఆదాయం నెలకు 16,416 రూపాయలు మాత్రమే. ఈ ఆదాయం అవసరాలకు సరిపోదు. అసమానతలను తగ్గించే దిశగా బడ్జెట్ కేటాయింపులు లేవు. అదేవిధంగా నాలుగు కోట్ల మంది నిరుద్యోగులున్నారు. వారికి ఉపాధి ఉద్యోగాన్ని కల్పించే అర్బన్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ ఊసేలేదు. ఎయిర్‌పోర్టులు, పోర్టుల అభివృద్ధికి కేటాయింపులు ఉన్నాయి. కానీ సామాన్య ప్రజలువాడే ప్రజారవాణాకు, అభివృద్ధికి ఎటువంటి కేటాయింపులు లేవు. ఎప్పటిలాగే వేతన జీవులను మరిచిన బడ్జెట్. ఆదాయ పన్ను మినహాయింపు పరిమితి కోసం ఎదురుచూసిన బడ్జెట్ పద్మనాభములకు నిరాశే మిగిలింది. స్వల్పంగా పెంచి భారీఊరట పేరుతో ప్రచారం చేసుకోవడం, పాతకొత్త పన్ను విధానాలను కొనసాగిస్తూ క్రమంగా పాతపన్ను విధానాన్ని ఎత్తివేయడానికిప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు బడ్జెట్ స్పష్టంచేసింది. కొత్త పన్ను విధానంలో పన్నురాయితీ ఐదులక్షల నుండి ఏడు లక్షలకు పెంచారు. కానీ ఎలాంటి మినహాయింపులు ఉండవు. అధికాదాయ వర్గాల వారికి మాత్రమే కొంతమేరకు ఉపయోగకరం అని నిపుణులు భావిస్తున్నారు. పాతపన్ను విధానంలో రెండున్నర లక్షల నుండి మూడు లక్షల వరకు స్టాండర్డ్ డిడక్షన్ పెంచడం నామమాత్రపు చర్య. పొదుపు మొత్తాలపై రాయితీని ఒకటిన్నర లక్షలకు అలాగే కొనసాగించారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని, రైతేరాజు అని వట్టి మాటలు చెబుతున్న ప్రభుత్వం రైతు అభివృద్ధికి, సంక్షేమానికి, రైతుల ఆత్మహత్యలను అరికట్టడానికి సరైన చర్యలుచేపట్టడం లేదు. రైతు సంఘాలకు సంవత్సరం క్రితం ఇచ్చిన హామీ కనీస మద్దతు ధర చట్టంగురించి, మద్దతుధర పెంచే అంశంగురించి బడ్జెట్లో ప్రస్తావించకపోవడం రైతులను విస్మరించడమే. సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తామని వెల్లడించారు. కానీ అందుకు తగ్గబడ్జెట్ కేటాయింపులు కానీ ఏర్పాట్లు కానీలేవు. సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించిన శ్రీలంక ప్రభుత్వం ఆర్థికవ్యవస్థ కుప్పకూలింది. ప్రజాస్వామిక ప్రభుత్వాలు ప్రజల బాగోగులకోసం, ప్రజల అభివృద్ధి కోసం పాటుపడకుండా, వారికి అవసరమయ్యేవిధంగా బడ్జెట్ రూపొందించకుండా పెట్టుబడిదారుల కోసం, వారిని ఆకర్షించడం కోసం బడ్జెట్ రూపకల్పన చేయడం ప్రజాస్వామ్య పద్ధతులకు విరుద్ధం. ●

# సాంకేతికత మేధోసోమరితనాన్ని పెంచుతుందా?

ఐ.పి.రావు

గత ఎనిమిది దశాబ్దాల నుంచి రిసెర్చ్ పేపర్స్, పేటెంట్ రైట్స్ కోసం తాపత్రయం పడేవారి సంఖ్య తక్కువగా ఉంటుంది. దీనికి కారణం ఉన్న ఆవిష్కరణలతో పనులు నెరవేరుతున్నాయి అనే భావన చాలా మందిలో ఉద్భవించింది. దీంతో కొత్త ఆలోచనలకు, సృజనాత్మకతకు మెరుగులు పెట్టడం తగ్గించి, మేథో సోమరితనాన్ని (ఇంటలెక్చువల్ లేజినెస్) పెంచి పోషిస్తున్నారు. ఉదాహరణకు వ్యవసాయరంగంలో నూతనసాధనాలు వాడకం వల్ల ఫిజికల్ శ్రమ లేకుండా పోయింది. నూతన ఆవిష్కరణల వలన, సాధనాల వాడకం వల్ల అధిక ఉత్పత్తి జరుగుతుంది. మంచిది. కానీ ఊబకాయం తోడై, సోమరితనం ఆవహిస్తుంది. దీనికితోడు ఇటీవల పట్టణాల నుంచి పల్లెటూరి వరకు 'జంక్ ఫుడ్ బేకరి ఐటమ్స్' తినడం ఎక్కువగా ఉండుటచే స్థూలకాయ పెరుగుతుంది. అనేక అనారోగ్యాలకు గురవుతున్నారు. ఇక ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు సెల్‌ఫోన్లు, కంప్యూటర్, టాబ్, లాప్‌టాప్ వాడకం పెరిగింది. దీంతో ఆలోచనలు చేయడం మానేస్తున్నారు. ఉదాహరణకు 'రెండురెళ్లు' ఎంత అనే విషయంకూడా ఆలోచించకుండా క్యాలీక్యులేటర్ వాడుట ద్వారా తెలుపుట గమనార్హం. ఈవిధంగా టెక్నాలజీ పురోభివృద్ధి వలన మానవ మెదడుకు కనీసం ఆలోచన, విశ్లేషణ చేయ కుండా చేస్తున్నారు. ఇక ప్రపంచవ్యాప్తంగా చాలామంది సోషల్ మీడియాలో చిట్‌చాట్, అనవసర విషయాలు, ఫొటోలు చూస్తూ కాలక్షేపం చేస్తున్నారు. వీడియోగేమ్స్, ఫోర్న్ సైట్లు, రకరకాల వెబ్‌సైట్లు చూస్తూ కాలక్షేపం చేయడం జరుగుతుంది. వాట్సాప్, ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో ఇరవై నాలుగు గంటలూ మూడు సంవత్సరాల వయస్సుగల వారి నుంచి పండు ముదుసలివరకూ కాలక్షేపం చేయడం జరుగుతుంది. మరికొందరు మత్తులో జోగుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో నూతన ఆవిష్కరణలు ఎలా వస్తాయి. మరింత శారీర, మేథో సోమరితనం పెరుగుతుంది అని గ్రహించాలి. ఇకనైనా మారండి నూతన పరిశోధనలకు మార్గం సుగమం చేయండి. అలాగే ప్రతీ అవసరత తీర్చుకోవడానికి మోటార్ సైకిళ్లు వాడుతూ శారీరక శ్రమ లేకపోవడం వల్ల స్థూలకాయం వల్లఅనేక అనారోగ్యాలకు గురవుతున్నారు. గారాబంగా పిల్లలను పెంచడంవల్ల శారీరక మానసిక అనారోగ్యాలకు గురవుతున్నారు. టివీలలో క్రీడలు చూడటానికి ప్రాధాన్యత ఇస్తున్నారు తప్పా, కనీసం చాలామంది నడవడానికి, ఆటలు ఆడటానికి ప్రయత్నాలు చేయడం లేదు. చిరుతిళ్లు తింటూ భారీకాయం పెంచుతున్నారు. ఆ కాలంలో ముఖ్యంగా యవ్వనకాలంలోనే గుండెపోటుతో కన్నుమూస్తున్నారు. 'చెస్' వంటి ఆటలు కూడా కంప్యూటర్ ద్వారా ఆడుట జరుగుతుంది. తద్వారా అప్లికేషన్ చేస్తున్నారు తప్పా ఆలోచనలు చేయడం లేదు. ఇక ఇటీవల కాలంలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ప్రముఖపాత్ర వహిస్తుంది. దీంతో చాలా మంది మేథో సోమరితనాన్ని పెంచుకొనుట ముదావహం. ఈ విధంగా రకరకాల రంగాల్లో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో ఆవిష్కరించిన పనిముట్లు, సాధనాలు చివరికి మానవ మెదడులను ఆలోచింపని బుర్రలుగా మారుతున్నాయి. కనీస పరిజ్ఞానం ఏ రంగంలోనూ లేకుండాపోయింది. అత్యంత బాధాకరమైన విషయం. ఉన్నవాటితో సర్దుకుపోవడం, లేనివాటిని దిగుమతి చేసుకుంటూ జీవితాన్ని గడిపేయడం జరుగుతుంది. ఎంజాయ్ చేద్దాం అంటూ వీక్‌ఎండ్ దినాలను గడుపుతున్నారు. అందు చేతనే రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ మూతపడుతున్నాయి. ప్రభుత్వాలు కూడా రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ కోసం నిధులు కేటాయించడం లేదు. పరిశోధన పత్రాలు, పేటెంట్ రైట్స్ కోసం అతి తక్కువస్థాయిలో నమోదు అవుతున్నాయి. ఇకనైనా పౌరులు ముఖ్యంగా యువత నూతన ఆలోచనలు చేయడం, కొత్త ఆవిష్కరణలు చేయాలి. శారీరక మానసిక సోమరితనం వీడాలి. మరెన్నో కొత్త ప్రయోగాలు, ఆలోచనల ద్వారా మేథో మథనం చేసి సరికొత్త ఆవిష్కరణలు చేసి నోబెల్ వంటి ప్రతిష్టాత్మక అవార్డులు సాధించాలి. ●

# ఓటు హక్కుపై అవగాహన అవసరం!

డాక్టర్ ఆసయ్య, ఐఐఎస్

భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్దది. ఇప్పటికి 16 సార్లు సార్వత్రిక ఎన్నికలు, రాష్ట్రాల ఎన్నికలు కాలానుగుణంగా జరుపుకొని దేశాన్ని ప్రతిష్ఠమైన ప్రజాస్వామ్య దేశంగా నిలబెట్టారు. ఓటరు చాలా శక్తిమంతుడు. తన ఇష్టాన్ని ఏ పార్టీకి ఓటు ద్వారా తెలియజేస్తాడో ఆ పార్టీ అధికారాన్ని చేపడుతుంది. భారత్‌లో నేడు 92.5కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. వీరిని భారత ఎన్నికల కమిషన్ ప్రతి ఎన్నికల ముందు నమోదు చేయడం, ఆ ఓటరు లిస్టులను ఎన్నికల ముందు ప్రకటిస్తారు. ఇండియాలో రాజ్యాంగబద్ధంగా పనిచేస్తున్న సంస్థలలోఎన్నికల కమిషన్ ఒకటి. ఎన్నికల కమిషనర్ శేషన్ కాలంలో పకడ్బందీగా పని చేసింది. అనంతరం పేపరు బ్యాలట్ స్థానంలో "ఎలక్ట్రానిక్ ఓటు మిషన్"ను ప్రవేశపెట్టారు. అవి రెండుదశాబ్దాల కాలం బాగానే పనిచేశాయి. కానీ ఇటీవల కాలంలో ఇ.వి.ఎం.లను మేనేజ్ చేసి అధికార పార్టీలు తమ పబ్బం గడుపుకొంటున్నాయని విమర్శలు వస్తున్నాయి. ప్రపంచ దేశాల అన్నింటిలోను ఓటును పేపరు బ్యాలట్ పద్ధతిలో నిర్వహిస్తూ ఉంటే కేవలం భారత్‌లోనేఇంకా "ఇ.వి.ఎం"లను ఎన్నికలలో వాడడం గమనార్హం. అధికార పార్టీలకు అనుగుణంగా ఇ.వి.ఎంలను మేనేజ్ చేయడం ద్వారా మెజారిటీ సాధిస్తున్నారని ఆరోపణలు. గతంలో ఎన్నికలలో పేపరు బ్యాలట్ పద్ధతిలో జరిగినపుడు బూత్ కేప్చరింగ్, మూకుమ్మడి ఓటింగ్ జరిగేదని, ఇవిఎంలు వచ్చాక నిజాయితీగా ఓటరు ఇష్టాన్ని ప్రకటిస్తున్నాడని ప్రశంసలు వచ్చాయి. ఓటరుకు కేంద్రంలోను, రాష్ట్రంలోను వారిని ఎవరు పరిపాలించాలో 'స్వేచ్ఛ'గా నిర్ణయించుకొంటారని ప్రతీతి. కానీ ఓటర్లు అధికంగా నిరక్షరాస్యులు. చదువు లేకపోవటం వలన ఇవిఎంలను నొక్కుటలో ఓటరు ఓటు వేయడానికి సహాయపడే క్రమంలో అధికారులు ఏది బటన్ నొక్కమంటే అదే నొక్కడం జరుగుతుంది. ఉదా: ఆంధ్రప్రదేశ్‌లో 2019 ఎన్నికలలో ఓటరుకు ఇ.వి.ఎం.లను వత్తుటలో సహాయపడడం పేరుతో అధికారి మద్దత్తునిస్తున్న పార్టీకి ఇ.వి.యం. ద్వారా ఓటు నొక్కడంతో నేడు అధికార పార్టీకి 151 ఎం.ఎల్.ఏ సీట్లు వచ్చాయని నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కనుక ఓటరు తన స్వంతత్రతను కాపాడుకోవటానికి బ్యాలట్ పద్ధతిని ఉపయోగించాలంటున్నారు. అంతేగాక ఇ.వి.ఎం.లను అధికార పార్టీలు ఎన్నికల అనంతరం రీప్లేస్/మార్చడం ద్వారా అధికార పార్టీ మెజారిటీని సాధించుతుందని అంటున్నారు. పార్టీలు తమ ప్రచారంతో ఓటరును ఉపయోగించుకొంటూ వారికి ఆహారపు పొట్లాలు/బిర్యాని, సారాయి, దానితో పాటు కరెన్సీ నోట్ల పంపిణీ చేసి వారిని ప్రభావితం చేస్తున్నారని నిపుణులు తమ అభిప్రాయం



వ్యక్తం చేస్తున్నారు. ఇందులో చాలావరకు వాస్తవం లేకపోలేదు. సార్వత్రిక ఎన్నికలలోను, రాష్ట్రాల ఎన్నికలలోను జాతీయ, ప్రాంతీయ పార్టీలు ముమ్మరంగా తమ ఆశయాలను, అజెండాను ఓటరు ముందుంచి వారిని ప్రభావితం చేయడం కద్దు. కానీ ఓటరును కరెన్సీ నోట్ల ద్వారా ఖరీదు చేసి ఎన్నికలలో విజయం సాధించిన ఎం.పి., ఎం.ఎల్.ఏలు అవుతున్నారు. ఇది అన్ని దేశాలలో సర్వసాధారణం. అంటే ఇండియా ఎన్నికలలో వ్యాపారవేత్తలు, ధనికులు పారిశ్రామికవేత్తలు అధికంగా ఖర్చుచేసి అధికారాన్ని కొనుక్కొంటున్నారు. అంటే రాజకీయమే ఒక వ్యాపారంగా మారి ఎన్నికలపై అభ్యర్థులు ఖర్చు చేస్తూ ఖరీదుచేస్తున్నారు. గతంలో పెట్టుబడిదార్లు, ధనికులు పరోక్షంగా తమఅభ్యర్థులను గెలిపించుకొనేవారు. పార్లమెంటుకు, అసెంబ్లీలకి తమ అభ్యర్థులను పంపి, చట్టాలను చేయటంలో ప్రభావితం చూపేవారు. కానీ నేడు భారత్ ఎన్నికలలో పెట్టుబడిదారులు, ధనికులు, ప్రత్యక్షంగా ధనాన్ని ఎన్నికకు పెట్టుబడి పెట్టివారే చట్టసభలకు ప్రాతినిధ్యం వహించుట జరుగుతుంది. అంటే ధనికులే తమ డబ్బుశక్తితో ఓటర్లను కొనుగోలుచేసి తమకు అధికారాన్ని సొంతం చేసుకొంటున్నారు. ఈ ఎన్నికల ప్రక్రియలలో 'ఓటరు' పేదవాళ్లు ఎక్కువుండుట వలన ఓటరు ప్రలోభాలకు లోనవడం సహజం. ఓటరు ఓటును అమ్ముకొనుటకు తయారైనప్పుడు ఖరీదు చేసుకొనుటలో తప్పులేదు. ఓటరు తనకు పార్టీలు డబ్బు ఇవ్వలేదని బహిరంగంగా టి.వి.ల ముందుకొచ్చి అడుగుతున్నారు. మా ఊరులో అందరికీ డబ్బుయిచ్చారు. నాకు ఆ డబ్బు ఎందుకు ఇవ్వలేదు?అని ప్రశ్నిస్తున్నాడు. అంటే ఓటరు తన ఓటును డబ్బుకు అమ్ముకొనే వస్తువుగా పరిగణిస్తున్నాడు. అంటే చదువులేనితనం, అవగాహనారాహిత్యంతో తన ఓటును ఐదుసంవత్సరాలకు అమ్ముకొనేందుకు తయారవుతున్నాడు. ఒకసారి డబ్బు తీసుకొని అభ్యర్థికి ఓటువేస్తే ఐదు సంవత్సరాల వరకు ఆ గెలిచిన అభ్యర్థిని తనకు, తన ఊరుకు పనులు చేయాలని డిమాండ్ చేయలేడు. అందుకే రాష్ట్ర, కేంద్ర ఎన్నికలు ఖర్చుకోట్లకు చేరుకొంది. అంతేగాక ఓటరు తన ఓటును అమ్ముకొనుట ద్వారా అవినీతికి పాల్పడుతున్నానని తెలియక డబ్బు డిమాండ్ చేస్తున్నాడు. అంటే ఇండియాలో 'ఓటరే' అవినీతిగా మారాడు? కనుక అధికార యంత్రాంగంలో అదే అవినీతి విలయతాండవం చేస్తుందనేది వాస్తవంకాదా?అందుకే 'ఓటరు' మనస్తత్వాన్ని పార్టీలు, అభ్యర్థులు డైల్యూట్ చేసేశారు. అందుకే ఎన్నికలలో ముఖ్యంగా ఓటరు నైజం మారాలి. ఓటరు నిజాయితీగా ఓటు చేయాలి తద్వారా ఊరు, వాడ, రాష్ట్రం, దేశం బాగుపడుతుంది. అందుకోసం ఎన్నికల కమీషన్ విస్తృతంగా ఓటుహక్కు వినియోగంపై ప్రచారం చేయాలి. కానీ అది జరుగుట లేదు. ఈ నేపథ్యంలో యథారాజా తథాప్రజా గాకుండా "యథాప్రజా తథా రాజాగా" ఓటింగ్‌వ్యవస్థ నడుస్తుంది. ఈనేపథ్యంలో ఓటరు మారాలి. ఓటు చేయు పద్ధతి మారాలి. అప్పుడే వ్యవస్థలో మార్పు వస్తుంది. ●

# రోడ్డుపైవెళుతున్న కారుపై బోల్తాపడిన కాంక్రీట్ వాహనం
## కారులో ఉన్న తల్లీకూతుళ్లు అక్కడికక్కడే మృతి

**బెంగళూరు, ఫిబ్రవరి 2:** కాంక్రీట్‌మిక్సర్ లారీ ఒకటి అదుపు తప్పి అటుగా వెళుతున్న కారుపై బోల్తాపడటంతో కారులో ప్రయాణిస్తున్న తల్లీకూతుళ్లు



ఇద్దరూ అక్కడికక్కడే మృతిచెందారు. బెంగళూరులోని బన్నేరుఘట్టవద్ద జరిగిన ఈప్రమాదంలో కూతురును స్కూల్‌వద్ద దింపేందుకు తల్లికారులో వెళుతుండగా ఈఘటన సంభవించింది. ట్రక్కు యజమానిని గుర్తించి పోలీసులు ఆతడిని పట్టుకునేందుకు తీవ్రంగా వెతుకుతున్నారు. బళ్లారికి చెందిన సునీల్‌కుమార్,గాయత్రికుటుంబం బెంగళూరులో నివసిస్తున్నది. వీరి కుమార్తె కుమారుడు స్థానిక పాఠశాలలో చదువుతున్నారు. తండ్రే వీరిని నిత్యం స్కూలువద్ద దింపేవాడు. అయితే ఆఫీస్‌లో మీడింగ్ ఉండటంతో ఆపనిని భార్య గాయత్రికి అప్పగించాడు. కుమారుడు తన తల్లి ఇంటికి వెళ్లడంతో కూతురు సమతతోగాయత్రికారులో బయలుదేరింది. పాఠశాలకు చేరుతుండగా ఎదురుగా వస్తున్న సిమెంట్ మిక్సర్ లారీ అకస్మాత్తుగా వీరికారుపై బోల్తాపడింది. కారులో ఉన్న తల్లీకూతుళ్లు అక్కడికక్కడే విగత జీవులుగా మారారు.

వీరి మృతదేహాలు కారులో ఇరుక్కుపోవడంతో నాలుగు మొబైల్‌క్రేన్లసాయంతో వారిని బయటకు తీసారు. పోస్టుమార్టం నిమితం వారి మృతదేహాలను స్థానిక ఆసుపత్రికి తరలించారు. ప్రమాద విషయం తెలుసుకని అక్కడకు వచ్చిన మృతురాలిభర్త సునీల్‌కుమార్ భార్య కుమార్తె మృతదేహాలనుచూసి బోరున విలపించారు. తమ పదినెలల కొడుకును అత్త ఇంట్లో వదిలేయడం వల్ల బతికిపోయాడని సునీల్ చెప్పడం అక్కడున్నవారిని కంటతడిపెట్టించింది. పోలీసులు కేసునమోదుచేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. పరారీలో ఉన్న లారీ యజమానికోసం పోలీసు బృందాలు గాలిస్తున్నాయి.



# పార్లమెంటుకు అదానీ పంచాయితీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** అదానీ వ్యాపారాల్లో అవకతవకలు ఉన్నాయంటూ వచ్చిన నివేదికను అస్త్రంగా మలుచుకునేందుకు విపక్షాలు ఉన్నాయి. దీనిపై ఎట్టి పరిస్థితుల్లోనూ చర్చ జరపాల్సిందేనని పట్టుబడుతున్నాయి. అసలు వ్యవహారం ఇంత హాట్‌గా మారినప్పటికీ కేంద్రం నిమ్మకు నీరు పెట్టినట్లు ఉండడం వివాదానికి కారణంగా మారుతోంది. అదానీ విషయంలో విపక్షాలు స్పీడు పెంచాయి. హిండెన్ బెర్గ్ నివేదిక వ్యవహారంపై కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ, డిఎంకె, శివసేన, జెడియు, ఎన్సీపీ, వామపక్షాలు సహా 13 పార్టీలు గురువారం సమావేశమయ్యాయి. పార్లమెంటులో ఈ వ్యవహారంపై ఎట్టి పరిస్థితుల్లో చర్చకు పట్టుపట్టాల్సిందేనని వారు నిర్ణయించారు. దేశంలోని చాలా మంది ఇన్వెస్టర్ల డబ్బు అదానీ గ్రూప్ కంపెనీల పతనం వల్ల నష్టపోతున్నట్లు వారు భావిస్తున్నారు. పార్లమెంట్ సమావేశం ప్రారంభం కాగానే విపక్షాలన్నీ ఒకే గొంతుకతో అదానీ అంశంపై చర్చకు డిమాండ్ చేశాయి. దీంతో లోక్‌సభ కార్యకలాపాలు మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేయడం జరిగింది. దీనికి ముందు కాంగ్రెస్ నేత మల్లికార్జున ఖర్గే నేతృత్వంలో జరిగిన సమావేశంలో ఎస్పీ నేత రామ్ గోపాల్ యాదవ్, ఆప్ ఎంపీ సంజయ్ సింగ్, శివసేన ఎంపీ ప్రియాంక చతుర్వేది సహా పలువురు ఎంపీలు పాల్గొన్నారు. చర్చకు అనుమతించకుండా, సభను వాయిదా వేయడంపై ప్రతిపక్షాలు తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. దీంతో ఈ పోరాటాన్ని పార్లమెంట్ నుంచి వీధుల్లోకి తీసుకెళ్లాలని విపక్షాల కూటమి నిర్ణయించింది. ఈ క్రమంలో వారు విజయ్ చౌక్ వద్ద ఆందోళనకు దిగారు. ఇది దేశంలో అతిపెద్ద ఆర్థిక కుంభకోణమని, దీనిపై విచారణ జరగాల్సిందేనని కాంగ్రెస్ నేత మల్లికార్జున ఖర్గే అన్నారు. కష్టపడి సంపాదించిన ప్రజల డబ్బు మునిగిపోయే ప్రమాదం ఏర్పడిందని విపక్ష నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇది తీవ్రమైన అంశమని, దీనిపై వెంటనే చర్చించాల్సిన అవసరం ఉందని వారు పట్టుబడుతున్నారు. అదానీ గ్రూప్ కంపెనీల పరిస్థితి వల్ల సామాన్యులు పెద్దఎత్తున నష్టపోయే ప్రమాదముందని తెలిపారు. ముఖ్యంగా అదానీ కంపెనీల్లో ప్రభుత్వ రంగ బీమా సంస్థ ఎల్ఐసీ పెట్టుబడులు మునిగిపోయే ప్రమాదం ఉందని, అదే జరిగితే చిన్న ఇన్వెస్టర్లకు పెద్ద షాక్ తగులుతుందని వారు అంటున్నారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 128, మృతి ఒకరు
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,83,023

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఫిబ్రవరి2:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 128 కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,83,023కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,50,519 మంది కోలుకోగా 1763 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందు తున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,741కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,158కి చేరగా,79,88,666 మంది వరకు కోలుకున్నారు. 1,48,421 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,29,753కి చేరింది. అందులో 67,56,975మంది కోలు కున్నారు. 71,574మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,72,942 చేరింది. అందులో 40,32,500 మంది కోలుకున్నారు. 40,309మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,663కి చేరింది. అందులో 35,56,580 మంది కోలుకున్నారు.

# అయోధ్య ఆలయంలో రాముడి విగ్రహం కోసం నేపాల్ నుంచి శిలలు

**లక్నో, ఫిబ్రవరి 2:** ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో శ్రీరాముడి ఆలయం సిద్ధమవుతోంది. గుడి నిర్మాణానికి కావాల్సిన శిలల్ని ఎన్నో యేళ్ల కిందటే తెచ్చిపెట్టారు. వాటితో ఆలయ నిర్మాణం నిరాటంకంగా కొనసాగుతోంది. తాజాగా రాముడి విగ్రహాన్ని తయారు చేయడం కోసం నేపాల్ నుంచి



అరుదైన శాలిగ్రామ్ శిలాఖండాలను తెప్పించారు. కాళీ గండకీ నది నుంచి సేకరించిన 30 టన్నుల బరువున్న శిలల్ని ట్రక్కుల్లో నేపాల్‌లోని జనక్ పూర్ నుంచి అయోధ్యకు గురువారం తీసుకొచ్చారు. వాటికి పూజారులు, స్థానికులు ఘన స్వాగతం పలికారు. శిలల్ని పూలతో అలంకరించి ప్రత్యేక పూజలుచేశారు. రెండు భారీ శిలల్లో ఒకరు 18 టన్నులు, మరొకటి 12 టన్నుల బరువు ఉన్నాయని నేపాల్ అధికారులు వెల్లడించారు. విగ్రహాల తయారీ విషయంలో వాటికి సాంకేతికంగా, శాస్త్రీయంగా అనుమతి వచ్చినట్లు తెలిపారు. శాలిగ్రామ్ శిలలను తరలించే విషయంలో నేపాల్ మాజీ ఉప ప్రధాని బిమలేంద్ర సహకారం అందించారు. సీతమ్మ వారి జన్మస్థలంగా భావించే జనక్ పూర్‌లోనే బిమలేంద్ర పుట్టారు. నేపాల్‌లో కాళీ గండకీ అనే జలపాతం ఉంది. ఇది దామోదర్ కుండ్ నుంచి ఉద్భవించి, నదిగా మారుతుంది. గణేశ్వర్ ధామ్ గండ్కీకి ఉత్తరాన 85 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ రెండు శిలల్ని అక్కడి నుంచి తీసుకువచ్చారు. ఈ ప్రదేశం సముద్రమట్టానికి 6వేల అడుగుల ఎత్తులో ఉంది. రెండు బండరాళ్లు దాదాపు 30 టన్నులకుపైగా బరువు ఉంటాయి" అని శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ తెలిపారు. కేవలం కాళీ గండకీ నదీ తీరంలో దొరికే ఈ పవిత్రమైన శిలల్ని రాముడి విగ్రహాల తయారీలో వాడుతారని తెలుస్తోంది. వచ్చే యేడాది సంక్రాంతి నాటికి అయోధ్యలో రాముడి విగ్రహం తయారీ పూర్తి కావచ్చని చెబుతున్నారు. ఈ శాలిగ్రామ్ శిలలతోనే సీతమ్మ వారి విగ్రహం కూడా తయారు చేయనున్నట్లు అయోధ్య వర్గాలు వెల్లడించాయి.

## భర్తకు ముస్లిం మహిళ విడాకులు
## మద్రాస్ హైకోర్టు కీలక తీర్పు

**చెన్నై, ఫిబ్రవరి 2:** ముస్లిం మహిళల విడాకుల వ్యవహారంలో మద్రాస్ కోర్టు కీలక తీర్పు వెలువరించింది. షరియత్ కౌన్సిల్ వంటి ప్రైవేట్ సంస్థలకు బదులుగా కుటుంబ న్యాయస్థానాన్ని ఆశ్రయించడం ద్వారా ముస్లిం మహిళల ఖులా ద్వారా వివాహాన్ని రద్దు చేసుకునే హక్కును ఉపయోగించుకోవచ్చని మద్రాస్ హైకోర్టు పేర్కొంది. ఖులా అనేది ఇస్లాంలో ఓ మహిళ తన భర్తకు విడాకులు ఇచ్చే ఓ ప్రక్రియ. వివాహం సమయంలో భర్త నుంచి పొందిన కట్నం లేదంటే మరిదేన్నయినా కానీ తిరిగి ఇవ్వడం ద్వారా, లేదంటే ఇవ్వకుండా కూడా ఖులా ద్వారా వివాహాన్ని రద్దు చేసుకోవచ్చు. అయితే ఇందుకు జీవిత భాగస్వామి కానీ, ఖాదీ కాని అంగీకరించాల్సి ఉంటుంది. ఆ తర్వాత వారికి ఖులా ధృవీకరణ పత్రాన్ని అందిస్తారు. ఇంకా సింపుల్‌గా చెప్పాలంటే ఇది తలాక్‌కు మరో రూపం. తలాక్‌లో భర్త భార్యకు చెబితే ఖులాలో భార్య భర్తకు చెబుతుందన్నమాట. అయితే ఈ ఖులా కోసం ప్రైవేట్ సంస్థలను ఆశ్రయించకుండా నేరుగా కోర్టును ఆశ్రయించడం ద్వారా కూడా ముస్లిం మహిళ భర్త నుంచి విడాకులు పొందవచ్చని మద్రాస్ హైకోర్టు స్పష్టం చేసింది. ప్రైవేటు సంస్థలు కోర్టులు కావని, వివాదాలను పరిష్కరించే మధ్యవర్తులను కానీ కావని కోర్టు స్పష్టం చేసింది. న్యాయస్థానాలు గతంలో ఇలాంటి వాటిపై విరుచుకుపడిన విషయాన్ని ఈ సందర్భంగా కోర్టు గుర్తు చేసింది. కాబట్టి కుటుంబ న్యాయస్థానాలను ఆశ్రయించడం ద్వారా చట్టబద్ధంగా విడాకులు పొందవచ్చని పేర్కొంది. ప్రైవేటు సంస్థలు అందించే ఖులా సర్టిఫికెట్లకు ఇకపై విలువ ఉండదని జస్టిస్ సి.శరవణన్ స్పష్టం చేశారు. ఖులా సర్టిఫికెట్‌ను రద్దు చేయాలంటూ ఓ వ్యక్తి దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను విచారించిన కోర్టు ఈ మేరకు తీర్పు చెప్పింది. అందులో భాగంగా 2017లో తమిళనాడులోని తౌహీద్ జామత్ జారీ చేసిన ఖులా సర్టిఫికెట్‌ను కోర్టు రద్దు చేసింది. ఇక, తాజా కేసు విషయానికి వస్తే ఈ జంటకు 2013లో వివాహమైంది. 2015లో వీరికి మగబిడ్డ జన్మించాడు. ఆ తర్వాత మనస్పర్ధల కారణంగా 2016లో భార్య పుట్టింటికి వెళ్లిపోయి అక్కడే ఉంటోంది. అనంతరం 2017లో ఖులా సర్టిఫికెట్ తీసుకుంది. దీనిపై అతడు మద్రాస్ హైకోర్టును ఆశ్రయించగా న్యాయస్థానం అతడికి అనుకూలంగా తీర్పు చెప్పింది.

# డ్రాప్‌బాక్స్ విధానంలోనే వీసా రెన్యువల్ దరఖాస్తులు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** అమెరికా వీసాలను రెన్యువల్‌కోసందరఖాస్తుచేసుకునే అభ్యర్థులు తమతమ పూర్తి వివరాలను(డ్రాప్‌బాక్స్)ద్వారానే దాఖలుచేయాలనిఅమెరికా కాన్సులేట్ కార్యాలయం ప్రకటించింది. వీసా రెన్యువల్ విజ్ఞప్తులను ఇకపై ఇమెయిల్ వంటి వాటిపై అనుమతించడంలేదని స్పష్టంచేసింది. ముంబయిలోని అమెరికాకాన్సులర్ చీఫ్ జాన్ బల్లార్డ్ మాట్లాడుతూ భారత్‌లోని అమెరికా కాన్సులేట్‌కార్యాలయాలు అన్నింటోనూ 2023 సంవత్సరానికిగాను విద్యార్థులనుంచి రికార్డుస్థాయిలో దరఖాస్తులు వచ్చాయన్నారు. అమెరికా దౌత్యకార్యాలయాలకు కేవలం 1.25 లక్షల విద్యార్థి వీసాలు ఆమోదించగలమని స్పష్టంచేసారు. 2022లో అందరికీ అందాయన్నారు. ఇక 2023 సంవత్సరానికిసైతం మరింతగా విద్యార్థులు దరఖాస్తులుచేసుకునే అవకాశం ఉందని అందువల్ల మరింతగా వెసులుబాటు కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. అయితే రెన్యువల్ వీసాలకోసం వచ్చే అభ్యర్థులు మాత్రం డ్రాప్‌బాక్స్ విధానాన్ని అనుసరించాలని ఇమెయిల్స్ ఇతర వ్యవస్థలను అనుమతించడంలేదని జాన్ బల్లార్డ్ స్పష్టంచేసారు.


# నాతండ్రి తర్వాత అంతటివారు కెసిఆర్ నాకు అన్నింటా ఆయనే మార్గదర్శి: మాజీ సిఎం కుమారస్వామి



**బెంగళూరు, ఫిబ్రవరి 2:** తెలంగాణముఖ్యమంత్రి కెసిఆర్ ఖమ్మంలో నిర్వహించిన బిఆర్ఎస్ ఆవిర్భావ సభకు కర్ణాటక మాజీ సిఎం కుమారస్వామి హాజరుకాకపోవడం అందరిలో అనేక అనుమానాలను రేకెత్తించింది. ఇద్దరిమధ్య గ్యాప్ వచ్చిందన్న ప్రచారంజరిగింది. ఈవార్తలపై తాజాగా మాజీసిఎం కుమారస్వామి స్పందించారు. తన తండ్రి దేవెగౌడ తర్వాత తనకు అంతటి మార్గదర్శి కేసిఆరేనని చెప్పారు. కర్ణాటక రాయచూర్‌లోజరిగిన పంచరత్న యాత్రలో నారాయణపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే రాజేంద్రరెడ్డితో కలిసి కుమారస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరథ పథకంతో తెలంగాణలో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు లభిస్తోందని చెప్పారు. కర్ణాటకలో తాము అధికారంలోకి వస్తే కెసిఆర్‌స్ఫూర్తితోపథకాలను అమలుచేస్తామని తెలిపారు. మరోవైపు ఈనెల 17న తెలంగాణ రాష్ట్రసచివాలయం ప్రారంభంరోజున బిఆర్ఎస్ పార్టీ భారీ సభను నిర్వహిస్తోంది. ఈసభకు తమిళనాడు, జార్ఖండ్ రాష్ట్రాల సిఎంలు స్టాలిన్, హేమంత్‌సోరెన్‌లతోపాటు మరికొందరు హాజరుకానున్నారు. ఈ సభకు కుమారస్వామి, బీహార్ డిప్యూటి సిఎం తేజస్వియాదవ్, జెడియు జాతీయ అధ్యక్షుడు లలన్‌సింగ్, బిఆర్ అంబేద్కర్‌మనుమడు ప్రకాశ్ అంబేద్కర్ తదితరులు హాజరవుతారని చెపుతున్నారు.

# ఇరాన్ క్షిపణి స్థావరంపై మొస్సాద్ సీక్రెట్ ఆపరేషన్!

**తెహ్రాన్, ఫిబ్రవరి 2:** ఇరాన్‌లో ఇస్ఫహాన్ నగరంలో అత్యంత రహస్యంగా నిర్వహిస్తున్న ఓ ఆయుధ కర్మాగారం భవనంపై ఓ భారీ పేలుడు చోటు చేసుకుంది. అదే రోజు కొన్ని గంటల వ్యవధిలోనే అజర్షహర్‌లోని చమురు కేంద్రంలో భారీ మంటలు చెలరేగాయి. ఈ దాడులు ఎలా జరిగాయి? ఎవరు చేశారు? అక్కడేం ఉందనే విషయాలు వెంటనే ఇరాన్ బాహ్య ప్రపంచానికి వెల్లడించలేదు. ఇస్ఫహాన్‌లో దాడికి మూడు డ్రోన్లు వస్తే రెండింటిని కూల్చివేశామని మాత్రమే వెల్లడించింది. అమెరికాలోని పత్రికలు మాత్రం ఇజ్రాయెల్ నిఘా సంస్థ మొస్సాద్ సైలెంట్‌గా ఈ దాడిని నిర్వహించిందని కథనాలు వెలువరించాయి. మొస్సాద్ మాత్రం ఎప్పటిలానే మౌనం వహించింది. ఈ ఘటన జరిగిన కొన్ని రోజుల తర్వాత ఇజ్రాయెల్ ఈ దాడికి పాల్పడిదంటూ ఇరాన్ గగ్గోలు పెట్టడం మొదలుపెట్టింది. ఆ దేశ అధికారిక వార్తా సంస్థ ఐఎస్ఎన్ఎ ఈ మేరకు ప్రకటించింది. తమ ప్రాథమిక దర్యాప్తులో ఈ దాడి ఇజ్రాయెల్‌పనే అని తేలిందని ఇరాన్ ఐరాస దూత అమిర్ సయీద్ ఇర్వానీ పేర్కొంటూ ఐక్యరాజ్యసమితి చీఫ్‌కు లేఖ రాశారు. దేశభద్రతను కాపాడుకునే హక్కు తమకు ఉందని ఇజ్రాయెల్ చేసే తప్పులకు అవసరమైన చోట తగినట్లు ప్రతిస్పందిస్తామని హెచ్చరికలు జారీ చేశారు. ఈ ఘటనలతో పశ్చిమాసియా నివురుగప్పిన నిప్పులా మారింది. ఇస్ఫహాన్‌లో రెండు క్షిపణి అభివృద్ధి కేంద్రాలు ఉన్నాయి. వీటితో పాటు మరో రెండు క్షిపణి సాంకేతికతకు సంబంధించిన సంస్థలు కూడా ఇక్కడి నుంచి పనిచేస్తున్నాయని లండన్‌లోని ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్ట్రాటజిక్ స్టడీస్ పేర్కొంది. ఈ నగరంలో మరో నాలుగు అణు ప్రయోగశాలలు కూడా నిర్వహిస్తున్నారు. తాజాగా దాడి జరిగిన ప్రదేశం ఇరాన్‌హైపర్‌సోనిక్ క్షిపణి అభివృద్ధి కేంద్రం కావచ్చని మొస్సాద్ మాజీ చీఫ్ డానీ యాటమ్ ఇజ్రాయెల్ ఆర్మీ రేడియోలో పేర్కొన్నారు. ఇరాన్ వద్ద దాదాపు 3,000 బాలిస్టిక్ క్షిపణులు ఉన్నాయని వీటిల్లో కొన్ని టెల్ అవీవ్‌ను కూడా చేరుకోగలవని ఆయన తెలిపారు. ఇరాన్ అణ్వాయుధాలు ప్రయోగించకుండా అడ్డుకోవడమే ఇజ్రాయెల్ తొలి ప్రాధాన్యం. ఇజ్రాయెల్ రెండు పనులు చేయాలి. ఇరాన్ అణ్వాయుధాల తయారీని ఆపడం, వాటిని ప్రయోగించే వ్యవస్థలు ఆ దేశానికి దక్కకుండా చేయడమని ఇంటర్నేషనల్ క్రైసిస్ గ్రూప్‌లోని డైరెక్టర్ అలీవేజ్ వివరించారు. దీనికి తోడు ఇరాన్ అభివృద్ధి చేసిన పలు రకాల ఆయుధాలను సిరియా, లెబనాన్, పాలస్తీనాకు సరఫరా చేయడం తలనొప్పిగా మారింది. ఈ క్రమంలో ఇస్ఫహాన్‌లోని క్షిపణి కేంద్రాన్ని ఇజ్రాయెల్ నిఘా సంస్థ మొస్సాద్ లక్ష్యంగా చేసుకుని ఉండవచ్చనే విశ్లేషణలు ఉన్నాయి. ఇస్ఫహాన్‌లోని ఆయుధ కేంద్రంపై దాడికి మూడు డ్రోన్లు రాగా వీటిల్లో రెండింటిని కూల్చివేశామని ఇరాన్ అధికారులు పేర్కొన్నారు. క్వాడ్ కాప్టర్లకు బాంబులెట్స్‌ను అమర్చి దాడి చేసినట్లు పేర్కొన్నారు. వీటిని రిమోట్ సాయంతో స్వల్పదూరం నుంచి మాత్రమే ఆపరేట్ చేయవచ్చు. కొన్ని వాణిజ్య శ్రేణి క్వాడ్‌కాప్టర్ శకలాలను కూడా ఇరాన్ టీవీలో ప్రసారం చేసింది. 2021లో ఇరాన్ సెంట్రిఫ్యూజ్ తయారీ కేంద్రంపై, 2022లో మిలిటరీ డ్రోన్ తయారీ కేంద్రంపై ఇటువంటి డ్రోన్లే దాడి చేసినట్లు టైమ్స్ ఇజ్రాయెల్ కథనంలో పేర్కొంది. కానీ ఆ ఆయుధ స్థావరంపై మూడు నుంచి నాలుగు పేలుళ్ల చోటు చేసుకున్నట్లు ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారని లండన్‌లోని ఇరాన్ ఇంటర్నేషనల్ పేర్కొంది. అంటే భారీ నష్టమే జరిగే అవకాశం ఉంది. ఈ దాడి వెనుక రష్యా, ఉక్రెయిన్ యుద్ధకోణం కూడా ఉందని పశ్చిమ దేశాల పత్రికలు కథనాలు వెలువరించాయి. ఇరాన్ నుంచి అందిన చౌకబారు షహీన్ డ్రోన్లతో మాస్కో దళాలు ఉక్రెయిన్‌పై దాడులు చేస్తున్నాయి. తాజాగా ఇరాన్ నుంచి చౌకబారు క్షిపణులు కూడా కొనుగోలు



చేయాలని రష్యా యత్నిస్తున్నట్లు అమెరికా ఆరోపణలు చేస్తోంది. ఈ క్రమంలో ఇజ్రాయెల్ సాయంతో క్షిపణి కేంద్రంపై అమెరికానే దాడి చేయించిందనే ప్రచారం ఉంది. ఈ దాడి సమయంలో అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ ఇజ్రాయెల్ పర్యటనలోనే ఉండటం గమనార్హం. అంతేకాదు ఇరాన్ అణు ఒప్పందంపై ఆశలు కూడా మెల్లగా ఆవిరైపోతున్నాయి. ఈ సమయంలో జరిగే ఈ దాడులకు ఇరాన్ స్పందించి, పరిస్థితిని ఉద్రిక్తంగా మార్చడమో లేదా అమెరికా, ఐరోపా దేశాలతో అణుఒప్పందం చర్చలను కొనసాగించడమో తేల్చుకోవాల్సి ఉంటుందని ఇజ్రాయెల్ సైనిక ఇంటెలిజెన్స్ మాజీ అధికారి గ్రిన్ బెర్గ్ రేడియో ఫ్రీ యూరప్ రేడియో లిబర్టీ పత్రికకు చెప్పారు.

## బంగాళాఖాతంలో వాయుగుండం
## తమిళనాడు ప్రాంతాల్లో భారీ వర్షాలు, స్కూళ్లు, కాలేజీలు క్లోజ్

**చెన్నై, ఫిబ్రవరి 2:** శీతాకాలం ముగిసి వేసవికాలం ప్రారంభమయ్యే సమయం ఇది. కానీ తమిళనాడులోని కొన్ని జిల్లాల్లో మాత్రం ఎడతెరిపి లేకుండా కురుస్తున్న అకాల వర్షం జనజీవనాన్ని యస్తవ్యస్థంగా మార్చింది. నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా తమిళనాడులోని నాగపట్నం జిల్లాలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో నాగపట్నం, తిరువరూర్ జిల్లాల్లో అధికారులు పాఠశాలలు, కాలేజీలకు సెలవు ప్రకటించారు. కాగా నైరుతి బంగాళాఖాతంలో శ్రీలంకలోని బట్టికలోవాకు 60 కిలోమీటర్ల దూరంలో, తమిళనాడులోని కరైకల్‌కు 400 కిలోమీటర్ల దూరంలో అల్పపీడనం కేంద్రీకృతమైన ఉందని భారత వాతావరణ శాఖ ప్రకటించింది. ఇది గురువారం తీరందాటే అవకాశం ఉందని తెలిపింది. ఈ క్రమంలోనే చెన్నై సహా తీర ప్రాంతాల్లోని 10 జిల్లాలకు అలెర్ట్ ప్రకటించారు అధికారులు. భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. రామేశ్వరం పాంబన్ వద్ద మూడో ప్రమాద హెచ్చరిక జారీచేశారు. ఇప్పటికే నాగపట్నంలోని పలు ప్రాంతాలు నీట మునిగాయి. ఈశాన్య ఆనుకుని ఉన్న తూర్పు భారతదేశం మినహా దేశంలోని చాలా ప్రాంతాల్లో తక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. వాయువ్య భారతదేశంలో చలిగాలులు తగ్గుముఖం పట్టే అవకాశం ఉందన్నారు.

# ప్రపంచంలో 67.54కోట్లకు పెరిగిన వైరస్‌కేసులు
## 67.65 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, ఫిబ్రవరి 2:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ ఉధృతం అవుతున్నాయి. చిన్నదేశాల్లో వేరియంట్లు, ఉపవేరియంట్ల మాటున హటాత్తుగా ప్రజలకు సోకుతున్న మహమ్మారి వైరస్‌కు ఇప్పటికీ ప్రపంచం ఆందోళన చెందుతోంది. ప్రపంచ వ్యాప్తంగా గురువారం నాటికి 67.54కోట్లమందికి కరోనాసోకి వారిలో 67.65 లక్షలమంది చనిపోయారు. మరో 42వేలమందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 64.78 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.08కోట్లమందివరకూ ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.48 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 20.05 లక్షలమందిచనిపోయారు. మరో 6544 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 24.05 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.04 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.34 కోట్లకుపైగా కరోనా కేసులుంటే వారిలో 15.98 లక్షలమంది చనిపోయారు. మరో 8591 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.83కోట్లకుపైగా నమోదుకాగా మరో 34.79 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.28 కోట్లకుపైగా కరోనా కేసులుంటే వారిలో 15.29 లక్షలమంది చనిపోయారు. మరో 15,937 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.73 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.40 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తంకరోనా కేసులు 67.72 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 13.47 లక్షలమంది చనిపోయారు. మరో 10,242 మంది పరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 65.86 కోట్లకుపైగా నమోదుకాగా మరో 5,06,156 మందిపరిస్థితి విషమించినట్లు తెలుస్తోంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా కేసులునమోదయితే వారిలో 2,58,520 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,55,580 మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.39 కోట్లమందికి వైరస్‌సోకి 25,233 మందిమృత్యువాతపడ్డారు. రికవరీలు 1.37 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,44,355 మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతు ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు.

## 5 డాలర్ల కరెన్సీ నోటుపై క్వీన్ ఎలిజబెత్ ఫోటో తొలగిస్తాం: ఆస్ట్రేలియా

**వైన్నా, ఫిబ్రవరి 2:** క్విన్ ఎలిజబెత్ 2 ఫోటోని తమ కరెన్సీ నోటు నుంచి తొలగించాలని ఆస్ట్రేలియా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 5 డాలర్ల నోటు నుంచి క్వీన్ ఫోటోను తీసివేసి, స్వదేశీ సంస్కృతి, చరిత్రలు ప్రతిబింబించేలా, గౌరవించేలా కొత్త డిజైన్‌ను రూపొందించనున్నట్లు ఆస్ట్రేలియా సెంట్రల్ బ్యాంకు



గురువారం ఓ ప్రకటనలో తెలిపింది. ప్రభుత్వాన్ని సంప్రదించిన తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. 5 డాలర్ల నోటకు ఒకవైపు క్వీన్ ఎలిజబెత్ 2 ఫోటో, మరోవైపు ఆస్ట్రేలియా పార్లమెంట్ భవనం ఉంటాయి. తాజా మార్పుల్లో భాగంగా ఎలిజబెత్ ఫోటోను మాత్రమే తొలగించి, పార్లమెంట్ భవనాన్ని కొనసాగిస్తామని ఆస్ట్రేలియా సెంట్రల్ బ్యాంకు ఓ ప్రకటనలో పేర్కొంది. బ్రిటన్‌తో పాటు ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ సహా ఇతర 12 కామన్వెల్త్ దేశాలకు అధిపతిగా క్వీన్ ఎలిజబెత్ ఉండేవారు. ఈ అంశంపై ఆస్ట్రేలియాలో 1999లో రెఫరెండం నిర్వహించగా, ప్రజలు రాజ్యాంగ అధినేతగా క్వీన్ ఉండాలని తీర్పునిచ్చారు. గతేడాది సెప్టెంబర్‌లో క్వీన్ ఎలిజబెత్ చనిపోయారు. దీంతో ఆస్ట్రేలియాలో రాజ్యాధినేత భవిష్యత్తు గురించి చర్చకు దారితీసింది. ప్రస్తుతం రాజ్యాంగ అధినేతగా క్వీన్ కుమారుడు చార్లెస్ 3 ఉన్నారు. కొత్త కరెన్సీ నోటు రూపకల్పన విషయంలో స్వదేశీ సంస్థలతో సంప్రదింపులు జరుపుతామన్నారు.

# కేరళ జర్నలిస్ట్ సిద్ధిక్ కప్పన్‌కు విముక్తి
## 28 నెలల తర్వాత జైలు నుంచి బయటకు

**తిరువనంతపురం, ఫిబ్రవరి 2:** కేరళకు చెందిన ప్రముఖ జర్నలిస్ట్ సిద్ధిక్ కప్పన్ ఎట్టకేలకు యుపి జైలు నుంచి విడుదలయ్యారు. యుపిలోని హత్రాస్‌లో రేప్, హత్యకు గురైన బాలిక కుటుంబాన్ని కలిసేందుకు వెళ్తున్న సమయంలో యోగి సర్కార్ అరెస్టు చేసిన ఆయన ఇన్నాళ్లూ జైల్లోనే ఉన్నారు. ఆయనపై అభియోగాల్ని కోర్టులు పలుమార్లు తప్పుబట్టాయి. ఎట్టకేలకు ఆయనకు బెయిల్ లభించినా వెంటనే విడుదల చేయలేదు. ఎట్టకేలకు ఆయనకు విముక్కి లభించింది. 2020 అక్టోబర్‌లో యుపిలోని హత్రాస్‌లో ఓ దళిత యువతిని రేప్ చేసిన కొందరు, ఆ తర్వాత ఆమెను కుటుంబసభ్యులు అడ్డుపడుతున్నా పట్టించుకోకుండా తగులబెట్టారు. దీన్ని కప్పిపుచ్చేందుకు యుపి పోలీసులు తీవ్రంగా ప్రయత్నించారు. ఆ సమయంలో ఢిల్లీలో ఉంటున్న కేరళ జర్నలిస్టు యూనియన్ నేత సిద్ధిక్ కప్పన్ వెంటనే హత్రాస్‌కు బయలుదేరారు. దీంతో విషయం తెలిసిన యుపి పోలీసులు ఆయన్ను అడ్డుకుని అరెస్టు చేశారు. అంతేకాకుండా ఆయనపై చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం (ఉపా) కింద పలు కేసులు నమోదు చేశారు. ఆయనకు తీవ్రవాదుల నుంచి నిధులు అందుతున్నట్లు ఆరోపించారు. చివరికి ఈ ఆరోపణలేవీ కోర్టుల్లో నిలబడలేదు. తాజాగా సిద్ధిక్ కప్పన్‌కు బెయిల్ లభించడంతో 28 నెలల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఆయన యుపిలోని లక్నో జైలు నుంచి విడుదలయ్యారు.



## మీ ఆశీస్సులు లేకున్నా మేం మెరుగ్గా ఉన్నాం - మమతా బెనర్జీపై విశ్వభారతి యూనివర్సిటీ విమర్శలు

**కోల్‌కతా, ఫిబ్రవరి 2:** పశ్చిమబెంగాల్‌లో విశ్వభారతి యూనివర్సిటీ భూ వివాదం ముదురుతోంది. వర్సిటీ భూమికి సంబంధించిన యాజమాన్య హక్కుపత్రాలను నోబెల్ అవార్డు గ్రహీత అమర్త్యసేన్‌కు పశ్చిమ బెంగాల్ సిఎం మమతా బెనర్జీ అందించడం విమర్శలకు దారి తీసింది. ఈ నేపథ్యంలోనే మమతపై విశ్వభారతి యూనివర్సిటీ తీవ్ర విమర్శలు చేసింది. విశ్వభారతి ఓ సెంట్రల్ యూనివర్సిటీ. మీ ఆశీస్సులు లేకున్నా మేం మెరుగ్గా ఉన్నాం. ఎందుకంటే మేం ప్రధాన మంత్రి మార్గదర్శకంలో ఉన్నాం అని ఓ ప్రకటనలో పేర్కొంది. ఈ ప్రకటనపై విశ్వభారతి అధికారి ప్రతినిధి మహువా బెనర్జీ సంతకం ఉంది. చెవులతో చూడటం ఆపేసి మెదడును ఉపయోగించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నాం. మీ అభిమాన శిష్యుడు ప్రస్తుతం జైలులో మగ్గుతున్నాడు అని పేర్కొంది.

# 855 గ్రామాల్లో ముగిసిన 'కంటి వెలుగు'

## 21.12 లక్షల మందికి పరీక్షలు పూర్తి

## 4.59 లక్షల మందికి కళ్లద్దాలు పంపిణీ



**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాత వార్త:** రాష్ట్రంలో కంటి వెలుగు కార్యక్రమం దిగ్విజయంగా కొనసాగుతోంది. ఇప్పటి వరకు రాష్ట్రంలోని 855 గ్రామాల్లో కంటి వెలుగు కార్యక్రమాన్ని పూర్తి చేసినట్టు వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మరో 980 గ్రామాల్లో కొనసాగుతోందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 1500 క్యాంపులతో కంటి వెలుగు కొనసాగుతోందని తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 21,12,136 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి పరీక్షలు నిర్వహించిన వారిలో 9,83,452 మంది పురుషులు ఉండగా.. మహిళలు 11,23,335 మంది ఉన్నారు. కంటి పరీక్షల అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా 4,59,335 మందికి రీడింగ్ గ్లాసులను పంపిణీ చేశారు. మరో 3,14,688 మందికి ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ అవసరమని గుర్తించారు. జనవరి 18న సీఎం కేసీఆర్ ఖమ్మంలో కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని ప్రారంభించగా.. 19 నుంచి రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కంటి వెలుగును కొనసాగిస్తున్నారు. ఇప్పటివరకు కంటిపరీక్షలు నిర్వహించిన వారిలో 13,37,945 మందికి కంటి సమస్యలు లేవని తేలింది.

# కార్పొరేట్ కంపెనీలకు లాభం చేసేలా కేంద్ర బడ్జెట్

## ఐఎన్‌టియుసి నేత జనక్ ప్రసాద్

**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కార్పోరేట్‌లకు లాభం చేసేలా ఉందని ఐఎన్‌టియుసి నేత జనక్ ప్రసాద్ అన్నారు. గురువారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణిని ప్రైవేటు పరం చేసేందుకు కుట్ర జరుగుతుందన్నారు. కేంద్రం పార్లమెంటులో తీసుకుని వచ్చిన ఎంఎండిఆర్ చట్టానికి టిఆర్ఎస్ ఎంపిలు మద్దతు తెలిపారన్నారు. సింగరేణి ప్రైవేటీకరణ జరిగితే తెలంగాణలో సైతం సింగరేణి కనుమరుగు అవుతుందన్నారు. 22 సంవత్సరాలుగా సింగరేణి కంపెనీ లాభాల్లో ఉందన్నారు. మోడి, కెసిఆర్‌లు కార్మికులకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారన్నారు. బొగ్గును ఆదాని కంపెనీలో కొనమని కేంద్రం ఆదేశాలు ఇచ్చిందన్నారు. దాని వల్ల రానున్న రోజుల్లో విద్యుత్ ధర మరింత పెరిగి చిన్నపరిశ్రమలు మూతపడే అవకాశం ఉందన్నారు. వ్యవసాయ చట్టాలను ఉపసంహరించుకున్న దాన్ని పరోక్షంగా అమలు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. బడ్జెట్‌లో వ్యవసాయానికి కొతపెట్టగా, కార్పోరేట్ కంపెనీలకు లాభం చేసేలా ఉందన్నారు. నరేగా పథకానికి భారీగా కోతలు పెట్టారన్నారు. ఈ పథకాన్ని కేంద్రం నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తుందని, బడ్జెట్ ప్రసంగంలో43 శాతం నిరుద్యోగుల ప్రస్తావనే లేదన్నారు.

# రూ.28,907 కోట్ల నష్టాల్లో విమానయాన పరిశ్రమ

## లోకసభలో ఎంపి రేవంత్‌రెడ్డి ప్రశ్నకు కేంద్రమంత్రి వికె సింగ్ సమాధానం

**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** విమానయాన పరిశ్రమకు గత మూడు సంవత్సరాలలో రూ.28,907 కోట్ల మేర నష్టం వాటిల్లిందని కేంద్ర పౌరవిమానయాన శాఖ సహాయ మంత్రి జనరల్ డా.వికె సింగ్ వెల్లడించారు. ఈ మేరకు గురువారం లోకసభలో మల్కాజిరిగి ఎంపి రేవంత్‌రెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. విమానయాన పరిశ్రమకు 2021-22లో రూ.11658 కోట్లు, 2020-21లో రూ.12,479 కోట్లు, 2019-20లో రూ.4770కోట్లు నష్టం వచ్చిందన్నారు. నష్టాల్లో నుంచి గట్టెక్కించేందుకు విమానాల్లో వినియోగించే ఏవి యేషన్ టర్బైన్ ఫ్యూయల్ వ్యాట్‌ను తగ్గించడం, ఎయిర్‌పోర్టు నిర్వహణ సంబంధిత అంశాలపై జిఎస్‌టిని 18 నుంచి 5శాతానికి తగ్గించడం వంటి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అంతేకాకుండా నూతన టర్మినల్స్ నిర్మాణం, విస్తరణకు సంబందించి వచ్చే ఐదు సంవత్సరాలలో రూ.98వేల కోట్ల రూపాయలను ఖర్చు చేయాలని ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా నిర్ణయించిందన్నారు. విమానయాన సంస్థలకు సులభంగా రుణాలు లభించేందుకు వీలుగా ఎమర్జెన్సీ క్రెడిట్ లైన్ గ్యారెంటీ స్కీను కూడా ప్రభుత్వం ఆమోదించినట్లు వికె సింగ్ తెలిపారు.

# తహసీల్దార్ అన్యాయం చేశారంటూ ఒకరి ఆత్మహత్యాయత్నం

**కొండపాక(కుకునూర్‌పల్లి), ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** కుకునూర్‌పల్లి తహశీల్దార్ అశాజ్యోతి మామూళ్లు తీసుకొని అక్రమాలకు పాల్పడుతుందని అరోపిస్తూ అదే గ్రామంలో భూమి కోల్పోయమని బాధితులు ధర్నా రాస్తారోకో నిర్వహించి అత్మహత్యాయత్నం చేసిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన 533 సర్వే నంబర్‌లోని భూమి కొన్ని సంవత్సరాల క్రితం జరిగిన భూ లావాదేవీలు ఇటీవల తెర మీదికి వచ్చాయి. గతంలో అమ్మినప్పటికీ మళ్లీ తనదేనంటూ సదరు భూమి వ్యక్తులు రావడంతో గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో గ్రామానికి చెందిన ఈగ శంకరయ్య కొనుగోలు చేసి కబ్జాలో ఉన్న 7 గుంటల భూమిని గతంలో అమ్మిన కొండయ్య భార్య కమల పేరున పౌతి చేశారంటూ శంకరయ్య కుటుంబీకులు అరోపిస్తూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట పలువురు ధర్నాకు దిగారు. అదే సమయంలో ఈగ శంకరయ్య కుమారుడు తిరుపతి ఒంటిపై పెట్రోల్ పోసుకొని అత్మ హత్యాయత్నానికి పాల్పడ్డాడు. అక్కడే ఉన్నవారు పోలీసులు అడ్డుకున్నారు. తహశీల్దార్ మా మూళ్లకు అశపడి పౌతి చేశారని తమకు న్యాయం చేయాలంటూ ధర్నా చేశారు. రోడ్డుపై కొద్దిసేపు రాస్తారోకో నిర్వహించారు. అనంతరం తహసీల్దార్‌ను నిలదీశారు. లంచాలు తీసుకొని పని చేసిన తహశీల్దార్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ న్యాయం చేయాలని నినాదాలు చేశారు. లంచాలు తీసుకొని పని చేసిన తహసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఇదే సర్వే నంబరులో గతంలో తాము కొనుగోలు చేసినప్పటికీ కాగితాలు సృష్టించి పౌతి చేసిందన సర్పంచ్ భర్త పొల్కంపల్లి నరేందర్ సైతం అందోళనకు దిగాడు. తాము కొన్న రిజిస్ట్రేషన్ కాగితాలు చూపించినప్పటికీ నిర్లక్ష్యంగా సమాధానం చెబుతుందన్నారు. లంచాలు తీసుకొని వారి పేరున కాగితాలు మార్చిందని అరోపించారు. కాగితాలు సృష్టించి రిజిస్ట్రేషన్లు చేస్తూ వివాదాస్పదం చేస్తుందని వారు అరోపించారు. తహశీల్దార్‌పై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని వారు పై అధికారులను కోరారు.

**మా భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు**

కుకునూర్‌పల్లి సర్పంచ్ జయంతి నరేందర్, శంకరయ్య మా భూమిని కబ్జా చేయడానికి విశ్వప్రయత్నాలు చేశారు కానీ తహశీల్దార్ దానికి సహకరించకపోవడంతో తహసీల్దార్‌పై అస త్య అరోపణలు చేసి అధికారులపై బురద జల్లి తప్పును కప్పిపుచ్చుకోవాలనే ప్రయత్నం చేస్తు న్నారని తెలిపారు. న్యాయం మాకు రావాల్సినటువంటి భూమిని గత రెండు నెలలుగా సర్వేచేసి విచారణ చేసి మాకు రిపోర్టు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. మా భూమిని లాక్కోవాలని ప్రయత్నం చేస్తున్న జయంతినరేందర్, శంకరయ్యపై చట్టపరంగా చర్యలు తీసుకోని న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎరుకలి కులస్తులమైన ఆము బతుకుదెరువుకు హైదారాబాద్ వెళ్లి బతుకుతుండగా తమ భూమిపై కన్నేసి భూమిని కబ్జా చేయాలనే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు.

# పాతాళంలో సీఎం కెసిఆర్ పాలన

- అత్యధికంగా ద్రవ్యోల్బణం ఈ రాష్ట్రంలోనే
- ప్రధాని మోడీ ఏ ఒక్క యేడాది అనవసర హామీలు ఇవ్వలేదు.. మభ్యపెట్టలేదు
- బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్



**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** దేశంలో అత్యధికంగా ద్రవ్యోల్బనం ఉన్న రాష్ట్రం తెలంగాణ అని బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. పాలనలో అధపాతంలోనూ మోసానికి, ద్రోహానికి మారుపేరు సిఎం కెసిఆర్ అంటూ మండిపడ్డారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి, ఎన్నం శ్రీనివాస్‌రెడ్డి, విక్రమ్‌రెడ్డి, నెహ్రూ నాయక్, మేడి రమణలతో కలిసి మాట్లాడారు చాలా రాష్ట్రాలు ఎలక్షన్ సంవత్సరంలో ఓట్లు ఎలా సంపాదించాలని అనే కోణంలోనే బడ్జెట్ పెడుతున్నారన్నారు.

ప్రధాని మోడి ఏ ఒక్క సంవత్సరం కూడా అనవసరం హామీలు ఇవ్వలేదన్నారు. మభ్యపెట్టలేదు, మాయ చేయలేదన్నారు. స్వార్థం లేకుండానే ప్రాక్టికల్ బడ్జెట్ అన్నారు. నాలుగు శాతం ఉన్న ద్రవ్యోల్బణం కరోనా సమయంలో 9.5శాతం కాగా ప్రస్తుతం 6.2శాతానికి తీసుకుని వచ్చారని, మళ్లీ నాలుగు శాతానికి తెచ్చేందుకు కృషి చేస్తామని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారన్నారు.

రైల్వేతో కలిపి 13లక్షల కోట్లు కేపిటల్ ఎక్స్పెండేచర్‌కు కేటాయించారన్నారు. ఇది యువతకి ఉపాధి, దేశానికి పురోగతి, రైల్వేకి పెద్దపీట వేశారన్నారు.

వంద లక్షల కోట్లు అప్పు చేశారని, పదేపదే విమర్శిస్తున్నారన్నారు. మా టలు ఎన్ని అయినా చెప్పొచ్చునని, కానీ లెక్కలు చెప్పాలి కదా అన్నారు. కాళ్లకింద భూమి కదులుతుందని, కేంద్రం మీద అబద్దాలు చెప్తున్నారన్నారు. అప్పుల పద్దతి ప్రకారంచేస్తారన్నారు. దమ్ముంటే నేను చెప్పే దాని మీద చర్చకు రావాలన్నారు.

కెసిఆర్ సీనియర్ లీడర్ అయినప్పటికీ ఢిల్లీకి పోయి అక్కడ ఉన్నవి చూసి ఇక్కడ అమలు చేస్తానని అంటున్నారు. కొత్త నాయకుడు కేజ్రీవాల్ దగ్గర నేర్చుకోవడం సిగ్గుచేటు అన్నారు. మంత్రులు మీ గుండె మీద చేయి వేసుకుని చెప్పాలని, మీ శాఖమీద సిఎం ఎంత సమయం సమీక్ష చేసారో చెప్పాలన్నారు. 300 ఎకరాల సిఎం కూడా 30లక్షల రైతు బంధు తీసుకోవడం సిగ్గులేని తనం అని, బెంజ్ కారులో వచ్చిన వారికి రైతు బంధు ఇవ్వడం దుర్వినియోగం కాదా అన్నారు. గత సంవత్సరం ఆగస్టు నెలలో వృద్ధాప్య పెన్షన్‌లు ఇవ్వలేదన్నారు.

సిఎం సడ్డకుడు మానేరులో ఇసుకను తరలించుకుని పోతున్నారని, పోలీసులు అండగా ఉంటుందన్నారని అన్నారు. 2014లో మీ ఆస్తులు ఎన్ని, 2023లో మీ ఆస్తులు ఎన్ని, మావి ఎన్ని అన్నదానిపై చర్చకు రావాలని దీనికి సిద్దమా అన్నారు. ఒక బిసి గవర్నర్ వస్తే మాట్లాడవు, నరసింహన్‌కు అయితే సాష్టాంగ సమాధానాలు చేస్తావు అన్నారు. నువ్వు ఎలా సమాజాన్ని చూస్తున్నావో అర్థమవుతుందన్నారు. ఎన్‌టిఆర్‌ను మోసంచేశానని అని నేను అంటానా? కానీ మీరు నన్ను ఎందుకు అంటున్నారన్నారు. అనువనువనా, అడుగడుగునా మోసానికి, ద్రోహానికి మారుపేరు కెసిఆర్ అన్నారు. మంత్రి దయాకర్‌రావును అడుగున్న నీకు దమ్ముంటు నాలుగున్నర సంవత్సరాలుగా బాకీ ఉన్న రూ.4200కోట్లు ఇవ్వాలన్నారు. నిరుద్యోగ యువత ధైర్యం కోల్పోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, ముందు వారిని పట్టించుకోవాలన్నారు. మీ చిల్లర పనుల్లో మేము ఇరుక్కోమన్నారు. మా ఎమ్మెల్యేలకు అవమానం జరిగితే శిలాఫలకాలు పగులుడు ఖాయం అన్నారు.

# తెలంగాణలోనే అత్యంత ప్రజోపయోగ పనులు

## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న మంత్రి ఎర్రబెల్లి

**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** గ్రామీణ ఉపాధి హామి పథకం కింద ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలోనే ప్రభుత్వమే అత్యంత ప్రజోపయోగ పనులు చేసిందని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన పనులకు కేంద్రం ప్రభుత్వం స్వయంగా కొనియాడిందని, ఇందుకు ఉద్యోగులు, సిబ్బంది, కూలీలకు అభినందనలు తెలిపారు. గురువారం పేదలు, కూలీలు, వలసలు వెళ్లకూడదని, ఆకలి కేకలు ఉండకూడదు, ఆత్మహత్యలకు పాల్పడకూడదనే సదుద్దేశంతో తెచ్చిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకానికి 17 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మంత్రుల నివాసంలో ఈజిఎస్ ఉద్యోగులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా పేదలకు, కూలీలకు ఉపాధి హామి అందిస్తున్న ఈ పథకానికి ప్రధాని నరేంద్రమోడి నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం నిధులకు కోత పెడుతూ నిర్వీర్యం చేస్తుందన్నారు. 2023-24 బడ్జెట్‌లో ఈ పథకానికి రూ.89వేల కోట్ల నుంచి రూ.60వేల కోట్ల రూపాయలకు బడ్జెట్ తగ్గించారన్నారు. తెలంగాణ గ్రామీణ ఉపాధి హామి పథకం ఉద్యోగుల క్యాలెండర్ 2023ను మంత్రి ఆవిష్కరించారు. కూలీలకు ఉపాధి కల్పించేందుకు పనిదినాలు పెంచకుండా, నిధులు ఇవ్వకుండా కూలీల పొట్టగొడుతుందని అన్నారు. గ్రామీణ ఉపాధి హామి పథకం కింద కూలీలు, ఉద్యోగుల సంక్షే మానికి నిత్యం కృషి చేస్తున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు ఉద్యోగ సంఘం ప్రతినిధులు దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ లింగయ్య, కో చైర్మన్లు అంజిరెడ్డి, విజయ్‌కుమార్, వెంకటరామిరెడ్డి, మోహన్‌రావు, తంగేళ్ల రఘు, జానగిరి, చరణ్‌సింగ్, సుదర్శన్, ప్రవీణ్‌లు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లో మహారాష్ట్ర నుంచి భారీ చేరికలు

## మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి సమక్షంలో చేరిన పలువురు ప్రజాప్రతినిధులు



**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ దేశమంతా వేగంగా విస్తరిస్తోందని, ఆంధ్రప్రదేశ్, ఒడిశాల నుంచి ఇప్పటికే పలువురు ప్రముఖ నేతలు అధినేత సమక్షంలో చేరుతున్నారని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి పేర్కొన్నారు. మహారాష్ట్రంలోనూ భారీ చేరికలకు రంగం సిద్దమైందన్నారు. మహారాష్ట్ర నాందేడ్‌లో ఫిబ్రవరి 5న జరిగే బహిరంగ సభలో సిఎం కెసిఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో భారీగా చేరేందుకు సీనియర్ రాజకీయ నేతలు, పలువురు ప్రముఖులు ఆసక్తి చూపుతున్నారన్నారు. ఫిబ్రవరి 5వ తేదిన జరిగే సభకు సంబంధించిన ఏర్పాట్లను ప్రభుత్వ విప్ బాల్కసుమన్, ఎమ్మెల్యే జోగురామన్న, టిఎస్ఐఐసి చైర్మన్ బాలమల్లు, సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ రవీందర్‌సింగ్‌లో కలిసి సభ ఏర్పాట్లను తనిఖీ చేస్తున్నామన్నారు. నాందేడ్ జిల్లాలో విస్తృతంగా పర్యటిస్తూ బిఆర్ఎస్‌లో చేరేందుకు ఆసక్తికనబరుస్తున్న నేతలను కలుస్తూ పార్టీలోకి ఆహ్వానించారు బోకర్ మండలం రాఠీ సర్పంచ్ మల్లేష్ పటేల్‌తో సహా 100 మంది ఇంద్రకరణ్‌రెడ్డి సమక్షంలో చేరారు.

ఈ సందర్భంగా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మాట్లడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ సిఎం కెసిఆర్ అనేక అభివృద్ధి సంక్షేమ పతకాలను అమలు చేస్తున్నారన్నారు. తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిని చూసి పొరుగు రాష్ట్రాల్లోని ర్పజలు సైతం తెలంగాణ తరహా పథకాలు అమలు చేయాలని కోరుతున్నారన్నారు. అందుకే బిఆర్ఎస్‌లో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారన్నారు. అనంతరం బోకర్ మండలం రాఠీ, నాంద, మథూడ్ తదితర గ్రామాలలో పర్యటిస్తూ మహిళలు, వృద్దులు, యువకులు, స్థానిక ప్రజాప్రతిపతినిదులను కలుస్తూ ఫిబ్రవరి 5న జరిగే సభకు హాజరు కావాలని కోరారు మంత్రి వెంట ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి, నాయకులు బామిని రాజన్న, మాజీ డిసిసిబి చైర్మన్ రాంకిషన్‌రెడ్డి, మాజీ జెడ్‌పి చైర్మన్ శ్యాంసుందర్‌లు పాల్గొన్నారు.

# దేశ ఆర్థిక స్థిరత్వాన్ని సూచించేలా కేంద్ర బడ్జెట్

- స్వదేశీ జాగరణ్ మంచ్ ప్రచార ప్రముఖ్ కేశవ్‌సోని

**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో ప్రవేశపెట్టిన 2023-24 బడ్జెట్‌ను స్వదేశీ జాగర్ మంచ్ స్వాగతిస్తుందని ప్రచార ప్రముఖ్ కేవవ్ సోని తెలంగాణ,ఏపి సంపర్క్ ప్రము ఖ్ శ్రీనాథ్, ప్రాంత సహ ప్రముఖ్ అశోక్, హన్మండ్లు, ముకేష్‌లు అన్నారు. గురువారం వారు మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ భారతదేశ ఆర్థిక, స్థిరత్వాన్ని, సమ్మిళిత అభివృద్ధిని సూచించే విధంగా ఉందన్నారు. కరోనా మహమ్మారి, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం కారణంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మందగమనంలో ఉన్నప్పటికీ, దీనికి సంబంధం లేకుండా భారత ఆర్థిక వ్యవస్థ 2023-24 ఆర్థిక సంవత్సరంలో 6.8శాతం ఆర్థిక వృద్ధి సాధిస్తుందని అంచనాలు వెలు వడటం భారతదేశ దృడమైన ఆర్థిక నిర్మాణానికి చిహ్నం అన్నారు. 2023- 24 కేంద్ర బడ్జెట్ భారతదేవం వచ్చే 25 సంవత్సరాలలో పయనించే మార్గా నికి పునాది నిర్మించిందన్నారు. కేంద్ర బడ్జెట్ సమ్మిళిత వృద్ధి దశలో, నిర్మా ణాత్మకంగా, దేశ భవిష్యత్తుకు ఆశాజనకంగా ఉందని స్వదేశీ జాగరణ మంచ్ అభిప్రాయం వ్యక్తం చేస్తూ స్వాగతిస్తుందన్నారు.

# తెలంగాణ చిన్న రాష్ట్రమైనా గుణాత్మక అభివృద్ధి

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

## సిఎస్‌తో సమావేశమైన జాతీయ రక్షణ కళాశాల ప్రతినిధి బృందం

**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** దేశంలోనే తెలంగాణ అత్యంత చిన్న రాష్ట్రమైనప్పటికీ, వివిధ రంగాల్లో గుణాత్మక అభివృద్ధి పొందిందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. గురువారం జాతీయ రక్షణ కళాశాల ప్రతినిధి బృందం బిఆర్‌కెఆర్ భవన్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో సమావేశం అయ్యారు. ప్రతినిధి బృందానికి సిఎస్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సిఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రం చేపడుతున్న పలు కార్యక్ర మాల గురించి అడిగి తెలుసుకున్నారు. వేసవిలో సైతం పరిశ్రమలకు, వ్యవసాయానికి 24 గంటల నిరంతర విద్యుత్‌ను సరఫరా చేస్తున్నామన్నారు. దీంతో వ్యవసాయంలో అద్వితీయమైన పురోగతిని సాధించిం దన్నారు. ఫలితం గా వ్యవసాయ ఉత్పత్తితో గణణీయ మైన వృద్ధి సాధించామన్నారు. రాష్ట్రంలో 20114లో 5.05లక్షల కోట్ల రూపాయలున్న జిఎస్‌డిపి 2022-23 నాటికి 13.27లక్షల కోట్లకు చేరుకుందన్నారు. అదేవిధంగా రూ.1.24 లక్షలు ఉనన తలసరి ఆదాయం రూ.3.17లక్షలకు చేరుకుందన్నారు. ప్రజలకు పాలనకు మరింత చేరువ చేసేందుకు అనేక విధానాలు ప్రారంభించామన్నారు.



కొత్త జిల్లాలను ఏర్పాటు చేశామని, దీని ఫలితంగా రాష్ట్రంలో అనేక గ్రోత్ సెంటర్లు అభివృద్ధి చెందాయని వివరించారు. అదేవిధంగా పట్టణ అభివృద్ధిని ప్రోత్సహించడానికి అనేక కొత్త మున్సిపాలిటీలు, కార్పోరేషన్లను ఏర్పాటు చేశామన్నారు. మిషన్ భగీరథ పథకం తాగునీటి సమస్యను తగ్గించడమే కాకుండా అనేక ఆరోగ్య సంబంధిత సమస్యలను తగ్గించమే కాకుండా అనేక ఆరోగ్య సంబంధిత సమస్యలను పరిష్కరించడంలోనూ దోహదపడిందని తెలిపారు. ఆరోగ్య రంగంలో వివిధ అంశాల్లో అత్యుత్తమ పనితీరు కనబరుస్తున్న రాష్ట్రాలలో తెలంగాణా ఒకటిని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి మానస పుత్రిక అయిన హరితహారం కార్యక్రమం గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో రూ.270 కోట్ల మొక్కలు నాటడం ద్వారా 7.7 శాతం గ్రీన్ కవర్‌ను పెంచడానికి సహాయ పడిందన్నారు. దృఢమైన, దార్శనికత కలిగిన నాయకత్వం వల్లనే రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతుందని జాతీయ రక్షణ కళాశాల ప్రతనిధి బృందం సభ్యులు అభిప్రాయం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ చేపడుతున్న వివిధ కార్యక్రమాలు, పథకాల ద్వారా అట్టడుగు స్థాయిలో ఉన్న ప్రజలకు సాధికారత కల్పించడంతో పాటు టి హబ్, ఇతర కార్యక్రమాల ద్వారా సాంకేతికతను వినియోగించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఇంధన శాఖ ప్రధాన కార్యదర్శి సునీల్ శర్మ, పిఆర్ అర్‌డి ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి క్రిస్టినా జోంగ్తూ, ఆరోగ్య శాఖ కార్యదర్శి రిజ్వీ, వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, ఇతర ఉన్నతాధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తమ శాఖల ద్వారా అమలవుతున్న పథకాలను వివరించారు. ఫ్యాకల్టీ ఇన్‌చార్జి ప్రియాంకభారతి నేతృత్వంలోని ఎన్‌డిసి ప్రతినిధి బృందం భారతదేశ అధ్యయన పర్యటనలో భాగంగా హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో పర్యటిస్తుంది.

# కొత్త రైతులకు 'రైతుబంధు' నో

## అన్నీఉన్నా మంజూరు కాని ఆర్థిక సాయం

**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** తెలంగాణలో రైతు బంధు ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకున్న రైతులకు నిరాశే మిగులుతోంది. భూ సమస్యలు పరిష్కారం అయి, సక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నా, పట్టా పాస్ పుస్తలకు పొందినా, అర్హత పత్రాలు ఉన్నా రైతులకు రైతు బంధు, రైతు బీమా పథకాలు అమలు కావడం లేదు. రాష్ట్రంలోని సిద్దిపేట్, నల్లగొండ, మెదక్, ఆదిలాబాద్, సూర్యాపేట్, ఖమ్మం జగిత్యాల, సిరిసిల్ల తదితర జిల్లాల్లో కొత్త పాస్ పుస్తకాలు పొందిన రైతులు దరఖాస్తు చేసుకున్నా రైతు బంధు మాత్రం మాజూరు కావడం లేదని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు చెప్పినట్లుగా డిసెంబరు 20 నుండి కొత్త పాస్ పుస్తకాలు పొందిన రైతులు రైతు బంధుకు దరఖాస్తు చేసుకున్నారు. అయితే నెలలు గడుస్తున్నా వారికి రైతు బంధు పథకాన్ని వర్తింప చేయకుండా పక్కనపెట్టినట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

సిద్ధిపేట్ జిల్లాలో పలువురు రైతులకు రైతు బంధు సొమ్ములు బ్యాంకులో జమ కావడం లేదు. వారసత్వంగా వచ్చిన భూములకు పట్టా మార్పిడి జరిగినా, కొనుగోలు భూములకు సంబంధించిన రైతులు కొత్తగా పాస్ పుస్తకాలు పొందినా రైతు బంధు పథకానికి అర్హత పొంద లేదు. నిబంధనల ప్రకారం అన్ని పత్రాలు అధికారులకు సమర్పించినా ఎందుకు నిధులు విడుతల చేయడం లేదనేది ప్రశ్నార్థకంగా తయారైంది. కాగా రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 8 వేల నుండి 10 వేల మంది వరకూ రైతులు కొత్త పాస్ పుస్తకాలు పొందినవారు ఉన్నారు. వారికి రైతు బంధు, రైతు బీమా లాంటి పథకాలు అందడం లేదని అంటున్నారు. ఈ విధంగానే రాష్ట్రంలోని పలువురు రైతులకు రైతు బంధు పథకం అమలు కావడం లేదని వాపోతున్నారు.

# ఎపిలో రుద్రరాజు నేతృత్వంలో కాంగ్రెస్‌కు పూర్వవైభవం సాధ్యం

## పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో భవిష్యత్తులో గిడుగు రుద్రరాజు నేతృత్వంలో పార్టీ బలోపేతమై తిరిగి పూర్వవైభవం వస్తుందని ఆశిస్తున్నానని, టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. గురువారం హైదరాబాద్ వచ్చిన రుద్రరాజుకు అభినందనలు తెలిపారు. రుద్రరాజు అంచలంచలుగా ఎదిగి పిసిసి అధ్యక్ష పదవి చేపట్టారన్నారు. విద్యార్థి రాజకీయాల్లో గడించిన అనుభవం రాజకీయాల్లో రాణించేందుకు ఉపయోగపడుతుందన్నారు. ఏపి పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ ఏఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, రాహుల్‌గాంధీలు తనమీద విశ్వాసం ఉంచి ఒక సామాన్య కార్యకర్తకు పిసిసి అధ్యక్షపదవిని ఇచ్చారన్నారు. కష్టపడి పనిచేసిన వారికి ఎవరికైనా పార్టీలో గౌరవ ప్రదమైన స్థానం దక్కుతుందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విజయకేతం ఎగురవేసేందుకు తెలంగాణ పిసిసితో కలిసి పనిచేస్తామన్నారు.

# రోజుకు 2.30 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి

## సింగరేణి సిఎండి శ్రీధర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడు నెలల్లో ముగియనున్న నేపథ్యంలో రోజుకు 2.30 లక్షల టన్నుల బొగ్గును వెలికితీయాలని సింగరేణి సిఎండి శ్రీధర్ సూచించారు. దీంతోపాటు, ఓవర్ బర్డెన్ వెలికితీత కూడా 17 లక్షల క్యూబిక్ మీటర్లకు పైగా సాధించేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు హైదరాబాద్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఇదే స్థాయిలో బొగ్గు ఉత్పత్తి, రవాణాను వర్షాకాలం ప్రారంభం వరకూ కొనసాగించాలని స్పష్టం చేశారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న 750 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం సింగరేణి వ్యాపితంగా సగటున రోజుకు 2.21 లక్షల టన్నుల బొగ్గు ఉత్తిని సాధిస్తున్నారు. అన్ని ఏరియాల్లో కలిసి రోజుకు అదనంగా మరో 9 వేల టన్నుల ఉత్పత్తిని సమ కూర్చగలిగితే రోజు వారీ, వార్షిక లక్ష్యాన్ని చేరుకోగలమని తెలిపారు.

# విద్యుత్ సమస్యను సర్కారు తక్షణమే పరిష్కరించాలి

## తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి సుంకేట

**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** ప్రభుత్వం వెంటనే కరెంటు సమస్యను పరిష్కరించాలని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి సుంకేట అన్నారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించడంలో తెలంగాణ ప్రభుత్వం విఫలమైందన్నారు. 24గంటలు ఉచిత కరెంటు ఇస్తున్నామని చెప్పుకునే ప్రభుత్వం వారం రోజుల నుంచి కరెంటు ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో కనిపించడం లేదన్నారు. 12గంటలు కూడా పంట పొలాలకు కరెంటు రాని పరిస్థితి తెలంగాణలో ఉన్నారు. కరెంటు లేకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయన్నారు. నాణ్యమైన కరెంటు ఇవ్వకపోవంతో మోటార్లు కాలిపోతున్నాయన్నారు. రైతులకు విద్యుత్ అధికారులు సమాధానం చెప్పడంలేదని, ప్రభుత్వం వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలన్నారు. రైతులకు రెంటు ఇచ్చే విషయంలో ఇలానే నిర్లక్ష్యం వహిస్తే చూస్తూ ఊరుకోమని, రైతాంగం పక్షాన పంట పొలాలను కాపాడుకోవడానికి ప్రభుత్వం మీద పోరాటం చేస్తామన్నారు. తక్షణమే విద్యుత్ సమస్య పరిష్కరించకుంటే అన్ని జిల్లాల్లో విద్యుత్ కార్యాలయాలను ముట్టడిస్తామన్నారు.



# ఫైనల్స్‌లో బోల్తా పడిన ఉమన్ ఇండియా

## టి20 ముక్కోణపు సిరీస్‌లో సఫారీలదే విజయం

**జోహన్నెస్‌బర్గ్, ఫిబ్రవరి 2 :** దక్షిణాఫ్రికా వేదికగా జరుగుతున్న ముక్కోణపు మహిళల టి20 టోర్నీలో టీమిండియా చివరిదశలో బోల్తాపడింది. లీగ్‌దశలో వరుస విజయాలతో ఫైనల్‌కు చేరిన భారత్ గురువారం ఆతిథ్య దక్షిణాఫ్రికాతో జరిగిన తుదిపోరులో ఐదు వికెట్ల తేడాతో ఓటమి పాలయింది. టి20 ప్రపంచకప్‌కు ముందు జరుగుతున్న చివరి టోర్నీని విజయంతోముగించాలని భావించిన టీమిండియాకు సఫారీలుషాక్‌ఇచ్చారు. మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్‌చేసిన భారత్ మ్లాబా(2/16), ఖాకా(1/17)సూనేలస్(1/12) ధాటికి నిర్ణీత ఓవర్లలోకేవలం 109 పరుగులకు మాత్రమే పరిమితం కావాల్సి వచ్చింది. భారత ఇన్నింగ్స్‌లో స్మృతి మంధాన డకౌట్‌గా రోడ్రిగ్స్ 11, కెప్టెన్ హర్మన్‌ప్రీత్ 21, దీప్తిశర్మ 16నాటౌట్, పూజావస్త్రాకర్ ఒకటి నాటౌట్‌గా నిలిచారు. హర్లీన్ డియోల్ 46 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచింది. 110 పరుగుల సాధారణ లక్ష్యం ఛేదించేందుకు బరిలోకి దిగిన దక్షిణాఫ్రికా మిడిలార్డర్ బ్యాటర్ క్లోటైరాన్ 57 అజేయ అర్థశతకంతో రాణించింది. మరో రెండు ఓవర్లుమిగిలి ఉండగానే ఐదు వికెట్లు కోల్పోయి లక్ష్యంఛేదించింది. ట్రైరాన్‌కు జతగా కెప్టెన్ లస్ 12, డిక్లెర్క్ 17 నాటౌట్ మాత్రమే రెండంకెల స్కోరుచేసారు. భారత బౌలర్లలో స్నేహ్‌రాణా రెండు, దీప్తిశర్మ, రాజేశ్వరి గైక్వాడ్, రేణుకాసింగ్ తలోవికెట్‌తీసారు. ట్రైరాన్ సిక్స‌ర్‌తో మ్యాచ్‌నుముగించింది. ఇక ప్లేయర్‌ఆఫ్‌ది మ్యాచ్‌గా చోలే ట్రియాన్, ప్లేయర్ ఆఫ్‌ది సిరీస్‌గా దీప్తిశర్మ ఎంపికయ్యారు.

# ఇప్పటి వరకూ 58.82 లక్షల ఎకరాల్లో యాసంగి

## అత్యధికంగా నల్లగొండ జిల్లాల్లో సాగు

**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** తెలంగాణలో ప్రస్తుత యాసంగి సీజనులో ఇప్పటి వరకూ 58,82,206 ఎకరాల్లో వివిధ పంటలు సాగయ్యాయి. యాసంగి పంటల సాగుకు సంబంధించిన వివరాలతో కూడిని నివేదికను వ్యవసాయ శాఖ తాజాగా ప్రభుత్వానికి సమర్పించింది. రాష్ట్రంలో 47,85,513 ఎకరాల మేర యాసంగి సాధారణ విస్తీర్ణం కాగా ఇంప్పటి వరకూ 122.92 శాతం మేర సాగైంది. వీటిలో వరి, మొక్కజొన్న, కంది, పెసర తదితర ఆహార ధాన్యాల సాధారణ విస్తీర్ణం 43,29,909 ఎకరాలు కాగా, 128.14 శాతం చొప్పున 55,48,456 ఎకరాల్లో సాగయ్యాయి. రాష్ట్రంలో ప్రధాన పంటల సాగు తీరుతెన్నులను గూర్చి నివేదికలో వెల్లడిస్తూ 133.14 శాతం మేర 44,65,542 ఎకరాల్లో వరి నాట్లు పడ్డాయి. అలాగే 5,59,313 ఎకరాల్లో మొక్కజొన్న, 98,843 ఎకరాల్లో శెనగలు, 2,456 ఎకరాల్లో కందులు, 44 వేల ఎకరాల్లో మినుములు, 8,727 ఎకరాల్లో పెసలు సాగు చేశారు. అలాగే ఆయిల్ పంట సాగుకు సంబంధించి వేరుశెన 2,30,270 ఎకరాల్లో, సన్‌ఫ్లవర్ 16,266 ఎకరాల్లో వేశారు. ఈవిధంగా వివిధ పంటలు ప్రస్తుత యాసంగి సీజనులో ఇప్పటి వరకూ సాగయ్యాయి. ఇక జిల్లాల వారీగా పంటల సాగు విషయానికి వస్తే రాష్ట్రంలోనే అత్యధికంగా నల్లగొండ జిల్లాలో 4,95,516 ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేశారు. అలాగే 4,73,956 ఎకరాల విస్తీర్ణంతో తర్వాత స్థానంలో నిజామబాద్, 4,56,105 ఎకరాలతో మూడో స్థానంలో సూర్యాపేట్ జిల్లా యాసంగి సాగులో టాప్ త్రి జిల్లాల్లో ఉన్నాయి.

# 12వేల టీచర్ పోస్టులకు మే లో నోటిఫికేషన్!

## బదలీలు, పదోన్నతుల అనంతరం జారీ

### ఎలా చేపట్టాలనే దానిపై కొనసాగుతున్న సందిగ్ధత

**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రస్తుతం ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతుల ప్రక్రియ కొనసాగుతోంది. మార్చి 4తో పదోన్నతులు, బదలీల ప్రక్రియ ముగుస్తుంది. అయితే బదలీలు, పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులు ప్రస్తుతం ఎక్కడ పనిచేస్తున్నారో.. అక్కడే ఏప్రిల్ 23 వరకు కొనసాగుతారు. ఏప్రిల్ 24న వారికి బదలీలు అమలు చేస్తారు. పదోన్నతులు పొందిన వారు కూడా ఏప్రిల్ 24ననే బదలీ కాబడతారు. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 25న బదలీల ప్రక్రియ పూర్తయ్యే అవకాశం ఉంది. దీంతో రాష్ట్రంలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్ స్కూల్ స్కూల్స్‌లో ఉపాధ్యాయులు ఎంత మంది పనిచేస్తున్నారు.. ఎన్ని ఖాళీలు ఉన్నాయనేది స్పష్టంగా తెలిసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఏప్రిల్ చివర్లో వీటిపై స్పష్టత వస్తుంది కాబట్టి.. రాష్ట్రంలో ఉన్న ఖాళీ ఉపాధ్యాయుల పోస్టులకు మే నెలలో నోటిఫికేషన్‌ను జారీ చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. రాష్ట్రంలో ఇప్పటికే టీఎస్‌పీఎస్‌సీ ద్వారా వివిధ ప్రభుత్వ శాఖల్లోని ఖాళీ పోస్టులకు నోటిఫికేషన్లను జారీ చేసిన ప్రభుత్వం.. వైద్య, ఆరోగ్య శాఖలోని ఖాళీల భర్తీకి మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ప్రత్యేకంగా నోటిఫికేషన్లను జారీ చేస్తోంది.. అలాగే పోలీస్ శాఖలోని ఖాళీల భర్తీని పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా చేపడుతోంది. అదేవిధంగా పాఠశాల విద్యా శాఖలో ఉన్న ఉపాధ్యాయుల ఖాళీల భర్తీకి మే నెలలో నోటిఫికేషన్‌ను జారీ చేయనున్నారు. అయితే ఉపాధ్యాయుల భర్తీ ప్రక్రియను ఎలా చేపట్టాలనేదానిపై స్పష్టత కొరవడింది. కొద్ది నెలల క్రితమే ఉపాధ్యాయుల భర్తీ ప్రక్రియపై ప్రభుత్వంలో చర్చ జరిగింది. ఆ సమయంలో అప్పటి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఉన్న సోమేష్ కుమారు ఉపాధ్యాయుల భర్తీని డీఎస్సీ ద్వారా చేపట్టడానికి మొగ్గు చూపినట్టు తెలిసింది. కానీ 2017లో చేపట్టిన ఉపాధ్యాయుల భర్తీని టీఎస్‌పీఎస్‌సీ ద్వారా చేపట్టిన నేపథ్యంలో ఇప్పుడు కూడా వారికే ఇస్తే మంచిదనే అభిప్రాయం కూడా వ్యక్తం అయింది. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా శాంతి కుమారి బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో ఉపాధ్యాయుల భర్తీ ప్రక్రియను టీఎస్‌పీఎస్‌సీకి అప్పగిస్తారా? లేకపోతే డీఎస్సీ(డిస్ట్రిక్ సెలక్షన్ కమిటీ) ద్వారా చేపడతారా? అనే సందిగ్ధత కొనసాగుతోంది. కానీ ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతుల ప్రక్రియ అనంతరం ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ మాత్రం వెలువడనుంది. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న ఉపాధ్యాయుల బదలీల కంటే ముందు వరకు రాష్ట్రంలో సుమారు 15వేల ఎస్‌జీటీ పోస్టులతోపాటు.. 2వేల స్కూల్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఉపాధ్యాయ సంఘాల నేతలు చెబుతున్నారు. అయితే వాస్తవంగా ఇంత పెద్దమొత్తంలో రాష్ట్రంలో ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ప్రభుత్వం సిద్ధంగా లేదనేది అధికారుల ద్వారా తెలుస్తున్న సమాచారం. రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుతం జరుగుతున్న ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతుల మూలంగా మరికొన్ని ఎస్‌జీటీ పోస్టులతోపాటు.. తక్కువ స్థాయిలో స్కూల్ అసిస్టెంట్ పోస్టులు కూడా ఖాళీలు ఏర్పడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 9వేల నుంచి 10 వేల వరకు ఎస్‌జీటీ పోస్టులు.. మరో 2 వేల స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు కలిపి మొత్తంగా 12వేల ఉపాధ్యాయ పోస్టులకు మే నెలలో నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఏడాదిలోపే రాష్ట్రంలో ఎన్నికలు కూడా ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం ఇప్పటికే పలు ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లను జారీ చేసిన నేపథ్యంలో ఉపాధ్యాయుల భర్తీకి సైతం నోటిఫికేషన్‌ను జారీ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు విశ్వసనీయంగా తెలిసింది.

# నగరంలో భారీ అగ్నిప్రమాదం.. రూ.60లక్షల ఆస్తినష్టం

● నాలుగు గంటలు శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చిన అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు
● ఘటనాస్థలాన్ని పరిశీలించిన మంత్రి తలసాని, ఎమ్మెల్యే ముఠా గోపాల్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** బాగ్‌లింగంపల్లిలో వీఎస్టీ సమీపంలో గోదాముల్లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. శుభకార్యాలకు ఉపయోగించే డెకరేషన్ సామాగ్రి మంటల్లో కాలిబూడిదైంది. గురువారం తెల్లవారుజామున 4 గంటలకు జరిగిన ఈ ఘటనతో సమీపంలోనే బస్తీలు ఉండడంతో ఆ ప్రాంత ప్రజలు ఒక్కసారిగా భయాందోళనలకు గురయ్యారు. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి 8 ఫైరింజన్లతో 4 గంటల పాటు శ్రమించిన పోలీసులు, ఫైర్ సిబ్బంది ఎట్టకేలకు అదుపులోకి తీసుకువచ్చారు. షార్ట్‌సర్క్యూట్ కారణంగానే ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని పోలీసులు అంచనా వేస్తున్నారు.

ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడం గమనార్హం. పూర్తి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. బాగ్‌లింగంపల్లిలో భరత్‌కుమార్ అగర్వాల్‌కు చెందిన ఎలక్ట్రిక్ లైట్స్ ఇతర వస్తువులతో ఉన్న సుగుణ స్పాంజ్ అండ్ అండ్ పవర్ ప్రైవేట్ లిమిటెడ్, హరి ఫెరో అల్లాయిస్ ప్రైవేట్ లిమిటెడ్, సుగుణ మెటల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సమీపంలోఉన్న గోదాముల్లో డెకరేషన్‌కు ఉపయోగించే బట్టలు, ఫైబర్, థర్మకోల్ వంటి వస్తువులు అగ్నికి ఆహూతికావడంతో మంటలు వేగంగా వ్యాపించడంతో క్షణాల్లోనే గోదాము మొత్తం కాలిబూడిదైంది. కాగా మంటలు కాస్తా సమీపంలో ఉన్న అంకిత్ అగర్వాల్‌కు చెందిన ఎలక్ట్రానిక్ బిగ్ యాపిల్, రవీందర్ సింగ్, జశ్వేందర్ సింగ్‌కు చెందిన ఎంఎస్.డెకరేషన్ వర్క్స్‌నుంచి మొదట మంటలు వ్యాపించడంతో ఓ వ్యక్తి డయల్ 100 ద్వారా సమాచారం అందుకున్న ముషీరాబాద్ ఫైర్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు సిబ్బంది, చిక్కడపల్లి పోలీసుల సహాయంతో అక్కడికి చేరుకుని వెనువెంటనే నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి 13 ఫైరింజన్లతో 4 గంటల పాటు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. దాదాపు మూడు గంటల పాటు వీఎస్టీ చౌరస్తా మీదుగా వెళ్లే రోడ్డును మూసివేశారు.

సంఘటనాస్థలాన్ని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన, అగ్నిమాపక సేవల విభాగం అదనపు డైరెక్టర్ జి.వి.నారాయణరావు, ప్రాంతీయ అగ్నిమాపక అధికారి వి.పాపయ్య, హైదరాబాద్ జిల్లా అగ్నిమాపక అధికారి ఎం.శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా సహాయ అగ్నిమాపక అధికారి జి.వి.ప్రసాద్, డిప్యూటీ మేయర్ ఎం.శ్రీలత, రామ్‌నగర్ కార్పొరేటర్ రవిచారి, చిక్కడపల్లి పోలీససబ్ డివిజన్ ఏసీపీ యాదగిరి, ఇన్‌స్పెక్టర్ ఎన్.సంజయ్‌కుమార్, డిఐ పిడమర్తి రవి,ఎస్ఐలు కె.శిశుపాల్‌రెడ్డి, అడ్మిన్ ఎస్ఐ వెంకటరమణ, సిహెచ్.నాగరాజు, ఎ.సందీప్‌రెడ్డి, జె.కిరణ్‌కుమార్, సిహెచ్.శ్రీనివాస్‌రెడ్డి, పి.అభిలాష్ సకాలంలో చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.

**వ్యాపారస్తులకు మంత్రి తలసాని తీవ్ర హెచ్చరిక**

అగ్నిప్రమాదాలు సంభవించకుండా తగిన జాగ్రత్తలు పాటించని వ్యాపారస్తులు, గోదాముల నిర్వా హకులపై కఠినచర్యలు తీసుకుంటామని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడిపరిశ్రమాభివృద్ధి, సినిమాటోగ్రఫి శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ హెచ్చరించారు. గురువారం ఉదయం మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ స్థానిక ఎమ్మెల్యే ముఠగోపాల్‌తో కలిసి అగ్నిప్రమాదం జరిగిన స్థలాన్ని పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.



సంఘటనాస్థలాన్ని సందర్శించిన మంత్రి తలసాని, ఎమ్మెల్యే ముఠాగోపాల్

నగరంలో అనేక చోట్ల ఉన్న గోదాములు, ఇతర భవన నిర్వాహకులు, వ్యాపారస్తులు ప్రమాదాల నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోని కారణంగానే తరచూ ఇలాంటి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని చెప్పారు. ఇలాంటి ప్రమాదాల నివారణ కోసం ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందని, ఇటీవలనే మున్సిపల్ శాఖ మంత్రి కెటిఆర్ ఆధ్వర్యంలో ఉన్నతస్థాయి అధికారులతో సమావేశం జరిగిందని తెలిపారు. ప్రమాదాల నివారణకు తీసుకో వాల్సిన జాగ్రత్తలపై ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా విస్తృత ప్రచా రం కల్పిస్తున్నట్లు వివరించారు. ప్రమాదాల నివారణకు అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, లేదంటే ప్రభుత్వం కఠినంగా వ్యవహరి స్తుందని హెచ్చరించారు. 'మీ వల్ల సామానుయలకు ఏదైనా నష్టం జరిగితే మాత్రం సహించేది లేదు' అని ఘాటుగా హెచ్చరించారు. కమర్షియల్ వ్యాపారాలు చేసే వ్యాపారులకు ఇది హెచ్చరిక అని అన్నారు.

# 5 శాతం పెంపునకు ఎఫ్ఆర్‌బిఎం నో

## రుణపరిమితి పెంపు విజ్ఞప్తులన్నీ బుట్టదాఖిలే
## అప్పల సేకరణలో రూ.20 వేల కోట్లకు కుదింపు!
## రాష్ట్ర 2023-24 వార్షిక బడ్జెట్‌పై ప్రభావం

**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** ఫిజికల్ రెస్పాన్సిబిలిటీ బిజినెస్ మేనేజ్‌మెంట్ (ఎఫ్ఆర్‌బిఎం) పెంపునకు సంబంధించి కేంద్ర బడ్జెట్‌లో ప్రకటిస్తుందని ఎదురు చూస్తూ ఆశలు పెట్టుకున్న తెలంగాణ సర్కార్‌కు తీవ్ర నిరాశే ఎదురైంది. ఎఫ్ఆర్‌బిఎంను 5 శాతానికి పెంచాలని, రుణ పరిమితి పెంపు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన విజ్ఞప్తులన్నింటిని కేంద్రం పట్టించుకోకుండా వాటిని బుట్టదాఖలా చేసింది. రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో మళ్లీ 3.5 శాతానికే పరిమితం చేయడంతో వచ్చే కొత్త ఆర్థిక సంవత్సరంలో కూడా రుణాలపై ఆంక్షలు కొనసాగనున్నాయి. ఎఫ్ఆర్‌బిఎం పెంపుదల లేకపోవడంతో ఆశించిన రుణాలు చేసే అవకాశం లేక దాని ప్రభావం 2023-24 రాష్ట్ర వార్షిక బడ్జెట్‌పై చూపనుంది. ఈ ఏడాది సాధారణ ఎన్నికల సమయం కావడంతో కొత్త ఆర్థిక సంవత్సరంలో కూడా రుణ పరిమితి పెంచకపోవడంతో అవసరమైన మేరకు నిధుల సమీకరణ చేసే అవకాశం లేక రాష్ట్ర ఖజానాకు ఆర్థిక సమస్య తప్పదని ఆర్థిక శాఖ ఆందోళన చెందుతోంది. వాస్తవానికి రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో (జీఎస్‌డీపీ) 5 శాతం వరకూ రుణాలను సమీకరించుకునేందుకు అనుమతి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలు పంపించినా వాటిని పట్టించుకోలేదు.

ప్రస్తుత 2022-23 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర స్థూల ఉత్పత్తి 11.55 లక్షల కోట్ల రూపాయలు ఉంటుందని ఆర్థిక శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ లెక్కన ఎఫ్ఆర్‌బిఎం రుణాలను 3.5 శాతానికి బదులుగా 5 శాతం వరకూ సమీకరించుకునే అవకాశం కల్పిస్తే 2023-24 ఆర్థిక సంవత్సరంలో అదనంగా దాదాపు 20 వేల కోట్ల రూపాయల వరకూ సమకూర్చుకునే వెసులు బాటు కలిగేదని అంచనా వేశారు. అందుకు అనుగుణంగా 2023-24 రాష్ట్ర బడ్జెట్‌లో దాదాపు 60 వేల కోట్ల రూపాయల వరకూ రుణాలు సమీకరించుకోవాలని అంచనాలు వేసుకున్నారు. అయితే 2023-24 కేంద్ర బడ్జెట్‌లో ఎఫ్ఆర్‌బీఎం పెంచకపోవడంతో రాష్ట్ర కొత్త బడ్జెట్‌లో 60 వేల కోట్ల రూపాయల రుణ సమీకరణ లక్ష్యాన్ని కుదిస్తూ కొత్త బడ్జెట్‌లో మళ్లీ దాదాపు 40 వేల కోట్ల రూపాయలకు కుదిస్తున్నట్లు తెలియవచ్చింది. కాగా ప్రతీ నెలా రాష్ట్రానికి వచ్చే ఆదాయం ఖర్చులకే సరిపోని పరిస్థితి నెలకొంది. కేవలం అప్పుల మీదే ఆధారపడి రైతు బంధు తదితర పథకాలతో పాటు, ఇప్పటికే చేసిన అప్పులకు కిస్తీలు, వాటికయ్యే వడ్డీలు చెల్లించాల్సి వస్తోంది. ఆర్థిక సంవత్సరంలో వడ్డీలకే దాదాపు రూ.19 వేల కోట్లు కట్టాల్సి వస్తోంది. ఇందుకు గాను ప్రతీ నెలా సగటున రూ.1,583 కోట్లను బడ్జెట్ నుండి చెల్లించాల్సి వస్తోంది. ఇవి కాకుండా పాత అప్పుల వాయిదాలకు కనీసం నెలకు రూ.2 నుండి 3 వేల కోట్ల వరకూ కడుతోంది.

ఈ నేపథ్యంలో ప్రతీ నెలా దాదాపు 4 వేల కోట్ల రూపాయలకు పైగా కిస్తీలు, వాటికి వడ్డీలకే పోనున్నాయి. దీనికి తగినట్లుగా ఈ ఏడాది సాధారణ ఎన్నికల నేపథ్యంలో రుణ మాఫీ, దళితబంధు, కల్యాణలక్ష్మి తదితర పథకాలను అమలు చేయడం తప్పనిసరి కావడంతో ఈ నిధులు ఏ మూలకూ రావనేది దాదాపు తేలిపోయింది. దీంతో రుణ పరిమితి పెంపుపై తెలంగాణ సర్కార్ పెద్ద ఎత్తున ప్రయత్నాలు చేసినా కేంద్ర బడ్జెట్‌లో ఫలితం లేక పోవడంతో నిధుల సమీకరణ ఎలా అనేదానిపై ప్రభుత్వం మల్లగుల్లాలు పడుతున్నట్లు తెలియవచ్చింది.

# సలహాదారులు ఎంతవరకు అవసరం?

## ఎపి హైకోర్టు సంచలన వ్యాఖ్యలు

### వారిలో జవాబుదారీతనం లోపిస్తుందని వ్యాఖ్య

**విజయవాడ, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వ సలహాదారుల నియామకంపై ఏపీ హైకోర్టు మరో పర్యాయం సంచలన వ్యాఖ్యలు చేసింది.అవకాశముంది కదా అని ఇలా సలహాదారులను పెంచుకుంటూ పోవడం శ్రేయస్కారమా అని వ్యాఖ్యానించింది. సలహాదారులను నియమించుకుంటూ పోతే ఆ సంఖ్యకు పరిమితి ఏమీ ఉందని ధర్మాసనం పేర్కొంది.దేవాదాయశాఖ సలహాదారు శ్రీకాంత్, ఉద్యోగుల సలహాదారులు చంద్రశేఖర్‌రెడ్డి నియామకాలపై దాఖలైన పలు పిటిషన్లు కలిపి ఏపీ హైకోర్టు గురువారం విచారణ జరిపింది.సలహాదారుల నియామకంపై రాజ్యాంగ బద్ధతను తెలుస్తామని పునరుద్ఘాటించింది. ఎప్పటి నుంచో సలహాదారుల నియామకాలు జరుగుతున్నాయని,దీనిపై ఎవరు అభ్యంతరాలు వ్యక్తం చేయలేదని ప్రభుత్వం తరపు న్యాయవాదులు హైకోర్టుకు తమ వాదనల సందర్భంగా తీసుకుని వెళ్ళారు.రాజ్యాంగ విరుద్ధంగా వీరిని నియమించట్లేదని తెలిపారు.వారికి కెబినెట్ హోదా కుడా ఇస్తుంది లేదని వివరించారు.సలహాదారుల్లో అనేక మంది కాలపరిమితి ముగిసిపోయిందని ప్రభుత్వ న్యాయవాదులు హైకోర్టు దృష్టికి తీసుకుని వెళ్ళారు.వాదనలు విన్న హైకోర్టు ప్రభుత్వం బయటనుంచి సలహాదారులను నియమిస్తోందని వారిలో జవాబుదారితనం ఎక్కడ నుంచి వస్తోందని ప్రశ్నించింది. బయటి వారికి ప్రవర్తనా నియమావళి లేదన్నారు.వారి వల్ల సున్నిత సమాచారం బయటకు వెళ్ళే అవకాశం ఉంటుందని తెలిపింది.దీనిపై తదుపరి విచారణను ఈ నెల 28కి హైకోర్టు వాయిదా వేసింది.

# బూట్ల కొనుగోలుపై వినియోగదారుల కోర్టుకు తెలంగాణ సిఎస్ !

**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** ఒక జత బూట్ల కొనుగోలుకు సంబంధించి నాసిరకంగా ఉన్నాయని తన వ్యక్తిగత సమస్యపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జిల్లా వినియోగదారుల కోర్టును ఆశ్రయించారు. యాంపిల్ టెక్నాలజీస్‌కు చెందిన కంపెనీ బూట్లను కొనుగోలు చేస్తే, వాటి సేవలు నాసిరకంగా ఉన్నాయని కోర్టుకు ఫిర్యాదు చేశారు. విక్రేత నుండి ఉత్తమ నాణ్యత హామీపై పాదరక్షలను కొనుగోలు చేశారని, ఇందుకు 15 వేల రూపాయలను చెల్లించినట్లు కోర్టుకు తెలిపారు. అయితే తక్కువ సమయంలో రంధ్రాలు, మరియు ఇతర లోపాలు ఏర్పడ్డాయని తన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై విచారణ చేసిన హైదరాబాద్ జిల్లా వినియోగదారుల ఫోరం పాదరక్షల కంపెనీ సేవలు లోపభూయిష్టంగా ఉన్నాయని తేల్చింది. ఇందుకుగాను పాదరక్షలకు చెల్లించిన ధర మొత్తంతో పాటు, నష్టం, అసౌకర్యం, వేదన పడిన నేపథ్యంలో అదనంగా మరో 10 వేల రూపాయలను 45 రోజుల్లోగా చెల్లించాలని యాంపుల్ టెక్నాలజీస్‌ను ఆదేశించింది.

# పోలీసు దుస్తుల్లోనే వచ్చిన ఆత్మాహుతి బాంబర్

## పెషావర్ మసీదు పేలుడుపై పోలీస్ చీఫ్ వెల్లడి

**పెషావర్, ఫిబ్రవరి 2:** పెషావర్‌మసీదులో ఆత్మాహుతికి పాల్పడిన బాంబరు పోలీస్ యూనిఫాంలో వచ్చాడని విచారణ అధికారులు వెల్లడించారు. యూనిఫాంతోపాటు హెల్మెట్‌ను కూడాధరించి దాడికి ఉపక్రమించాడని పోలీస్ చీఫ్ గురువారం వెల్లడించారు. మసీదులో వందలాదిమంది పోలీసులు కూడా మధ్యాహ్నం ప్రార్థనలకు హాజరయ్యారని, అత్యంత భద్రతాపూర్వకమైన మసీదు ఆవరణలో ఈ బాంబరు పోలీసు దుస్తుల్లో వచ్చిన ఘాతుకానికి పాల్పడినట్లు పెషావర్ వాయువ్యప్రాంత పోలీస్‌చీఫ్ వెల్లడించారు. మొత్తం 101 మంది చనిపోయారని కూడా ఆయన ధృవీకరించారు. పోలీసు దుస్తుల్లో వచ్చిన ఆగంతకుడిని గుర్తించకపోవడంభద్రతా వైఫల్యంఏనని ఖైబర్ ఫక్తూన్‌క్వా ప్రావిన్స్ పోలీస్ చీఫ్ మోవాజ్జమ్‌జా అన్సారి వెల్లడించారు. ఆత్మాహుతి బాంబరు ఘాతుకానికి తెరవెనుక భారీ నెట్‌వర్క్ పనిచేసిందని అన్సారి అన్నారు. ఈ బాంబరు ఒక్కడే ఈ ఘాతుకానికి కుట్రలుచేయలేదని తెలిపారు. ఇంటెలిజెన్స్, కౌంటర్ టెర్రరిజమ్ బ్యూరోలు ప్రాంతీయ సచివాలయానికి కొద్దిదూరంలోనే ఉన్నాయని అయినా కూడా ప్రమాదం ముందస్తుగా పసిగట్టలేకపోయినట్లు తెలిపారు. ఇటీవలికాలంలో పాకిస్థాన్‌లోజరిగినఅ త్యంత ప్రమాదకర సంఘటన ఇదేనని, అఫ్ఘన్‌లో తాలిబన్లు టేకోవర్‌చేసిన తర్వాత పాకిస్థాన్‌లో కూడా ఈ పిటిటి ఉగ్రవాద సంస్థ ఈ ఘాతుకాలకు పాల్పడుతున్నట్లు తెలిసిందన్నారు.

# ప్రజాప్రాతినిధ్య చట్టం సెక్షన్ రద్దు చేయలేం

● ఒకటికంటే ఎక్కువ చోట్ల నుంచి పోటీపై సుప్రీం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** ఒకటికంటే ఎక్కువ నియోజకవర్గాలనుంచి ఎన్నికల్లో అభ్యర్థులు పోటీచేయడాన్ని నిషేధించాలనికోరుతూ దాఖలయిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు డిస్మిస్‌చేసింది. అది శాసనవ్యవహారాల అంశమని సుప్రీంజోక్యం అనవసరమని పేర్కొంది. చీఫ్‌జస్టిస్ డివై చంద్రచూడ్ ఆధ్వర్యంలోని బెంచ్ ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరిస్తూ అభ్యర్థులు విభిన్న స్థానాలనుంచి పోటీచేయవచ్చని కొన్ని అనివార్యకారణాలవల్ల అభ్యర్థులు ఎంపికచేసుకునే హక్కును కాదనలేమని అభిప్రాయపడింది. ఇందుకు సంబంధించి అనుమతించాలా లేదా అన్నది పార్లమెంటు అభీష్టానికి లోబడి ఉంటుందని బెంచ్ వెల్లడించింది. జస్టిస్ పిఎస్ నరసింహ, జెబి పార్ధీవాలాలతోకూడిన బెంచ్ అశ్వినికుమార్ ఉపాధ్యాయ్ దాఖలుచేసిన పిటిషన్‌ను విచారణచేసింది. ప్రజాప్రాతినిధ్య చట్టం 1951లోని 33(7)సెక్షన్‌ను చెల్లనిదిగా ప్రకటించాలని, ద్వైవార్షిక ఎన్నికల్లో ఒక అభ్యర్థి ఒకటికంటే ఎక్కువ నియోజకవర్గాలనుంచి పోటీచేసే వెసులుబాటును కల్పిస్తోందని, ఇది రాజ్యాంగ బద్ధం కానేకాదని వెల్లడించింది. అభ్యర్థికి ఉన్న వివిధ కారణాలవల్ల ఈ ఎంపికచేసుకుని ఉండవచ్చని అభిప్రాయపడింది. అంతేకాకుండా చట్టంలోని 33(7) సెక్షన్‌ను చెల్లనిదిగా ప్రకటించలేమని కూడా వివరించింది.




సీనియర్ న్యాయవాది గోపాల్ శంకర్‌నారాయణన్ పిటిషనర్‌తరపున వాదనలు వినిపిస్తూ ఒక అభ్యర్థి రెండుస్థానాలనుంచి పోటీచేసి రెండింటినుంచి ఎన్నికయితే ఒక స్థానం వదులుకోవాల్సి ఉంటుందని, దీనివల్ల మళ్లీ ఉప ఎన్నిక అనివార్యం అవుతున్నదని, దీనివల్ల అదనపు ఆర్థికభారం తప్ప మరేమీ కాదని వాదించారు.

1996 సవరణలకు ముందు ఒకఅభ్యర్థి ఎన్నిస్థానాలనుంచి అయినా పోటీచేసేందుకు వీలు కల్పించారని, ఆ తర్వాత రెండుస్థానాలకే పరిమితంచేసారన్నారు. అంతే కాకుండా బెంచ్ విచారణలో అభ్యర్థి ఎన్ని స్థానాలనుంచి పోటీచేయవచ్చనేది పార్లమెంటు అభీష్టానికి లోబడి ఉంటుందని పేర్కొనది. ఇది ఎన్నికల ప్రజాస్వామ్యమని ఎక్కడినుంచి ఎన్నికవుతామో తెలియకపోవడం వల్లనే అభ్యర్థి రెండుస్థానాల నుంచి పోటీచేస్తారని, అందులో తప్పేముందని చెప్పారు. ఎన్ని స్థానాలకు పరిమితంచేయాలన్నది పార్లమెంటు పరిధిలోనిదని, ఒక్కస్థానంనుంచి మాత్రమే పోటీచేయాలని పార్లమెంటు బిల్లు ఆమోదించవచ్చని బెంచ్ వెల్లడించింది. 2004 జులైలోనే అప్పటి ప్రధాన ఎన్నికల కమిషనర్ ప్రధానమంత్రికి లేఖరాస్తూ 1951 ఆర్‌పి చట్టంలోని 33(7)ను సవరించాలని కోరారని అయితే అప్పటినుంచి ఇప్పటివరకూ ఒకటికంటే ఎక్కువస్థానాలకే పోట ఈజరుగుతోందన్నారు. లాకమిషన్ 255వ నివేదికలోను, ఎన్నికల కమిషన్ అభిమతాలప్రకారం ప్రజాప్రాతినిధ్య చట్టంసవరణలు తేవాల్సిందేనని, ఈ రెండుసంస్థలు కూడా ఒకటికంటే ఎక్కువస్థానాలనుంచి పోటీకి అనుమతించకూడదని నిర్దేశించాయని పిటిషనర్ వాదించారు. వన్‌పర్సన్ వన్‌వోట్ తరహాలోనే ఒకఅభ్యర్థి ఒక్కటే నియోజకవర్గం విధానం తీసుకురావాలని కోరారు. అయితే చట్టంప్రకారం ఇపుడు రెండు నియోజకవర్గాలనుంచి ఏకకాలంలో ఒక ఎన్నికలో పోటీచేసేందుకు అనుమతిస్తోందన్నారు.

# అదానీపై విచారణ జరపండి

## సుప్రీంకోర్టు పర్యవేక్షణ లేదా జెపిసితో జరపాలని కాంగ్రెస్, ఇతర విపక్షాల డిమాండ్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** ఆదాని గ్రూప్ సంక్షోభంపై తక్షణమే విచారణజరగాలని సుప్రీంకోర్టు పర్యవేక్షణలో కానీ లేదా జాయింట్ పార్లమెంట్ కమిటీచేతకాని దర్యాప్తుజరిపించాలని రాజ్యసభలో విపక్షాలు ధ్వజమెత్తాయి. రాజ్యసభలో విపక్ష నేత మల్లిఖార్జున్‌ఖర్గే మాట్లాడుతూ విపక్ష పార్టీలు కూడా మొత్తం ఏకతాటిపై నిలిచి జెపిసి లేదా సుప్రీం పర్యవేక్షణలో దర్యాప్తుజరిపించాలన్నదే తమ డిమాండ్ అన్నారు. ప్రజాధనం ఈ వ్యవహారంలో ఇమిడి ఉన్నందున తక్షణమే దర్యాప్తుజరగాలని కోరారు. ప్రజాప్రనయోజనాలను దృష్టిలోపెట్టుకుని ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తుజరిపించాలని డిమాండ్‌చేస్తున్నామన్నారు. అంతేకాకుండా విచారణ రోజువారి ప్రగతి నివేదికలు కూడా బహిరంగంగా వెల్లడించాలని ఖర్గే సమావేశాల తర్వాత మీడియాకు తెలిపారు. అంతకుముందు భావసారూప్యత కలిగిన పార్టీల నాయకులుఇుందరూ విపక్ష నేత ఛాంబర్‌లో సమావేశం అయ్యారు. ఉభయసభల్లో లేవనెత్తాల్సిన అంశాలపై సమగ్ర చర్చలుజరిపారు. ఆదాని గ్రూప్ సంక్షోభంపై పార్లమెంటులో చర్చకు లేవనెత్తాలని, అంతేకాకుండా తక్షణ దర్యాప్తునకు డిమాండ్‌చేయాలనినిర్ణయించాయి. కాంగ్రెస్‌తోపాటు డిఎంకె, టిఎంసి, ఎస్‌పి, జెడియు, శివసేన, సిపిఎం, సిపిఐ, ఎన్‌సిపి, ఐయుఎంఎల్, ఎన్‌సి, ఆప్ ,కేరళ కాంగ్రెస్ పార్టీలు ఈ సమావేశంలో పాల్గొన్నాయి. సరిహద్దుల్లో చైనా చొరబాట్లు, ఆదాని సంక్షోభం అంశాలనే ప్రధానంగా చర్చకు లేవనెత్తాలని, అలాగే రాష్ట్రాల్లో గవర్నర్ల వ్యవహారశైలిని కూడా పార్లమెంటులో చర్చకు డిమాండ్‌చేయాలనినిర్ణయించాయి. ఖర్గేతోపాటు తొమ్మిది మంది ఎంపిలు శివసేననుంచి ప్రనియాంక చతుర్వేది, బిఆర్‌ఎస్ ఎంపి కె.కేశవరావు, ఆప్‌నుంచి సంజయ్‌సింగ్‌లు ఇప్పటికే 267 నిబంధనకింద నోటీసులు ఇచ్చారు. రోజువారి అంశాలను సస్పెండ్‌చేసి ఆదానిగ్రూప్ స్టాక్‌రూట్‌పై చర్చించాలని డిమాండ్‌చేసారు. లక్షలాదిమంది చిన్న ఇన్వెస్టర్లకు సంబంధించిన వ్యవహారమని కోట్లాదిమంది భారతీయులు కష్టార్జితం అని అందువల్లనే ఎల్ఐసి పెట్టుబడుల నష్టం వల్లకూడా మరింత ప్రమాదం జరుగుతోందని వారు పట్టుబట్టారు. జీరో అవర్‌ను సస్పెండ్‌చేయాలని ప్రశ్నోత్తరాలను చేపట్టి ఆదాని, ఎల్ఐసి అంశాలను చర్చించాలనికోరారు. ప్రభుత్వరంగసంస్థలు, ఆర్థికసంస్థలు, నష్టాల బాటలో ఉన్న మార్కెట్ విలువలు నష్టపోతున్న కంపెనీల వ్యవహారశైలిపై సమగ్ర చర్చజరగాలని పట్టుబట్టారు. ఆదాని ఎంటర్‌ప్రైజెస్‌పై హిండెన్‌బర్గ్ నివేదికలను కూడా చర్చించాలనిసూచించారు. ఈ నివేదిక భారతప్రజలకు, ఆర్థికవ్యవస్థకు కూడా



నష్టం కలుగజేసేవిధంగా ఉందని హెచ్చరించిన అంశాన్ని ప్రస్తావించారు. అందువల్ల ఇతర అంశాలను పక్కనపెట్టి వీటన్నింటిపైనా చర్చజరపాలని విపక్షాలు రాజ్యసభలో పట్టుబట్టాయి.

vaartha.com



## క్రైమ్ కామెడీ.. 'కీడా కోలా'

తన మొదటి రెండు చిత్రాలతో వరుస విజయాలను అందించిన యంగ్ అండ్ టాలెంటెడ్ దర్శకుడు తరుణ్ భాస్కర్ తన మూడో చిత్రంగా సరికొత్త క్రైమ్ కామెడీ మూవీ 'కీడా కోలా'ను ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. విజి సైన్మా బ్యానర్‌పై ప్రొడక్షన్ నెం1గా రూపొం దుతున్న ఈచిత్రాన్ని భరత్ కుమార్ , శ్రీపాద్ నంది రాజ్, ఉపేంద్ర వర్మ, శ్రీనివాస్ కౌశిక్, సాయికృష్ణ గర్వాల్, విజయ్ కుమార్ నిర్మిస్తున్నారు. ఈచిత్రంలో 8 ప్రధానపాత్రలున్నాయని తెలిపారు. కామెడీ కింగ్ బ్రహ్మానందం ఈసినిమాలో ఒక కీలకపాత్రలో నటిస్తున్నారు. ఇందులోబ్రహ్మానందం నెవర్ బిఫోరన క్యారెక్టర్‌లో కన్పించనున్నారు. ప్రతి ఇంట్లో ఉండే తాత పాత్రలో ఆయన కన్పిస్తారని మేకర్స్ తెలిపారు. వరదరాజు మిస్టర్ బి మీకు ఖర్చులకి ఇచ్చేస్తాడు ..అని తరుణ్‌భాస్కర్ ట్వీట్ చేశారు.. బ్రహ్మానందం పుట్టినరోజు సందర్భంగా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను లాంచ్ చేశారు. ఇందులో ఫజిల్ ఫేస్ లుక్ ఆకట్టుకుంది. ' మీ ప్రపంచం వింతగా మారబోతోంది' అని పోస్టర్‌పై క్యాప్షన్ పెట్టారు. ఈ ఏడాదిలోనే ఈచిత్రం విడుదల కాబోతోంది. మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తామన్నారు.

## ప్రభాస్‌కు 'వేద' టీం థాంక్స్

కన్నడ సీమలో శివరాజ్‌కుమార్ ఒక ఐకానిక్ హీరో.. ప్రస్తుతం శివరాజ్‌కుమార్ చేసిన చిత్రం వేద... ఈచిత్రం ఆయనకు చాలా ప్రత్యేకమైంది.. ఇది ఆయన 125 సినిమా కావటం విశేషం. అంతేకాదు. ఆయన భార్య గీతా శివరాజ్‌కుమార్ నేతృత్వంలోని గీతా పిక్చర్స్ ఆయన హోం బ్యానర్ లో ఇది మొదటి చిత్రం కావటం విశేషం.. ఈచిత్రం ఈనెల 9న తెలుగు లో రిలీజ్ చేయబోతున్నామని కంచి కామాక్షి కలకత్తా క్రియేషన్స్ బ్యానర్ నిర్మాత విఆర్ కృష్ణ మండపాటి తెలిపారు.. ఈ సినిమాను కథ నచ్చి కొనుకున్నానని, ఒక మంచి సినిమాకు ఎపుడూ తెలుగు ప్రేక్షకులు బ్రహ్మరథం పడతారని, తెలుగులో విడుదల చేసే అవకాశం తనకు లభించిందన్నారు. త్వరలో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహిస్తామన్నారు. మా బ్యానర్ ద్వారా త్వరలో మరిన్ని మంచి చిత్రాలను రిలీజ్ చేయబోతు న్నామని తెలిపారు. కాగా ఈసినిమాకు సపోర్ట్ చేస్తున్న పాన్‌ఇండియా స్టార్ ప్రభాస్‌కు యూనిట్ ధన్యవాదాలు తెలిపింది.. ఎ .హర్ష దర్శకత్వం వహించిన ఈచిత్రం కన్నడలో గత ఏడాది డిసెంబర్‌లో విడుదలై సంచలన విజయం సాధించిన సంగతి తెలిసిందే.. శివన్న, ఘనవి లక్ష్మణ్, ఆదితి సాగర్, శ్వేత చంగప్ప, ఉమాశ్రీ తదితరులు నటించారు. ఫిబ్రవరి 9న తెలుగులో విడుదల కానుంది.



**ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నుంచి వస్తున్న మరో ఆసక్తికరమైన చిత్రం బుట్టబొమ్మ. ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ భాగస్వామ్యంతో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించింది. ఈ ఫీల్‌గుడ్ రూరల్ డ్రామాకి సూర్యదేవర నాగవంశీ , సాయిసౌజన్య నిర్మాతలు. అనిఖా సురేంద్రన్, సూర్యవశిష్ఠ, అర్జున్ దాస్ ప్రధానపాత్రలు పోషిస్తున్నారు. ఈచిత్రంలో శౌరి చంద్రశేఖర్ రమేష్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈనెల 4న ఈచిత్రం విడుదల కానుంది.. తాజాగా నటుడు సూర్య వశిష్ఠ మీడియాతో మాట్లాడారు.**



## ఇది ..నాన్న చివరి కోరిక..

**సినిమాలపై ఆసక్తి ఎలా కలిగింది?**

అది నాన్నగారి నుంచే వచ్చింది. ఆయన పరిశ్రమలో ఎంతో మంచి పేరుపొందారు.. నన్ను ఒక మంచి నటుడిగా చూడాలను కున్నారు. నాకు కూడ చిన్నపుటి నుంచి సినిమాలపై ఆసక్తి ఉంది. నటన నాకు చాలా ఇష్టం. ప్రస్తుం మా నాన్నగారి కలను నిజం చేస్తుండటం సంతోషంగా ఉంది.

**మీ కుటుంబం గురించి చెప్పండి?**

నాన్నగారు 30 ఏళ్లుగా సినీపరిశ్రమలో ఉన్నారు. ఆయనను అందరూసత్యంగారు అని పిలుస్తారు. రాఘవేంద్రరావుగారు,. రాజమౌళిగారు, త్రివిక్రమ్‌గారి వద్ద కోడైరెక్టర్‌గా పనిచేశారు. నాక్కూడా సినిమాలంటేే ఇష్టం.. అమెరికాలో చదువు పూర్తిచేసి కొంత కాలం ఉద్యోగం చేశాక,.. ఇక్కడికి వచ్చి సినిమా ప్రయత్నాలు మొదలుపెట్టాను. ఒకసారి నాన్నగారు కప్పేల సినిమాను చూపించి ఇందులో ఆటోడ్రైవర్ పాత్ర నీకు సరిగ్గా సరిపోతుంది.అని అన్నారు. ఆ తర్వాత ఆ మూవీ రీమేక్ రైట్స్ సితారవారు తీసుకోవటంతో మా వాళ్లు తీసుకున్నారు అంటూ ఎంతో సంతోషించనాడు. అయితే కోవిడ్‌తో నాన్నగారు మరణం ఒక ఏడాది పాటు అసలు బయటకు రావలేదు. ఆ తర్వాత ఒకసారి త్రివిక్రమ్‌గారిని కలిస్తే ఆయన సూచన మేరకు సితారలో ఆడిషన్ ఇచ్చాను. లా బుట్టబొమ్మ చిత్రానికి ఎంపికయ్యాను. మా నాన్నగారి చివరి కోరిక నేరవేరేలా చేసిన త్రివిక్రమ్ గారికి, సితార వారికి జీవితాంతం రుణపడి ఉంటాను.

**అనిఖా, అర్జున్ దాస్‌తో కలిసి పనిచేయటం ఎలా ఉంది?**

వారితో కలిసి పనిచేయటం సెట్‌సలో ఎంతో సరదాగా ఉండేది. అనిఖా మంచి మనసున్న అమ్మాయి. తనకు తెలుగు రాకపోవటంతో కొన్నికొన్ని సంభాషణల్లో సాయంచేసేవాడిని.. అర్జున్‌దాస్ అప్పటికే స్టార్. ఆయన తన గొంతుతో ఎందరో అభిమానులను సొంతం చేసుకున్నారు. షూటింగ్ సమయంలో ఆయన నాకు ఎన్నో విలువైన సలహాలిచ్చారు.

**ఈసినిమా విషయంలో ఎలాంటి ప్రశంసలు దక్కాయి?**

సినిమా మొదలు కావటానికి ముందు ఇది మీ మొదటి సినిమా అని ప్రేక్షకులకు అన్పించకుండా ఉండేలా నటించాలని దర్శకుడు రమేష్‌గారు అన్నారు. ఆయన మాటలను దృష్టిలోపెట్టుకుని కష్టపడ్డాను. ఇటీవల మా దర్శక,నిర్మాతలు సినిమా చూసి నా నటనను మెచ్చుకోవటంతో చాలా ఆనందం కల్గింది.


**తదుపరి చిత్రాలు?**

నాకను సహజత్వానికి దగ్గరగా ఉండే సినిమాలు అంటే ఇష్టం.. అలాంటి సినిమాల్లోనే ఎక్కువగా నటించాలని అనుకుంటున్నాను. బుట్టబొమ్మ టీజర్ విడుదలయ్యాక పలువురు నూతన దర్శకులు నన్ను సంప్రదిచంఆరు. మరికొన్ని కథలు విని, బుట్టబొమ్మ విడుదల తర్వాత నిర్ణయం తీసుకోవాలని అనుకుంటున్నాను.

## 'సక్సెస్ కొట్టేశామనే ఫీలింగ్'



టాలెంటెడ్ నటుడు సుహాస్ హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'రైటర్ పద్మభూషణ్'... నూతన దర్శకుడు షణ్ముఖప్రశాంత్ దర్శకత్వం వహించారు. టీనా శిల్పరాజ్ హీరోయిన్‌గా నటించింది. ఛాయ్‌బిస్కట్ ఫిల్మ్స్, లహరి ఫిల్మ్స్ బ్యానర్‌పై అనురాగ్ రెడ్డి , శరత్ చంద్ర,, చంద్రు మనోహర్ నిర్మింస్తున్నారు.. జి,మనోహర్ సమర్పిస్తున్నారు. ఈచిత్రం ఈనెల 3న విడుదల కానుంది.. ఈనేపథ్యంలో యూనిట్ ఫ్యామిలీ స్క్రీనింగ్స్ సక్సెస్ మీట్ నిర్వహించింది. సుహాస్ మాట్లాడుతూ, ప్రీమి యర్స్‌కు అద్భుత స్పందన వచ్చిందన్నారు. చాలా ఆనందంగా ఉందన్నారు. శరత్ మాట్లాడుతూ, ఈ ఈవెంట్‌కు ఫ్యామిలీ స్క్రీనింగ్ సక్సెస్‌మీట్ అనే పెరు పెట్టామన్నారు. సినిమా విడుదల ఉందని కానీ మాకు ఒత్తిడి లేదన్నారు. మేం సక్సెస్ కొట్టేసినట్టు ఫీలవు తున్నామని తెలిపారు. 6 రోజులుగా వివిధ ప్రాంతాలకు టీం పర్యటించిందన్నారు. మంచి స్పందన వచ్చిందన్నారు,షణ్ముఖ ప్రశాంత్, టీనా శిల్పరాజ్, గౌరి, చంద్రు మనోహర్, కళ్యాణ్ నాయక్ తదితరులు మాట్లాడారు.




## 'శశివదనే' టైటిల్ సాంగ్

రక్షిత్ అట్లూరి హీరోగా, కోమలి ప్రసాద్ హీరోయిన్‌గా రూపొందుతున్న చిత్రం శశివనే. గౌరీ నాయుడు సమర్పణలో ఎస్‌విఎస్ కన్‌స్ట్రక్షన్స్ ప్రై.లి. ఎజి ఫిల్మ్ కంపెనీ పతాకాపలై సాయి మోహన్ ఉబ్బన దర్శకత్వంలో అహితేజ బెల్లంకొండ నిర్మిస్తున్నారు. శరవణ వాసుదేవన్ సంగీతం అందిం చారు.



త్వరలో సినిమా విడుదల కానుంది..తాజాగా పవర్‌ఫుల్ డైరెక్టర్ హరీశ్‌శంకర్ టైటిల్ సాంగ్‌ను విడుదల చేశారు. హరిచరణ్,చిన్మయి శ్రీపాద పాడారు. టైటిల్ సాంగ్ విడుదల చేసిన అనంతరం హరీశ్ శంకర్ మీడియాతో మాట్లాడారు.. టైటిల్ చాలా బాగుందన్నారు. మంచి సంగీతం అందించాం న్నారు. టీంకు ఆల్‌ది బెస్ట్ అని తెలిపారు. విజువల్స్, సాహిత్యం బాగున్నాయని తెలిపారు. ప్రేక్షకులు ఈచిత్రాన్ని తప్పకుండా ఆదరించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. కార్యక్రమంలోరక్షిత్ అట్లూరి, కోమలీ ప్రసాద్, దర్శకుడు సాయి మోహన్ ఉబ్బన, శరవణ వాసుదేవన్ తదితరులు మాట్లాడారు.

## మంచి పేరుతెచ్చుకోవాలని ఉంది: క్రిష్ సిద్ధిపల్లి




ఎనిమిదేళ్లుగా ఇండస్ట్రీలో డిఫరెంట్ సెగ్మెంట్స్‌లో వర్క్‌చేస్తూ ఆర్జీవీ వద్ద దర్శ కత్వంలో మెలకువలు నేర్చుకుని అడివి శేష్ హీరోగా నటించిన క్షణం సినిమాకు అసిస్టెంట్ డైరెక్టర్‌గా , గూఢచారి, టైగర్ నాగేశ్వరరావు వంటి సినిమాలకు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా, నేను లేని నా ప్రేమకథ సినిమాల్లో లీడ్ రోల్స్‌లో నటించి గుర్తింపు పొందారు క్రిష్ సిద్ధిపల్లి..ఈ నెల 3న క్రిష్ సిద్ధిపల్లి బర్త్‌డే సందర్భంగా మీడియాతో మాట్లాడారు. ఆ విశేషాలు ఆయన మాటల్లోనే.. చదువు అనం తరం సినిమా పై ఆసక్తితో ప్యాషన్ తో ఇండస్ట్రీకి రావటం జరిగింది.. అయితే ఎటువంటి ఆఫర్స్ రాకపోవటంతో 8 ఏళ్ల నుంచి ఇండస్ట్రీలో డిఫ రెంట్ సెగ్మెంట్స్‌లో వర్క్‌చేశాను.. డైరెక్టర్ వి. సముద్ర గారి వద్ద, రామ్‌గోపాల్‌వర్మ గారి వద్ద ఐస్‌క్రీమ్ మూవీకి దర్శకత్వశాఖలో వర్క్‌చేశాను. 2014లో అడివి శేష్ చేసిన క్షణం చిత్రానికి అసిస్టెంట్ డైరెక్టర్‌గా వర్క్‌చే శాను. నా కెరీర్ ముందుకు వెళ్తున్న నాకు పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీలో కూడ కొన్ని సినిమాలకు ఎగ్జిక్యూ టివ్ ప్రొడ్యూసర్‌గా, ఆతర్వాత అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్‌లో టైగర్ నాగేశ్వర రావు..కు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా చేశాను. ఇంత చేస్తున్నా హ్యాపీగా ఉన్నా నటన మీద ఉన్న ప్యాషన్ మాత్రం అలాగే ఉండేది.. నటనలో నా తొలి ప్రయత్నంగా 2021 అక్టోబర్‌లో నేనొక ప్రాజెక్టు చేశాను. అది నేను లేని నా ప్రేమకథ, సెకండ్ ప్రాజెక్టుగా రమ్య, రాబర్ట్, రహీం సినిమాలో బ్లయిండ్ పాత్ర చేస్తున్నారు. ఆ తర్వాత ఎంగేజ్మెంట్ అనే మూవీ నాలుగు భాషల్లో జరుగుతోంది..ఈనెలలోనే స్టార్ట్ కానుంది. ఈ మూడు ప్రాజెక్టుల గురించి నా బర్త్‌డే రోజున తెలియజేయటం ఆనందంగా ఉంది.. ఇవి కాకుండా లవ్ ఇన్ 65లో విఎన్ ఆదిత్య గారి డైరెక్షన్‌లో యంగ్ రాజేంద్రప్రసాద్ గారి రోల్ చేశాను.. ఆహాకీ లావణ్య త్రిపాఠి గారి ఫ్రెండ్ రోల్ చేస్తున్నారు. ఇవి కాకుండా కొత్త ప్రాజెక్టులు చర్చల దశలో ఉన్నాయి. ఎలాగైన ఈఏడాది మంచి ప్రాజెక్టులతో ప్రేక్షకుల ఆశీర్వాదాలతో మంచి పేరు తెచ్చుకోవాలని ఉంది.

## ప్రముఖ దర్శకుడు సాగర్ కన్నుమూత



టాలీవుడ్ ప్రముఖ దర్శకుడు సాగర్(73) కన్నుమూశారు. చెన్నైలోని ఆయన నివాసంలో తుదిశ్వాస విడిచారు. ఆయన కెరీర్‌లో దాదాపు 40కి పైగా చిత్రాలకు దర్శకత్వ వహించారు. తెలుగు ఫిలిం అసోసియేషన్‌కు అధ్యక్షునిగా మూడు పర్యాయాలు ఎన్నికయ్యారు. ఆయన పూర్తి పేరు విద్యాసాగర్. ఎన్నో విజయవంతమైన చిత్రాలను తెరకెక్కించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గుంటూరుజిల్లా నిడుమోలులో 1952 మార్చి1న సాగర్ జన్మించారు. ఆయన తండ్రి నాగిరెడ్డి ఊరికి మునసుబుగా పనిచేశారు.. ఎస్ఎస్ఎల్‌సి వరకు చదువుకున్న ఆయన ఎడిటింగ్‌లో ఆసక్తితో ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చారు. రాకాసి లోయ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అయ్యారు. సూవర్ట్‌పురం దొంగలు చిత్రం బాక్సాఫీసువద్ద సూపర్‌హిట్ అందుకుంది.. మంచి దర్శకుడిగా గుర్తింపు తెచ్చింది.. 1997లో ఓసి నా మరదాల, 1999లో 'రామసక్కనోడు' తీశారు. 1995లో 'అమ్మదొంగ' సినిమా తీసి సూపర్‌హిట్ అందుకున్నారు. 2002లో అన్వేషణ అందరినీ నచ్చింది.. అదే ఏడాది లో యాక్షన్ నంబర్1, ఖైదీ బ్రదర్స్ సినిమాలు తీశారు.. ఇండస్ట్రీలో మంచి దర్శకుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సాగర్ మృతిపట్ల పలువురు సినీ ప్రముఖులు సంతా పం ప్రకటించారు. తెలుగు ఇండస్ట్రీలో టాప్ డైరెక్టర్లు అయిన శ్రీను వైట్ల, వివి వినాయక్, రవికుమార్ చౌదరి, వీరంతా సాగర్ శిష్యులే.

## మొబైల్ కాన్సెప్ట్‌తో 'మాయా పేటిక'



విరాజ్ అశ్విన్, పాయల్ రాజ్‌పుత్, సిమ్రత్ కౌర్, రజత్ రాఘవ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం మాయా పేటిక.. రమేష్ రాపర్తి దర్శకత్వంలో జస్ట్ ఆర్డినరీ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఎల్ ఎల్‌పి బ్యానర్‌పై మాగుంట శరత్‌చంద్రరెడ్డి, తారక్‌నాథ్ బొమ్మిరెడ్డి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. విడు దలకు రెడీ అవుతోంది.. ఈసినిమా నుంచి తాజాగా షన్న..షన్న అనే లిరికల్ సాంగ్‌ను హైదరాబాద్‌లో విడుదల చేశారు. బషీర్‌బాగ్ లోని సెయింట్ జోసఫ్ కళాశాలలో యూనిట్ విడుదల చేసింది.. కాలేజీ విద్యార్థుల సమక్షంలో ఈ లవ్‌సాంగ్‌ను విడుదల చేశారు. విద్యార్థుల నుంచి మంచి స్పందన వచ్చింది. గుణ బాలసుబ్రహ్మణ్యన్ సంగీతం అందించారు. హీరో విరాజ్‌అశ్విన్ మాటా డుతూ, ప్రేక్షకుల నుంచి మరోసారి ప్రేమను ఎదురుచూస్తున్నానని అన్నారు. ప్రస్తుతం మన జీవితం మన చేతుల్లో కాకుండా ఎక్కు వగా సెల్‌ఫోన్‌లోనే ఉంటుందన్నారు. అలాం టి మొబైల్ కాన్సెప్ట్‌తో సినిమా ఉంటుందన్నారు. ఎంతో ఇష్టపడి చేసిన పాత్ర ఇది అన్నారు. దర్శకుడు రమేష్ రాపర్తి మాట్లాడుతూ, స్క్రిప్ట సరికొత్తగా ఉంటుందన్నారు. మంచి విజువల్స్, సాంగ్స్ మంచి కామెడీ ఉంటుందన్నారు. నిర్మాతలు మాట్లాడుతూ, రొటీన్‌కుభిన్నంగా సినిమా తీయాలని ఈచిత్రాన్ని తీసినట్టు తెలిపారు. సెల్‌ఫోన్ బేస్‌తో తీశామన్నారు. త్వరలోనే రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తామన్నారు.

**హీరో సందీప్ కిషన్ గతంలో చూడని విధంగా యాక్షన్ ప్యాక్డ్ పాత్రలో కన్పించనున్న ప్రతిష్టాత్మక చిత్రం మైఖేల్.. సందీప్ కిషన్ తొలిపాన్‌ఇండియా చిత్రమిది. మైఖేల్‌కి రంజిత్ జయకోడి దర్శకత్వం వహిస్తున్నారు. విజయ్ సేతుపతి, వరలక్ష్మీశరత్‌కుమార్, దివ్యాంశ కౌశిక్, వరుణ్ సందేశ్, గౌతమ్ మీన్, కీలకపాత్రలు చేస్తున్నారు.. కరణ్‌సి. ప్రొడక్షన్స్ ఎల్ఎల్‌పి , శ్రీవెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పి కలిసి ఈచిత్రాన్ని భారీగా నిర్మిస్తున్నారు. భరత్ చౌదరి, పుస్కూర్ రామ్మోహన్‌రావు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈచిత్రానికి నారాయణదాస్ నారంగ్ సమర్పకులు. ఈనెల 3న ఈచిత్రం విడుదలకానుంది. ఈనేపథ్యంలో హీరో సందీప్ కిషన్ మీడియాతో మాట్లాడారు.**

## వాటర్ తప్పితే ఏమీ తీసుకోలేదు.



**మైఖేల్‌తో పాన్‌ఇండియాకి వెళ్తున్నారు .కదా.. ఈ ఫీలింగ్ ఎలా ఉంది?**

మైఖేల్ కథకి, విజువల్ నెరేటివ్‌కి సినిమాకు పాన్‌ఇండియా కెపాసిటీ ఉంది.. విజువల్‌గా చాలా ఎక్సయిటింగ్‌గా ఉంది.. యాక్షన్ చాలా ఫ్రెష్‌గా ఉంది.. యాక్షన్ చాలా రియలిస్టిక్ వైబ్‌తో ఉంటుంది.. సినిమా అద్భుతంగా వచ్చింది.

**మీ పాత్రవైల్డ్ గా ఉంటుందా?**

మైఖేల్ చాలా వైల్డ్ గ్యాంగ్‌స్టర్ కాకపోయినా మైఖేల్ అనేన్ పాత్ర చాలా ఎగ్రెసివ్.. చాలా నెమ్మది అదే సమయంలో రైజ్ అయినపుడు మాత్రం చాలా ఎగ్రెసివ్..

**ఈచిత్రంలో నిజ జీవితానికి సంబంధించిన సంఘటనలు కన్పిస్తాయా?**

ఇందులో జరిగిన చాలా సంఘనలు నాకైతే జరగలేదు.. నిజంగా ఇలా జరిగితే ఎలా ఉంటుందని ఊహించి చేశాను. మైఖేల్‌కి ఫ్రెండ్స్ ఉండరు.. ఎవరితో మాట్లాడడు.. తను చేసే పనులన్నీ చాలా ఎక్సయిటింగ్‌గా ఉంటాయి.. ఇలాంటి పాత్రలు ఎపుడూ చేయలేదు..

**ఈ ప్రాజెక్టు డిజైన్ ఐడియా ఎవరిది?**

ఈ ప్రాజెక్టు చేయాలనే అలోచన నాదే.. ఇందుకు సరిపడా డైరెక్టర్‌ని ఎంచుకోవటంతోసంగం పని పూర్తయింది.. భరత్‌చౌదరి, మోహన్‌రావుగారి లాంటి నిర్మాతలు తోడవ్వటంతో ఇక మా దృష్టి అంతా ప్రోడక్ట్‌ను సరిగా డెలివరీ చేయటంపైనే పెట్టాం.. ఈ సినిమా చేయటంమే మా సక్సెస్.. నేను చేయాలనుకుని చేయలేనిది ఏమిటని ఆలోచించినపుడు మైఖేల్ ఐడియా వచ్చింది.. రంజిత్ తీసిన ఒక సినిమాచూశాను. నా ఆలోచన ఆయనకి చెప్పి నెల రోజుల తర్వాత మైఖేల్ కథ చెప్పారు..

**ఈచిత్రం కోసం చాలా కష్టపడ్డారని, 18 రోజులు ఏం తీసుకోలేదని విన్నాం?**

ఈ కథలో మైఖేల్ పాత్రను కొట్టి అయిదు రోజుల పాటు తిండితిప్పలు లేకుండా ఎక్కడో పారేసుంటారు. ఆ సీన్ చేస్తున్నపుడు నిజంగానే వాటర్ తప్పితే ఏమీ తీసుకోలేదు.. దాదాపు 18 రోజుల పాటు ఆ డైట్‌లో ఉన్నాను.. ఒక దశలో కుడి కాలు పనిచేయటం మానేసింది.. అపుడు ఒక ఫైట్ షూట్ చేశాం.. పొరపాటున కాలు రింగ్‌గా లాండ్ కావటంతో ఇంక ప్యాకప్ చెప్పాం. దీంతోపాటు షూటింగ్ కూడ చాలా డార్క్ ఏరియాల్లో చేశాం.. గాజు పెంకులు గుచ్చుకునేవి.. చాలా రోజుల తర్వాత నాతో చాలా పనిచేయించుకున్న సినిమా ఇది.. చాలా సంతృప్తికరంగా ఉంది.

**కొత్త ప్రాజెక్టుల గురించి ?**

భైరవకోన, బడ్డీ, కెప్టెన్ మిల్లర్ సినిమాలు చేస్తున్నా... ఈమూడు భిన్నమైన సినిమాలు. దీంతోపాటు ఫ్యామిలీ మ్యాన్ 3 ఉంది.. అలాగే త్వరలో మరో ఎక్సయిటింగ్ ప్రాజెక్టు అనౌన్స్ రానుంది.

# మహిళల్లో థైరాయిడ్ సమస్య



**మహిళల్ని ఇబ్బంది పెట్టే ఆరోగ్య సమస్యల్లో థైరాయిడ్ ఒకటి. పిరియడ్స్ రెగ్యులర్‌గా రాకపోవడం, బరువు పెరగడం, ఇతర అనారోగ్యాలు.. ఇలా ఒక్కటేమిటి థైరాయిడ్‌తో వచ్చే ఆరోగ్య సమస్యలు అనేకం.అసలీ థైరాయిడ్ ఎందుకొస్తుంది. దీన్ని అదుపులో ఉంచుకోవడం ఎలా? వంటి విషయాలు తెలుసుకుందాం...**

**గుర్తించడం సులువే... !** కొన్ని శారీరక లక్షణాలు ద్వారా థైరాయిడ్‌ను గుర్తించవచ్చంటున్నారు నిపుణులు. ఆకలి లేకపోవడం, బరువు పెరగడం, త్వరగా అలసిపోవడం, మలబద్ధకం, నెలసరి క్రమ తప్పడం, జుట్టు విపరీతంగా రాలడం, చర్మం పొడిగా మారడం, చలికి తట్టుకోలేకసపోవడం.. వంటివి కనిపిస్తే దానిని 'హైపో థైరాయిడిజం'గా భావించాలి. సరిగా తింటున్నా విపరీతంగా బరువు తగ్గడం, నిద్ర పట్టకపోవడం, చేతులు వణకడం, మానసిక ఒత్తిడి, చల్లగా ఉన్న వేళల్లోనూ వేడిగా అనిపించడం, ఎక్కువగా చెమటలు పట్టడం, నెలసరి క్రమం తప్పడం ఎక్కువసార్లు మలవిసర్జనకు వెళ్లాల్సి రావడం. వంటి లక్షణాలు కనిపిస్తే దానిని 'హైపర్ థైరాయిడిజం'గా పరిగణించాలి.



**అసలెందుకు వస్తుంది....** థైరాయిడ్ రావడానికి శరీరంలోని హార్మోన్ స్థాయుల్లో తేడాలే కారణమంటున్నారు నిపుణులు. టి3, టి4, టిఎస్‌హెచ్ అనే హార్మోన్ల ఉత్పత్తిలో తేడాల వల్ల థైరాయిడ్ గ్రంథి వేగంగా లేక నెమ్మదిగా పని చేస్తుంది. హార్మోన్లు ఎక్కువగా విడుదలైతే థైరాయిడ్ గ్రంథి వేగంగా పనిచేస్తుంది. దాన్ని 'హైపర్ థైరాయిడిజం' అంటారు. అదే తక్కువగా విడుదలైతే థైరాయిడ్ గ్రంథి పనితీరు తగ్గిపోతుంది. దీన్ని 'హైపో థైరాయిడిజం' అని పిలుస్తారు. పేరుకు తగ్గట్టే హైపర్ థైరాయిడిజంలో శరీరంలోని అవయవాలు వేగంగా పనిచేస్తాయి. గుండె కొట్టుకునే వేగం కూడా ఎక్కువగానే ఉంటుంది. దీంతో క్యాలరీలు త్వరగా కరిగిపోయి సన్నగా అవుతూ ఉంటారు. హైపో థైరాయిడిజంలో అవయవాలు నెమ్మదిగా పనిచేయడం వల్ల క్యాలరీలు అంత త్వరగా కరగవు. అందుకే శరీరంలో కొవ్వు పేరుకుపోతుంది. హైపో థైరాయిడిజంలో గుండె కొట్టుకునే వేగం కూడా తక్కువగా ఉంటుంది.

**ఏం చేయాలి? ........** థైరాయిడ్‌ను అదుపులో ఉంచుకోవడానికి.. కనీసం ఆరు నెలలకోసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలి. డాక్టర్లు సూచించిన ప్రకారం మందులు వాడాలి. అలాగే ఆరోగ్యకరమైన ఆహార నియమాలను పాటించడమూ ముఖ్యమే. హైపో థైరాయిడిజం ఉన్నవారు బరువు అదుపులో ఉంచుకోవడం తప్పనిసరి. ఇందుకోసం చక్కటి పోషకాహారం తీసుకోవడంతో పాటు వాకింగ్, యోగా లాంటివి చేయాలి.



**ఎలాంటి ఆహారం మంచిది?** థైరాయిడ్ ఉన్న వాళ్లు క్యాబేజీ, క్యాలీ ఫ్లవర్, బ్రకలీ, సోయా, చిక్కుళ్లు.. వంటి పదార్థాలకు దూరంగా ఉండాలి. అయొడిన్, జింక్, ఇనుము, కాపర్, ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు.. ఎక్కువగా ఉన్న ఆహారాన్ని తీసుకోవాలి. ఇవి ఆకుకూరలు, చేపలు, పుట్టగొడుగుల్లో ఎక్కువగా ఉంటాయి. రోజుకు 150మి.గ్రాముల అయొడిన్‌ను తప్పనిసరిగా తీసుకోవాలి. గర్భిణులు, పాలిచ్చే తల్లులు.. సుమారు 200 మి.గ్రాలు తీసుకోవడం మంచిది. ❑

# ఆర్థికమంత్రి నిర్మలమ్మ రికార్డులివీ ..



**ఆదాయ, వ్యయాల్ని లెక్క కడుతూ ఇంటికి ఒక ఆర్థిక ప్రణాళికను ఎలా రూపొందించుకుంటామో.. దేశ ఆర్థిక ప్రగతిలో బడ్జెట్ పాత్ర అంతే కీలకం! 130 కోట్ల మంది భారతీయుల భవిష్యత్తును నిర్దేశించే ఈ కేంద్ర పద్దును ఐదోసారి పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్. తద్వారా ఎక్కువసార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన మహిళా మంత్రిగా అరుదైన ఘనత సాధించనున్నారు. అయితే ఇదనే కాదు. గత నాలుగేళ్లుగా బడ్జెట్ ప్రవేశపెడుతూ వస్తోన్న నిర్మలమ్మ.. పద్దు విషయంలో పలు కొత్త సంప్రదాయాలకు తెరతీశారు. మరికొన్ని రికార్డులూ తన పేరిట లిఖించుకున్నారు. ఆ విశేషాలేంటో తెలుసుకుందాం..**

**డిజటల్ బడ్జెట్.....** బ్రిటిష్ కాలం నుంచి ప్రవేశపెడుతూ వస్తోన్న కేంద్ర బడ్జెట్ ప్రతుల్ని.. 2018 దాకా లెదర్ సూట్‌కేస్‌లోనే పార్లమెంట్‌కు తీసుకొచ్చేవారు. కానీ 2019 నుంచి నిర్మలమ్మ ఈ సంప్రదాయానికి చెక్ పెట్టరు. ఆర్థికమంత్రిగా ఆ ఏడాది తొలి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆమె.. వాటి తాలూకు ప్రతుల్ని 'బాహీ ఖాతా'గా పిలిచే ఎరుపు రంగు క్లాత్ బ్యాగ్‌లో తీసుకొచ్చారు. దీనిపై జాతీయ చిహ్నం కూడా అమర్చారు. తద్వారా భారతీయ సంస్కృతికి తెర తీశారామె. 'ఇకపైనా బ్రిటిష్ సంస్కృతికి చరమగీతం పాడి. భారతీయ సంప్రదాయానికి తెరతీద్దాం.. పైగా బాహీ ఖాతా ద్వారా బడ్జెట్ పత్రుల్ని మోసుకురావడం కూడా చాలా సులువు..' అంటూ రెండేల్లపాటు ఇదే సంప్రదాయాన్ని కొనసాగించిన నిర్మలమ్మ.. 2021లో డిజిట్ బడ్జెట్ అనే కొత్త విధానాన్ని తీసుకొచ్చారు. అటు కరోనాను, ఇటు పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని. ఈ మార్పు చేశారామె. ఇందులో భాగంగానే ఓ యాప్‌ను కూడా లాంచ్ చేశారు. బడ్జెట్‌కు సంబంధించిన ప్రతి అంశాన్నీ సరళంగా, అందరికీ అర్థమయ్యేలా దీన్ని రూపొందించారు. ఆ ఏడాది నిర్వహించిన 'హల్వా వేడుక'లో యాప్ విడుదల చేశారు.

**అరుదుగా ఐదోసారి....** 2019లో ఆర్థికమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నిర్మలమ్మ. తద్వారా పూర్తిస్థాయి ఆర్థికమంత్రిగా పనిచేసిన తొలి మహిళగా చరిత్రకెక్కారు. ఇక అదే ఏడాది కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆమె.. ఈ ఘనత సాధించిన రెండో మహిళగా నిలిచారు. 1970-71లో ఇందిరా గాంధీ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన తొలి మహిళగా కీర్తి గడించారు. ఆ సమయంలో ఆమె తాత్కాలిక ఆర్థిక మంత్రిగా ఉన్నారు. అయితే ఈ ఏడాది ఐదోసారి బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు నిర్మలమ్మ.. ఎక్కువసార్లు పద్దును ప్రవేశపెట్టిన మహిళా మంత్రిగా అరుదైన రికార్డు తన పేరిట లిఖించుకున్నారు.

**సుదీర్ఘ ప్రసంగం..** ఎక్కువసార్లు పార్లమెంట్‌లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టడమే కాదు.. అత్యధిక సమయం బడ్జెట్ ప్రసంగం చేసిన రికార్డు కూడా నిర్మలమ్మ ఖాతాలోనే ఉంది. 2019-20 బడ్జెట్‌లో భాగంగా 137 నిమిషాల పాటు ఆమె చేసిన ప్రసంగం.. బడ్జెట్ చరిత్రలోనే సుదీర్ఘంగా నిలిచింది. అంతకుముందు 2003-04 బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన జస్వంత్‌సింగ్ 135 నిమిషాల పాటు మాట్లాడారు. అంతకుముందు 2003-04 బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన జస్వంత్ సింగ్ 135 నిమిషాల పాటు మాట్లాడారు. ఇక తన తొలి బడ్జెట్ ప్రసంగానికి సంబంధించిన రికార్డు ఆ మరుసటి ఏడాదే తిరగరాశారు. నిర్మలమ్మ. 2020-21లో 162 నిమిషాల పాటు ప్రసంగించారామె. అయితే ఒంట్లో నలతగా ఉండడంతో మరో రెండు పేజీలు మిగిలిఉండగానే ప్రసంగాన్ని ముగించారు. దీంతో బడ్జెట్ చరిత్రలో ఇదే ఇప్పటివరకు సుదీర్ఘ ప్రసంగంగా కొనసాగుతోంది. మరి ఈ సారి 86 నిమిషాల పాటు బడ్జెట్ ప్రసంగం వివిధ అంశాల్లో తన దైన ప్రత్యేకతను చాటుకున్నారు. మధ్యమధ్యలో స్ఫూర్తిదాయక కొటేషన్స్ చెబుతూ అందరి దృష్టినీ ఆకట్టుకుంటారు నిర్మలమ్మ. ఇక ఈసారీ అలాంటి ఓ సరదా సన్నివేశంతో అక్కడున్న వారి ముఖాల్లో నవ్వుల పువ్వులు పూయించారామె.

**మినీ బడ్జెట్ ఘనతా ఆమెదే !....** సాధారణంగా బడ్జెట్‌ను ఏడాదికి ఒకసారే ప్రవేశపెట్టడం తెలిసిందే! అయితే కరోనా కారణంగా 2021లో ఒకేసారి పెద్ద బడ్జెట్ కాకుండా.. నాలుగైదు చిన్న బడ్జెట్‌లను విడతల వారీగా ప్రవేశపెట్టారు నిర్మలమ్మ. ఆ సమయంలో ఛిన్నాభిన్నమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ఆర్థిక ప్యాకేజీల రూపంలో మినీ బడ్జెట్‌లను రూపొందించారు. ఇలా మినీ బడ్జెట్‌లను తొలిసారి ప్రవేశపెట్టిన ఘనత కూడా నిర్మలమ్మ ఖాతాలోనే చేరిపోవడం విశేషం. ఇక కరోనా అనంతరం గతేడాది, ఈ యేడాది ఎప్పటిలాగే పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు నిర్మలమ్మ. ❑

**చెలి చిట్కా**

ఇడ్లీలకి మినపప్పు రుబ్బుతున్నప్పుడు పావుకిలో పప్పుకి అరచెంచా మెంతులు వేసి రుబ్బితే ఇడ్లీలు మృదువుగా వస్తాయి.❑

# నలుగుతో కాంతిమంతం !

**పెళ్లి వేడుకల్లో, పండుగకి ఇంట్లో నలుగు పెట్టుకొని స్నానం చేయడం ఆనవాయితీ! క్లెన్సింగ్, స్క్రబింగ్‌లనే ఈ తరం అమ్మాయిలకు 'నలుగు' పాత కాలం పద్ధతిలా అనిపించొచ్చు. కాన దాని వల్ల లాభాలు తెలిస్తే మాత్రం ఆ మాట అనరిక!**

- బాదం, కొబ్బరి నూనెల్లో నచ్చింది తీసుకొని గోరు వెచ్చగా చేయాలి. దాన్ని ఒళ్లంతా పట్టించి, కింది నుంచి పైకి స్ట్రోక్ చేస్తున్నట్లుగా మర్దనా చేయాలి. ఆపై ముని వేళ్లతో వృత్తాకారంలో మరోసారి రుద్దితే చాలు. ఆపై సున్ని లేదా సెనగపిండి ఒళ్లంతా పట్టించి, కొద్దిగా తడిచేస్తూ 5-10 నిమిషాలు రుద్ది స్నానం చేసేయండి.



- ఈ నూనెల్లోని యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు చర్మానికి పోషణనిస్తాయి. గోరువెచ్చగా రాయడం వల్ల చర్మరంధ్రాలు తెరచుకుంటాయి. దీంతో వాటిల్లో పేరుకున్న దుమ్మూధూళి సున్నిపిండితో రుద్దినప్పుడు తేలిగ్గా బయటకు వచ్చేస్తాయి. నూనెతో మర్దన చర్మంపిహెచ్ స్థాయులను సమన్వయం, శరీరమంతటికీ రక్త ప్రసరణ బాగా జరిగేలా చేస్తుంది. దీంతో అలసటా తగ్గుతుంది. మేనుకీ సహజ మెరుపు! నూనెలు తేమను లాక్ చేస్తాయి. కాబట్టి, ముడతలు వంటి వృద్ధాప్య ఛాయలూ దరి చేరవు.
- సున్నిపిండిని తులసి, పసుపు, వేప, బియ్యప్పిండి, నారింజ తొక్కల పొడి.. లాంటివెన్నో కలిపి చేస్తారు. ఇది స్క్రబ్‌లా పనిచేసి, మృత కణాలను తొలగించడమే కాదు.. పోషకాలనూ అందిస్తుంది. మొటిమలు, బ్లాక్‌హెడ్స్‌ను రానీయదు. నునుపుదనం తెస్తూనే చర్మ సమస్యలను దూరంచేస్తుంది. సున్ని పిండి లేకపోతే సెనగ పిండి వాడొచ్చు. సెనగపిండి ట్యాన్‌ను దూరం చేసి, చర్మాన్ని కాంతిమంతం చేస్తుంది. మచ్చలతోపాటు నూగు వెంట్రుకలనూ తొలగిస్తుంది.

❑

# మొండి పిల్లలు మారాం..

**మూడు నాలుగేళ్ల వచ్చేవరకూ పిల్లలు చేసే పనులన్నీ ముద్దుగానే అనిపిస్తాయి. ఆ తరువాత కూడా అలానే గారాబం చేస్తుంటే పేచీలు పెరిగిపోతుంటాయి. అడిగిందల్లా సాధించుకోవాలనే మొండితనం మితిమీరిపోతుంది. మరేం చేయాలంటే...**

- పిల్లలకు కాస్త ఊహతెలిసే సమయంలో ప్రతిదీ కొత్తగా కనిపిస్తుంది. అన్నీ తెలుసుకోవాలనీ, సొంతం చేసుకోవాలనీ అత్యుత్సాహం ప్రదర్శిస్తుంటారు. అందులోని అవసరాన్ని గుర్తించండి. జ్ఞానాన్ని పెంపొందించే విషయాలూ, వస్తువులైతే స్థోమతకు తగ్గట్లు కొనివ్వండి. లేదంటే నో చెప్పడానికి వెనుకాడొద్దు. ఎందుకంటే ఇదే వారిని జాగ్రత్తగా మలుచుకోవాల్సిన సమయం మరి.



- కొందరు తాము అడిగింది సాధించుకునే వరకూ మొండిగా ప్రవర్తిస్తుంటారు. అలగడం, ఏడవడం, అన్నం తినక పోవడం చేస్తుంటారు. ఇలాంటప్పుడు భయపడి తెచ్చి ఇచ్చేయొద్దు. పట్టూ విడుపులు అర్థమయ్యేలా తెలియజేయాల్సిన సందర్భం ఇది. అందుకే వారు అడిగినదానికి ప్రత్యామ్నాయంగా మూడు ఆప్షన్స్ ఇవ్వండి. వాటిని ఎంచుకోమని చెప్పండి. కాదంటే.. ఎలా నష్టపోతారో వివరంగా చెబితే సరి. మొండి పట్టుదల సడలుతుంది.
- పెద్దలుగా వారి మంచి చెడులు మీకు తెలియొచ్చు అంత మాత్రాన వారి ఇష్టాయిష్టాలు తెలుసుకోకుండా మీ అభిప్రాయాల్ని రుద్దాలని ప్రయత్నించొద్దు. ఒక్కోసారి తన మాటకే విలువిస్తూ ఆ విషయాన్నీ వారికి అర్థమయ్యేలా చెప్పండి అర్థం చేసుకోగలుగుతారు. లేదంటే, తన స్నేహితుల తల్లిదండ్రులతో పోల్చుకుని బాధ పడటం, మిమ్మల్ని లెక్క చేయకుండా మొండిగా వ్యవహరించడం వంటివి చేసే ప్రమాదం ఉంది.
- ఎదిగే పిల్లలకు తల్లి దండ్రులు చిన్న చిన్న పనులు అప్పగిస్తుం టారు. అలా చెయ్.. ఇలా చెయ్ అర్డర్లు వేస్తుంటారు. మీ పాప ఆడుకుంటున్న బొమ్మలు చెల్లాచెదురుగా పడి ఉన్నాయను కోండి. 'అవన్నీ సర్దిపెట్టు.' అని గదిమితే వారికది కష్టంగా అనిపించ వచ్చు. బొమ్మలు ఇవ్వాలన్నా, ఇతరత్రా వస్తువులు తీయా లన్నా.. ముందే వాటిని తీసిన చోటే సర్దిపెడ తాను అంటేనే ఇస్తా అని చెప్పండి. సరే అని.. ఆ నపని చేయకపోతే మరోసారి ఇవ్వొద్దు. అప్పుడు మాట తప్పడం ఎంత తప్పో, మొండిగా ఉంటే ఎంత నష్టమో వారికి అర్థమవుతుంది.

❑

బాగా పండిన పీచ్ ఒకటి, ఒక కోడి గుడ్డు తెల్లసొన తీసుకోవాలి. చెక్కు తీసి పీచ్ గుజ్జును, తెల్లసొనను బ్లెండ్ చేసి ముఖానికి రాసి, అరగంట తర్వాత చన్నీటితో కడగాలి. దీనిని ముడతలు పడుతున్న చర్మానికి, జిడ్డు చర్మానికి వేయాలి. అరచేతికి గోరింటాకు పెట్టుకున్నా, గోళ్లకు రంగు వేసుకున్నా చేతులు



# గోళ్లకు ఆయిల్ మసాజ్

అందంగా ఆకర్షణీయంగా కనపడతాయి. గోళ్లు అందానికే కాకుండా మనవేళ్ళ చిగుళ్లను కాపాడతాయి కూడా. వీణగానీ, గిటార్ గానీ గోళ్లతో మీటితే ఉన్న సుస్వరంనక్కీలు పెట్టుకుని వాయిస్తే ఉండదు. ఇక గట్టి ముడులు విప్పాలంటే గోళ్లు ఉండటం తప్పనిసరి. గోళ్లు పెరిగి పైన ఉన్న భాగాన్ని నెడుతూ ఉంటుంది. ఇవి పెరగడానికి మూడు నుండి అయిదు నెలల వరకు పడుతుంది. వేసవి కాలంలో గోళ్ల పెరుగుదల ఎక్కువగా, శీతాకాలంలో తక్కువగా ఉంటుంది. గోళ్లకు రంగు వేయడం వల్ల గోళ్లు ఆరోగ్యవంతంగా ఉంటాయి. గోళ్ల రంగులో ఎసిటోన్ ఉంటుంది. దీనికి గోరునుపట్టి ఉండే గుణం ఉంటుంది.అందుకే గోరు చివర్లు విరిగిపోవడం కానీ, చిట్లిపోవడం కానీ ఉండదు. మనం తీసుకునే ఆహారంలో సరైన విటమిన్స్ లేకపోతే గోళ్లు పేలవంగా ఉంటాయి. విటిమిన్ ఇ కాప్స్యూల్స్ వాడటం మంచిది. అందువల్ల గోళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. దానికి తోడు ఆయిల్ మసాజ్ చేస్తే వేళ్లలో రక్తప్రసారం మెరుగవుతుంది. ❑

# తప్పులు వెతకొద్దు..

**తల్లీ కూతుళ్ల అనుబంధ చాలా అమూల్య మైంది. అమ్మకు ప్రతిరూపం కూతురు. ఆలోచనలు, అభిరుచులు.. ఇలా అన్నింటిని అమ్మను చూసి నేర్చుకుంటుంది చిన్నారి. అలాగే తల్లిలో ఓ స్నేహితురాలిని వెతుక్కుంటుంది. అయితే ఒక్కోసారి ఈ అనుబంధంలో పొరపచ్చాలు రావొచ్చు. వాటిని ఆదిలోనే తుంచకుంటే రానూ రానూ వారి మధ్య దూరం పెరగొచ్చు. అవేంటో చూద్దామా..**



**వయసుకు మించిన బాధ్యతలు :** సాధారణంగా చాలామంది తల్లులు కూతుళ్లకు చిన్నప్పటి నుంచే బాధ్యతలు అప్పజెబుతుంటారు. ఇది మంచి పద్ధతే కానీ.. రేపు అత్తారింటికి వెళ్లేదానివి కాబట్టి ఈ పనులన్నీ తప్పనిసరిగా నేర్చుకోవాలి' అంటూ పదే పదే అమ్మాయిలకు చెబుతుంటారు. ఇలా చేయడం వల్ల వారు తమ బాల్యాన్ని కోల్పోవడమే కాకుండా తల్లి మాటలకు బాధపడుతూ ఆమెకు దూరం కావొచ్చు కూడా.

**నమ్మకం లేకపోతే..** తల్లిదండ్రులకు కూతురు గౌరవం, మర్యాద ఇవ్వాలని ఎలా కోరుకుంటామో, అమ్మగా అమ్మాయి పట్ల ప్రేమతోపాటు నమ్మకాన్ని కలిగి ఉండాలి. మాతృమూర్తిగా, మహిళగా మీరు మీ కూతుర్ని నమ్మలేక పోతే ఆమె మనోస్థైర్యం దెబ్బతింటుంది. దాంతో ఆమె క్రమంగా మీకు దూరం కావొచ్చు. అమ్మాయికి ఏది సరైందో, ఏది తప్పో అనే విచక్షణను తెలియజేయడం తల్లిగా మీ బాధ్యత.

అంతే తప్ప ప్రతిసారి చిన్నారిని ఏదో ఒక విషయంలో తిడుతూ ఉంటే తను మానసికంగా మీకు దూరమవడం ఖాయం.

**వివక్ష వద్దు..** అమ్మాయి అబ్బాయి అంటూ వివక్ష చూపొద్దు. తేడా చూపడం వల్ల 'అమ్మనాన్నలకు నేను ఇష్టం లేదేమో'ననే సందేహం ఆ చిన్నారి మనసులో మొదలై మానుగా మారుతుంది. కాబట్టి ఆడ పిల్లైనా మగపిల్లాడైనా ఇద్దరిని సమానంగా చూడాలి.

**తప్పులు వెతకొద్దు :** కూతురు ఏదైనా చిన్న పొరపాటు చేస్తే దాన్ని భూతద్దంలో పెట్టి చూడకూడదు. అలాగే ఇతరులతో పోల్చొద్దు. మీరిలా చేయ డం వల్ల మీపై ఉండే అభిమానం కాస్త కోపంగా మారే ప్రమాదం ఉంది. ఇది ఈ మధ్య దూరాన్ని మరింత పెంచుతుంది. ❑

# ఐశ్వర్యం

**ఆధ్యాత్మికం**

భగవద్గీత హిందువులకు పరమ పవిత్ర గ్రంథం. ఈ గ్రంథాన్ని శ్రద్ధ, భక్తినిష్టతో చదివి మానవుడు తన కర్తవ్యాన్ని గుర్తించి, పరోపకార భావంతో, యుక్తా యుక్తవిచ క్షణ తో ప్రవర్తించి జీవితం సార్థకం చేసుకోవాలన్నదే గీతాహృదయం. గీత ముక్తి ప్రదాయక దివ్యగీత. భారతీయ తత్త్వవేతలేకాదు, ఇంగ్లీషువారైనా థామస్ కార్లైల్, ఎమర్సన్, వారెన్ హేస్టింగ్స్ మొదలైన మహామహులు కూడా గీతను ఏకంగా అనువాదం చేసి, ప్రసిద్ధి చెందారు. గీతలో ముఖ్యంగా ఈశ్వరరూపుడైన శ్రీకృష్ణబోధలు మనకు లభిస్తాయి. మానవుని మనసుకు అందని ఈశ్వరుణ్ణి భగవద్గీతలో నిర్వ చించిన తీరు మరే ఇతర పవిత్ర గ్రంథంలో కాని, వాఙ్మయంలో కాని కనపడదు. ఈశ్వ రుడు శ్రీకృష్ణుని అవతారంలో ఈ భూమ్మీదకి దిగి, తానెవరో మానవునికి అనేక విధాలుగా తెలియజేస్తాడు. నీ స్వప్నాలు సాకార మవుతాయి. అంతటితో నీ అన్వేషణ ఆగిపోతుందని చెపుతుంది భగవద్గీత. నీ ఆశకు, నీ ప్రశ్న లకు జవాబు ఈశ్వరుడొక్కడే. ఆయన్ని చేరుకుంటేగాని శాశ్వత సుఖంలేదు. నీ సంశయాలు తీరవు. వీట న్నింటిని దాటి, ఈశ్వరుణ్ణి ఎలా చేరుకో వాలో చెపుతాను విను అంటుంది విశ్వమత గ్రంథం భగవద్గీత. ఈశ్వరుణ్ణి చేరుకోవడానికి దారి చూపేవారున్నారు, చేయూత ఇచ్చి సాయం చేయగలిగే వారున్నారు. కాని వారు ఆయన్ని మాత్రం ఇవ్వలేరు. జ్ఞానులు తమకు అంతా తెలుసంటారు కాని వారు చెప్పింది కు అర్థం కాదు. భక్తుల విష యం కూడా అంతే. వారికి భక్తి ద్వారా లభించిన ఆత్మ తృప్తిని, ఆ మహానందాన్ని మనకు అందివ్వ లేరు. కనుకనే ఎవరికి వారు ఆ ఈశ్వరుని విశ్వసించి, శరణువేడి, సాధన ద్వారానే ఆయన అనుగ్రహం తోనే దర్శనం సాధిం చాలి. శాంతిని పొం దాలి. భగవాన్ గీతలో ఈశ్వరుణ్ణి గురించి అనేక నిర్వచనాలు చెప్పాడు. నిజానికి మానవునికి అర్థం కావడానికే స్వామి అనేక నిర్వచనాలు చెప్పాడు. కాని ఈశ్వరుని స్వభావం అనిర్వచనీయం. అనుభవించవలసిందే. ఐక్యం కావాల్సిందే తప్ప ఆయన్ని గురించి తెలుసుకోవడం, నిర్వచించడం మానవునికి అసాధ్యమైన పని అనేది నిర్వివాదం. అయినా భగవాన్ మహాయోగీశ్వరుడైన పార్థుని మానసిక స్థితిని గమనించి ఈశ్వర నిర్వచనాన్ని అందించిన తీరును తెలుసుకుందాం. పరమాత్మ తత్వాన్ని గురించి శ్రీకృష్ణుడు ఇలా చెప్పాడు. శాశ్వతమైన వాణ్ణి జ్యోతులన్నింటికి జ్యోతి, తమస్సు కు అతీతుడు అతడే జ్ఞానం, జ్ఞేయం, జ్ఞానగమ్యం, అందరి హృదయాలలో ఉండే 'నీళ్లలో రసం, సూర్యచంద్రుల్లో కాంతి, అన్ని వేదాల లోని ప్రణవం. ఆకాశంలోని శబ్దం, మనుష్యుల్లోని పౌరుషం నేను' ఇలా ఈ మహనీయ శ్లోకాల భావాల్ని ఆకళింపు చేసుకుంటే ఆ మాట్లాడేది ఈశ్వరుడు కాక మరెవరవుతారు. ❑

# శాకాన్నం

అన్నం- కప్పు, క్యారెట్, బీన్స్ ముక్కలు - రెండూ కలిపి పావుకప్పు, పచ్చిబఠాణీ- రెండు చెంచాలు, క్యాప్సికం, వంకాయ, బంగాళాదుంప- ఒక్కోటి చొప్పున, బెండకాయలు- రెండు, చిక్కుడుకాయలు-రెండు, జాజికాయపొడి - అరచెంచా, జాపత్రి పొడి - పావుచెంచా, యాలకులు-మూడు, లవంగాలు-నాలు,దాల్చిన చెక్క -చిన్న ముక్క నెయ్యి - పావుకప్పు, ఉప్పు-తగినంత, కరివేపాకు రెబ్బలు - రెండు.

**తయారీ :** కూరగాయ ముక్కలన్నింటిని ఓ గిన్నెలోకి తీసుకుని అవి మునిగేలా నీళ్లుపోసి పొయ్యి మీద పెట్టాలి. అవి మరీ మెత్తగా కాకుండా ఉడికించి తీసుకోవాలి. ఇప్పుడు పొయ్యిమీద గిన్నె పెట్టి నెయ్యి కరిగించాలి. అందులో జాజికాయపొడి, జాపత్రిపొడి, యాలకులూ, లవంగాలూ, దాల్చిన చెక్కపొడీ వేసి వేయించుకోవాలి. నిమిషమయ్యాక కూరగాయ ముక్కలన్నింటినీ వేసేయాలి. అవి వేగాక కరివేపాకు, అన్నం, తగినంత ఉప్పువేసి బాగా వేయించుకుని తీసుకుంటే చాలు.



# తెలంగాణ క్రికెటర్ గొంగడి త్రిషకు ఘనస్వాగతం



**హైదరాబాద్:** ఐసిసి మహిళల అండర్19 విభాగం టి20 ప్రపంచకప్‌లో విజేతగా నిలిచిన భారత జట్టులో సభ్యురాలయిన తెలంగాణ క్రికెటర్ గొంగడి త్రిషకు ఎయిర్‌పోర్టులో ఘనస్వాగతం లభించింది. టోర్నీ ముగిసిన తర్వాత తొలిసారి హైదరాబాద్‌కు వచ్చిన త్రిషకు తెలంగాణ క్రీడాశాఖమంత్రి వి.శ్రీనివాసగౌడ్ శంసాబాద్ ఎయిర్‌పోర్టులోఘనస్వాగతం పలికారు. ఈ టోర్నీలో త్రిషతోపాటు ఓమ్యాచ్‌లో భారత జట్టుకు ఆడిన హైదరాబాద్‌క్రీడాకారిణి యశశ్రీ, జట్టుకు ఫిట్‌నెస్‌ట్రెయినర్‌గా వ్యవహరించిన శాలినీలకు కూడా మంత్రి క్రీడాశాఖ అధికారులు పుష్పగుచ్ఛాలందించి స్వాగతం పలికారు. దక్షిణాఫ్రికా వేదికగా జరిగిన అండర్19 ప్రపంచకప్‌లో భారత్‌ఫైనల్‌లో ఇంగ్లండ్‌ను ఓడించి విశ్వవిజేతగా నిలిచినసంగతి తెలిసిందే. ఫైనల్‌లోత్రిష 24 పరుగులతో టాప్‌స్కోరర్‌గా నిలిచి విజయంలో కీలకపాత్రపోసించింది. క్రికెటర్లు వారి తల్లితండ్రులను మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సత్కరించారు. త్రిషకు స్వాగతం పలికేందుకు అధికారులు క్రీఢాభిమానులు పెద్దసంఖ్యలో వచ్చారు.



# వెన్నునొప్పినుంచి బుమ్రా రికవరీ

**ముంబయి:** టీమిండియా స్టార్‌పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా మళ్లీ గాడిలోపడినట్లే. వెన్నునొప్పితో జట్టుకు దూరం అయిన బుమ్రా చాలాకాలం ఆటకు దూరం అయ్యాడు. ఆసియా కప్ ప్రారంబానికిముందే ఆతనికి వెన్నునొప్పి తీవ్రం అయింది. దీనితో ఆతడు జట్టుకు దూరం అయ్యాడు. ఆటోర్నీలో కూడా ఆడలేదు. టి20 ప్రపంచకప్‌ఋ దృష్టిలో ఉంచుకుని ఆతడిని ఒత్తిడిచేసిన బిసిసిఐ ఆస్ట్రేలియాతో టి20 మ్యాచ్‌లకు తీసుకుంది. వెన్నునొప్పి తిరగబెట్టడంతో మళ్లీ దూరం అయ్యాడు. తర్వాత బంగ్లాదేశ్‌తో టెస్టులకు ఆతడిని ఎంపికచేస్తారని అంతా భావించారు. కానీ ఫిట్‌నెస్ టెస్టును క్లియర్‌చేయలేకపోయాడు. దీనితో ఆస్ట్రేలియాతో జరిగే తొలి రెండు టెస్టులకు ఎంపికచేయలేదు. ప్రస్తుతం ఆతడు నేషనల్ క్రికెట్ అకాడమీలో ప్రాక్టీస్‌చేస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం బుమ్రా బౌలింగ్‌కూడా చేస్తున్నాడు. అన్నీ అనుకున్నట్లు జరిగితే బుమ్రా చివరి రెండుటెస్టులకు రావచ్చని అంచనా. లేదంటే బిసిసిఐ కొత్తరూల్స్ ప్రకారం ఆతడినిదేశవాళీ టోర్నీల్లో ఆడించిన తర్వాతనే జట్టుకు తీసుకుంటారేమోచూడాలి. ఏది ఎలా ఉన్నా బుమ్రా మళ్లీ బౌలింగ్‌చేయడం భారత క్రికెట్‌కు శుభవార్తే అని అభిమానులు సంతోషం వ్యక్తంచేస్తున్నారు. ఆస్ట్రేలియాతో సిరీస్ ఆడితే జట్టుకు బుమ్రా కీలకం అవుతాడని అంచనా.

# కోహ్లా కింగ్ అయితే గిల్ ఓ ప్రిన్స్!





**ముంబయి:** క్రికెట్‌లో ఇపుడు కోహ్లా వారసుడు దొరికేసాడు. కివీస్‌తో జరిగిన మూడో టి20లో సత్తాచూపించిన శుభ్‌మన్‌గిల్‌ను ఇపుడు విరాట్‌కోహ్లా వారసుడుగా ఫ్యాన్స్‌ప్రశంసలు కురిపిస్తున్నాడు. అభిమానులైతే కోహ్లాకింగ్ అయితే గిల్‌ప్రిన్స్ అంటున్నారు. టి20ల్లో అత్యధిక వ్యక్తిగత స్కోరునమోదుచేసిన బ్యాటర్‌గా గిల్ రికార్డు సృష్టించాడు. ఆసియా కప్‌లో ఆఫ్ఘనిస్తాన్‌పై కోహ్లాచేసిన 122 పరుగులే ఇప్పటివరకూ భారత్ తరపున టి20ల్లో అత్యధిక స్కోరు అయితే ఇపుడు ఆస్కోరును గిల్ అధిగమించాడు. మూడు ఫార్మాట్లలో సెంచరీ బాదిన ఐదో భారత క్రికెటర్ రికా3ర్డుకూడా సాధించాడు. ఇప్పటివరకూ సురేశ్‌రైనా, రోహిత్‌శర్మ, కెఎల్‌రాహుల్, విరాట్‌కోహ్లా మాత్రమే మూడు ఫార్మాట్లలోనూ సెంచరీలుచేసాడు. టి20ల్లో సెంచరీచేసిన పిన్నవయస్కుడయిన భారత క్రికెటర్ వన్డేల్లో డబుల్‌సెంచరీచేసిన పిన్నవయస్కుడైన క్రికెటర్ గిల్‌కావడం విశేషం. ఆతడి వయసు ఇపుడు 23 ఏళ్ల 146 రోజులు. విరాట్‌కోహ్లా టి20ల్లో సెంచరీ చేయడానికి వందకుపైగా మ్యాచ్‌లు తీసుకోగా గిల్‌కేవలం ఆరోమ్యాచ్‌లోనే శతకం బాదేసాడు. ప్రస్తుతం గిల్‌ఫామ్‌ను బట్టి చూస్తే ఈయువక్రికెటర్ కోహ్లాకంటే మిన్నగా రాణిస్తున్నాడని చెప్పడంలో అతిశయోక్తిలేదు. గిల్ ను ఫ్యూచర్ అని రోహిత్ ఎప్పుడో చెప్పేసాడు. తాజాగా కోహ్లాకూడా సితార స్టార్ భవిష్యత్తు ఇక్కడుందంటూ యువక్రికెటర్‌పై ప్రశంసలు గుప్పించాడు.

# ధోనీలాగే అవసరమైతే తగ్గాలి.. కలిసి నడవాలి!

## సిరీస్ విజేతగా కెప్టెన్ హార్ధిక్ పాండ్యా



**అహ్మదాబాద్:** తొలిసారి స్వదేశంలో న్యూజిలాండ్‌పై మూడు టి20ల సిరీస్‌ను భారత్ సొంతంచేసుకుని చరిత్ర సృష్టించింది. శుభ్‌మన్‌గిల్‌కు ప్లేయర్‌ఆఫ్‌ది మ్యాచ్, హార్దిక్ పాండ్యకు ప్లేయర్ ఆఫ్‌దిసిరీస్‌గా అవార్డులు దక్కాయి. అవార్డు కోసం ఆలోచించలేదని, పెద్ద స్టేడియంలో అనుకున్న విధంగ ఆరాణించడం సంతోషంగా ఉందని, ఈ అవార్డుతోపాటుట్రోఫీని సొంతంచేసుకోవడంలో సహాయక సిబ్బంది పాత్రకూడా ఉంది. మైదానం వెలుపల వారి సహకారం ఎనలేనిదన్నారు. ఇలాంటి మ్యాచ్ ఆడటం నాకెంతో ఇష్టమని అన్నారు. విజయానికి ఏమి అవసరమో వాటిని అర్థంచేసుకోడానికే ప్రయత్నిస్తానని కెప్టెన్‌గా నా ఆటగాళ్లకు మద్దతుగా నిలుస్తానన్నారు. దూకుడుగా ఉండేందుకు ప్రయత్నిస్తుంటా ఒకవేళ నేను కాస్త తగ్గితే నాటర్న్ కూడా మారిపోతాయన్నారు. సవాళ్లను స్వీకరించడంగురించి ఎప్పుడూ మాట్లాడుకుంటామన్నారు. సిరీస్‌ను గెలిచిన తర్వాత ట్రోఫీని కెప్టెన్ హార్ధిక్‌గిల్‌చేతిలోపెట్టాడు. దోనీలాగే అవసరమైతే తగ్గాల్సి ఉంటుందని, ఆటముఖ్యమని పాండ్యా చెప్పాడు. ఇక్కడే ఐపిఎల్ ఫైనల్‌కూడా ఆడామని, అప్పుడు రెండో ఇన్నింగ్స్ కఠిన సవాల్ ఎదురైందని, కానీ ఈమ్యాచ్‌ను మాత్రం ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా చాలా సింపుల్‌గా ఆడాలనిభావించామన్నారు. ఎందుకంటే ఇది సిరీస్‌విజేతను నిర్ణయిస్తుందని, అందుకే తొలుత బ్యాటింగ్‌చేసామని, మావాళ్లంతా అద్భుతంగా ఆడారని భవిష్యత్తులో ఇదే ప్రదర్శన చూపిస్తామని చెప్పాడు.

# గవాస్కర్‌ట్రోఫీ చివరి మ్యాచ్ ప్రేక్షకులుగా భారత్, ఆస్ట్రేలియా ప్రధానులు

**న్యూఢిల్లీ:** బోర్డర్ గావస్కర్‌ట్రోఫీలోభాగంగా భారత్ అస్ట్రేలియా జట్లమధ్య జరిగే నాలుగు టెస్ట్‌సిరీస్‌లు ప్రారంభం కానున్నాయి. ఈనెల 9నుంచి నాగ్‌పూర్‌వేదికగా జరిగే తొలిటెస్ట్‌తో ఈసిరీస్‌ప్రారంభం అవుతుంది. ఇప్పటికే ఈ సిరీస్‌కోసం ఆస్ట్రేలియా జట్టు భారత్‌కు చేరుకుని బెంగలూరు వేదికగా సన్నాహకాలుచేస్తోంది. ఆలూరు వేదికగా ఏర్పాటుచేసిన శిక్షణాశిబిరంలో టర్నింగ్‌ట్రాక్స్ పై ఆసీస్‌జట్టు కసరత్తులుచేస్తోంది. ఈసిరీస్ చివరిమ్యాచ్ అహ్మదాబాద్ మోతేరా స్టేడియంలో జరగనున్నందున ఆ మ్యాచ్‌కు ప్రధాని నరేంద్రమోడీ హాజరుకానున్నారు.

భారత ప్రధానితోపాటు ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోని అల్బనీస్‌కూడా హాజరవుతారని బోర్డువర్గాలు తెలిపాయి. మార్చి 9నుంచి 13వరకూ జరిగే ఈమ్యాచ్‌ను ఇద్దరుప్రధానులు ప్రత్యక్షంగా వీక్షిస్తారని పేర్కొన్నాయి.




ఆస్ట్రేలియా వేదికగాజరిగిన రెండు బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలను టీమిండియా సాధించింది ఈ ఓటమికిప్రతీకారంగా ఆసీస్ పట్టుదలతో ఉంది. ఈ క్రమంలోనే ప్రాక్టీస్‌మ్యాచ్ ఆడకుండా టర్న్‌వికెట్‌పై ప్రాక్టీస్‌చేస్తోంది. నాగ్‌పూర్‌లో తొలిటెస్టు ఢిల్లీ వేదికగా రెండో టెస్ట్, మార్చి 1నుంచి ఐదువరకూ ధర్మశాల వేదికగా మూడో టెస్టు, మార్చి 9నుంచి 13వరకూ అహ్మదాబాద్ వేకదిగా చివరిటెస్టు జరుగుతుంది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరాలంటే టీమిండియా ఈ సిరీస్ గెలవడం ఎంతోకీలకం. 2:0తో లేదా 3:1తో ఆసీస్‌ను ఓడిస్తేనే టీమిండియా డబ్ల్యుటిసి ఫైనల్ చేరుతుంది. అంతేకాకుండా టెస్ట్‌ర్యాంకింగ్స్‌లో కూడా అగ్రస్థానానికి చేరే వీలుంటుంది. అందువల్లనే టీమిండియా ఈ సిరీస్‌నుప్రతిష్టాత్మకంగా తీసుకుంది.


# గవాస్కర్‌ట్రోఫీకి జడేజా రెడీ



**చెన్నై:** స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీతో బరిలోకి దిగుతున్నాడు. ఇటీవలే సౌరాష్ట్ర తరపున తమిళనాడుతో రంజీలో ఆడిన జడ్డూ ఫిట్‌నెస్ నిరూపించుకున్నాడు. ఈ వారంతంలో ఆతడు భారత జట్టుతోకలుస్తాడు. ఈమధ్య దొరికిన బ్రేక్‌లో హైదరాబాద్‌క్రికెటర్ తిలక్‌వర్మను జడేజా బెంగలూరులో కలిసాడు. హైదరాబాద్ ఆల్‌రౌండర్‌పై జడేజా ప్రశంసలు కురిపించాడు. భారత క్రికెట్‌భవిష్యత్‌తో సరదాగా గడుపుతున్నానంటూ తిలక్‌వర్మతో దిగిన ఫోటోను ఇన్‌స్టాలో షేర్‌చేసాడు.గత ఏడాద ఐపిఎల్‌లో ముంబయి ఇండియన్స్ తరపున తిలక్‌వర్మ సత్తాచాటాడు. 2020:21మధ్య సయ్యద్‌ముస్తాక్ ఆలీ ట్రోఫీలో ఏడు మ్యాచ్‌లు ఆడిన వర్మ 147.26 స్ట్రైక్‌రేట్‌తో 215 పరుగులుచేసాడు. 2021:22 విజయ్‌హజారే ట్రోఫీలో ఐదు మ్యాచ్‌ల్లో 180 పరుగులుచేసిన తిలక్ నాలుగు వికెట్లు తీసాడు. దీనితోఐపిఎల్ వేలంలో ముంబయి ఇండియన్స్ ఫ్రాంచైజీ ఆతడిని 1.7 కోట్లకు కొనుగోలుచేసింది. ఇక జడేజా పరంగాచూస్తే గత సెప్టెంబరులో మోకాలి గాయం కారణంగా క్రికెట్‌కు దూరం అయిన జడేజా ఇటీవలే కోలుకున్నాడు. బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలోభాగంగా ఆస్ట్రేలియాతో తొలిరెండు టెస్టులకు బిసిసిఐ ఎంపికచేసింది. కానీ ఫిట్‌నెస్ నిరూపించుకోవాలనిసూచించింది. దీనితో తమిళనాడులో రంజీ మ్యాచ్ ఆడిన జడేజా రెండో ఇన్నింగ్స్‌లో ఏడు వికెట్లుతీసాడు. ఆసీస్‌తో తొలిరెండు టెస్టులకు భారత జట్టును బిసిసిఐప్రకటించింది. రోహిత్‌శర్మ, కెఎల్‌రాహుల్, శుభ్‌మన్‌గిల్, ఛతేశ్వర్‌పుజారా, విరాట్‌కోహ్లా, శ్రేయస్ అయ్యర్, కెఎస్‌భరత్, ఇషాన్‌కిషన్, రవిచంద్రన్ అశ్విన్, అక్షర్‌పటేల్, కుల్దీప్‌యాదవ్, రవీంద్రజడేజా, మహ్మద్‌షమీ, మహ్మద్‌సిరాజ్, ఉమేష్‌యాదవ్, జయదేవ్ ఉనద్కత్, సూర్యకకుమార్‌యాదవ్‌లుంటారు.

# సిటీ గ్రూప్ సంచలన నిర్ణయం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** అదానీ గ్రూప్ వ్యాపారాలపై అమెరికా రీసెర్చ్ సంస్థ హిండెన్‌బర్గ్ నివేదికలను బ్యాంకులు పరిశీలించడం వేగ వంతం చేశాయి. బుధవారం ప్రఖ్యాత క్రెడిట్ సూయిస్ నిర్ణ యం తీసుకోగా, గురువారం సిటీ గ్రూప్ ఇంక్ అదేదారిని ఎంచుకుంది. వెల్త్ ఆర్మ్ మార్జిన్ లోన్‌ల కోసం



గౌతమ్ అదానీ గ్రూప్ ఆఫ్ ఫర్మ్‌ల సెక్యూరిటీలను తాకట్టుగా అంగీకరించడం ఆపివేసింది. అయితే దీనిపై అధికారికంగా బ్యాంకు ఎలాంటి ప్రకటన చేయలేదు. అదానీ గ్రూప్ రోజు రోజుకూ చిక్కుల్లోకి జారుకుంటున్న తరుణంలో అంతర్జాతీయ బ్యాంకులు ముందుగా అప్రమత్తం అవుతున్నాయి. క్రెడిట్ సూయిస్ ముందుగా అప్రమత్తం కావడంతో ఈ పరిణామాలు ప్రారంభమైనట్లు బ్లూమ్ బెర్గ్ ప్రకటించింది. అదానీ కంపెనీల ఆర్థిక ఆరోగ్య పరిస్థితిపై ప్రశ్నలు వెల్లువెత్తిన తరుణంలో గ్రూప్ బాండ్ ధరలు కూడా క్షీణించాయి. బహిరంగంగా అంతర్జాతీయ బ్యాంకులు ఎలాంటి ప్రకటన చేయనప్పటికీ, అంతర్గత మెమోల్లో స్పష్టమైన ఆదేశాలు వచ్చినట్లు తెలుస్తోంది. 'అదానీ జారీ చేసిన అన్ని సెక్యూరిటీలకు' రుణ విలువను తక్షణమే అమల్లోకి తీసుకురావాలని నిర్ణయించుకున్నట్లు బ్యాంకు మెమోలో పేర్కొంది. ఇప్పటి వరకు అదానీ గ్రూప్ కంపెనీల షేర్ల విలువ దాదాపు 92 బిలియన్ డాలర్ల మేర క్రాష్ అయింది.

### బ్యాంకులకు ఆర్‌బిఐ కీలక ఆదేశాలు

హిండెన్‌బర్గ్ నివేదిక స్టాక్ మార్కెట్లో కలకలం రేపిన విషయం విదితమే. అదానీ గ్రూప్ అవకతవకలకు పాల్పడిందన్న హిండెన్ బర్గ్ రిపోర్ట్‌తో ఆ కంపెనీ షేర్లు భారీగా పతనమయ్యాయి. దీంతోపాటు ప్రపంచ కుబేరుల్లో ఒకరైన గౌతమ్ అదానీపై విమర్శలు కూడా వ్యక్తమవుతున్నాయి. హిండెన్ బర్గ్ నివేదిక సెగ పార్లమెంటుకు కూడా తాకింది. అదానీ గ్రూప్ కంపెనీ అవకతవకలపై చర్చ జరపాలంటూ విపక్ష పార్టీలు డిమాండ్‌చేస్తున్నాయి. ఈ తరుణంలో రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా స్థానిక బ్యాంకులకు కీలక ఆదేశాలిచ్చింది. అదానీ గ్రూప్ ఆఫ్ కంపెనీలు ఎంత మేర రుణాలు తీసుకున్నాయి. వాటి వివరాలను ఇవ్వాలని ఆర్‌బిఐ ప్రభుత్వం, ప్రభుత్వేతర బ్యాంకులకు సూచించినట్లు తెలిసింది.

# 20 వేల కోట్ల ఎఫ్‌పిఒ వద్దనుకున్న అదానీ

**ముంబై, ఫిబ్రవరి 2:** ఎట్టకేలకు ప్రముఖ పారిశ్రామిక వేత్త, అదానీగ్రూప్ సంస్థల అధినేత, అపర కుబేరుడు గౌతమ్ అదానీ తాజా పరిణామాల నేపథ్యంలో నోరు విప్పారు. అదానీ ఎంటర్‌ప్రైజెస్ 20వేల కోట్ల మలి విడత పబ్లిక్ ఆఫర్‌ను ఉపసంహరించుకోవడంపై అదానీ గ్రూప్ కంపెనీల చైర్మన్ గౌతమ్ అదానీ స్వయంగా క్లారిటీ ఇచ్చారు. స్టాక్ మార్కెట్లో చోటు చేసుకున్న ఒడుదుడుకులే తాము ఈ నిర్ణయం తీసుకోవడం వెనుక ప్రధానమైన కారణమని ఆయన వివరించారు. ప్రతిపాదిత ఫాలో ఆన్ పబ్లిక్ ఆఫర్‌ను ఉపసంహరించుకున్న షాకింగ్ నిర్ణయం తర్వాత, అదానీ గ్రూప్ సంస్థల యొక్క ప్రస్తుత కార్యకలాపాలు లేదా భవిష్యత్తు ప్రణాళికలు




ఏ విధంగానూ ప్రభావితం కావని అదానీ గ్రూప్ సంస్థల అధినేత గౌతమ్ అదానీ పెట్టుబడిదారులకు భరోసా ఇచ్చారు. అదానీ సంస్థల బ్యాలెన్స్ షీట్ బలంగానే ఉందని, సంస్థ రుణ బాధ్యతలను నెరవేర్చడంలో అదానీ గ్రూప్ సంస్థకు ఉన్న ట్రాక్ రికార్డు కూడా బాగుందని ఈ సందర్భంగా ప్రస్తావించారు. మార్కెట్లో అస్థిరతను పరిగణనలోకి తీసుకొని ఫాలో ఆన్ పబ్లిక్ ఆఫర్ నిర్వహించడం సరైనది కాదని బోర్డు గట్టిగా భావించడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు గౌతమ్ అదానీ వెల్లడించారు. సకాలంలో ప్రాజెక్టులను అమలు చేయడం, డెలివరీ చేయడంపై తమ దృష్టిసారిస్తామని అదానీ తెలిపారు. తమ ఆస్తులు పటిష్టంగానే ఉన్నాయన్నారు. దీర్ఘకాలిక విలువ సృష్టిపైన దృష్టిసారించడం కొనసాగిస్తామని గౌతమ్ అదానీ తెలిపారు. మా ప్రతి వ్యాపారం బాధ్యతాయుతమైన రీతిలో విలువను సృష్టించడం కొనసాగిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అంతర్జాతీయ భాగస్వామ్యం కలిగి ఉన్న తమ సంస్థలు ఏర్పాటుచేసుకున్న గవర్నెర్స్ సూత్రాలు బలమైన ధ్రువీకరణ అని ఆయన పేర్కొన్నారు. స్టాక్ మార్కెట్ స్థిరీకరించబడిన తర్వాత, అదానీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ తన కేపిటల్ మార్కెట్ వ్యూహాన్ని సమీక్షిస్తుందని, వ్యాపార కార్యకలాపాలలో పాలన, సామాజిక, పర్యావరణ సూత్రాలకు ప్రాధాన్యతనిస్తూ కొనసాగుతుందని ఆయన వెల్లడించారు. భారతదేశ వెలుపల, లోపల పెట్టుబడి బ్యాంకర్లు, సంస్థాగతంగా ఉన్న పెట్టుబడిదారులు, వాటాదారుల నుంచి ఈ సమయంలో వస్తున్న మద్దతుకు అదానీ కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా పెట్టుబడిదారుల నుంచి గ్రూపుకు మద్దతు లభిస్తుంది అన్న నమ్మకాన్ని అదానీ వ్యక్తం చేశారు. పెట్టుబడిదారుల ప్రయోజనాలే తమ మొదటి ప్రాధాన్యత అని పేర్కొన్న ఆయన, సంభావ్య నష్టాల నుంచి పెట్టుబడిదారులను రక్షించడానికి తాను ఎఫ్‌పిఒను ఉపసంహరించుకున్నానని అదానీ తేల్చి చెప్పారు.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 2:** దేశీయ స్టాక్ మార్కెట్లు సూచీలు గురువారం లాభాల్లో ముగిసాయి. ఉదయం ఊగిసలాట మధ్య ట్రేడింగ్ ప్రారంభించిన మార్కెట్లు దాదాపు చివరి గంటన్నర ముందు వరకు అదే బాటలో కొనసాగాయి. చివరికి కొనుగోళ్ల మద్దతుతో ఇంట్రాడే గరిష్టాలను నమోదు చేశాయి. కానీ ముగింపునకు ముందు నిఫ్టీలో అమ్మకాలు జోరందుకొని ఈ సూచి ఫ్లాట్‌గా ముగిసింది. చివరికి సెన్సెక్స్ 224.16 పాయింట్లు లాభపడి 59,933.84 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 5.90 పాయింట్లు నష్టపోయి 17,612.30 పాయింట్ల వద్ద నిలిచింది. ఐటిసి, ఇండస్ ఇండ్ బ్యాంఉ, హిందుస్థాన్ యూనిలీవర్, ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టిసిఎస్, ఐసిఐసిఐ బ్యాంకు, కోటక్ మహీంద్రా బ్యాంకు, మారుతి సుజుకి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఎన్‌టిపిసి, హెచ్‌డిఎఫ్‌సి, టైటాన్ కంపెనీ, టాటా స్టీల్, బజాజ్ ఫైనాన్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఏసియన్ పెయింట్స్, సన్‌ఫార్మా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అదానీ ఎంటంర్‌ప్రైజెస్ షేరు ఏకంగా 27శాతం క్షీణించింది. అదానీ పవర్, అదానీ విల్మర్, అదానీ టోటల్ గ్యాస్, అదానీ గ్రీన్ ఎనర్జీ, అదానీ ట్రాన్స్‌మిషన్ లోయర్ సర్క్యూట్‌లను తాకాయి.




# బులియన్ మార్కెట్ కళకళ

**ముంబై, ఫిబ్రవరి 2:** బంగారం, వెండి ధరలు రికార్డులను బద్ధలు కొడుతున్నాయి. విపరీతంగా పెరిగిన ధరలు సామాన్య, మధ్యతరగతి ప్రజలకు షాక్ ఇస్తున్నాయి. ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేయడం కోసం యుఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్లు పెంచడంతో ఒక్కసారిగా బంగారం ధరలు రికార్డుస్థాయికి చేరుకున్నాయి. అంతర్జాతీయంగా స్పాట్ గోల్డ్ ధర ఔన్స్‌కు 1950 డాలర్ల మార్కును దాటిట్రేడవుతోంది. ఇక స్పాట్ సిల్వర్ రేట్ 24.20 డాలర్ల వద్ద కొనసాగుతోంది. అంతర్జాతీయంగా బంగారం, వెండి ధరలు పెరగడంతో దాని ప్రభావం దేశీయంగాను కనిపిస్తుంది. ఊహించని విధంగా రికార్డులను బ్రేక్ చేస్తూ బంగారం ధరలు భారతదేశంలో సరికొత్త గరిష్టాలకు చేరుకున్నాయి. గురువారం 22 క్యారెట్ల బంగారం ధర రూ.500 పెరగ్గా, 24 క్యారెట్లు రూ.550 పెరిగింది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.53వేలుగా ఉండగా, 24క్యారెట్ల ధర రూ.57,820 గా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.53,160గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.57,990 గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.53,010 గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.57,830గా ఉంది. విజయవాడలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారంధర రూ.53,010గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.57,830గా ఉంది. మొత్తంగా చూస్తే బంగారం ధరలు యుఎస్ ఫెడ్ వడ్డీరేట్లు పెంచగానే ఒక్కసారిగా పెరిగిపోయిన పరిస్థితి కనిపిస్తుంది. రెక్కలొచ్చిన బంగారంధరలు తిరిగి కిందికి దిగే పరిస్థితులు లేవని తాజా పరిణామాలతో అర్థమవుతుంది. పెరుగుతున్న ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేయడం కోసం యుఎస్ ఫెడ్ వడ్డీరేట్లు పెంచడంతో బంగారం కొత్త రికార్డులను చేరుతోంది.

# వ్యక్తిగత పొదుపు విస్మరించిన కేంద్రం: మాజీ మంత్రి చిదంబరం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** బడ్జెట్ 2023లో ఆదాయ పన్ను విధానంలో పలు మార్పుల నేపథ్యంలో వివిధ వర్గాల్లో దీనిపై ప్రధానంగా చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో కొత్త, పాత పన్ను విధానం పేరిట ప్రభుత్వం హడావుడి సృష్టించిందని కేంద్ర మాజీ ఆర్థిక మంత్రి, కాంగ్రెస్ నేత పి.చిదంబరం అన్నారు. తద్వారా ప్రజల వ్యక్తిగత పొదుపు ప్రాధాన్యాన్ని విస్మరించిందని ఆరోపించారు. మెజారిటీ ప్రజలకు ప్రభుత్వం రక్షణ కల్పించలేకపోతున్న తరుణంలో వ్యక్తిగత పొదుపే వారికి సామాజిక భద్రత అని వ్యాఖ్యానించారు. కొత్త విధానలో ఉన్న రహస్యం బయటపడుతోందని చిదంబరం వ్యాఖ్యానించారు. పన్ను చెల్లింపుదారులు తొందరపడి సొంతంగా ఎలాంటి నిర్ణయానికి రావొద్దని సూచించారు. సరైన లెక్కలు వేసుకోవాలన్నారు. అవసరమైతే ఛార్టెడ్ అకౌంటెంట్లను సంప్రదించాలన్నారు. పన్ను విధానం సంక్లిష్టంగా ఉందని ఆయన అన్యాపదేశంగా అభిప్రాయపడ్డారు. పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పద్దును చిదంబరం బుధవారం కఠోరమైన బడ్జెట్‌గా వ్యవహరించిన విషయం విదితమే. సామాన్యుల అవసరాలు ఎంతమాత్రం పట్టించుకోలేదన్నారు. ప్రభుత్వంపై భరోసా పెట్టుకున్న ప్రజలను మోసం చేశారని ఆరోపించారు.

# రూ.24వేల కోట్ల నష్టం చూసిన విమానయాన రంగం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** భారత విమానయాన పరిశ్రమ 2020-22 మధ్య రెండు ఆర్థిక సంవత్సరాల్లో రూ.24 వేల కోట్లకుపైగా నష్టాలను చవిచూసింది. గురువారం కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ లోక్‌సభలో అడిగిన ఓ ప్రశ్నకు సమాధానంగా ఈ వివరాలను వెల్లడించింది. మంత్రిత్వ శాఖ ప్రకారం, పరిశ్రమ2020-21లో రూ.12,479 కోట్లను, 2021-22లో రూ.11,658 కోట్లను నష్టపోయింది. పరిశ్రమకు మద్దతిచ్చేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని, విమాన ఇంధనం (ఎటిఎఫ్)పై విలువ ఆధారిత పన్ను తగ్గింపు నిర్ణయం తీసుకున్నామని మంత్రిత్వ శాఖ తెలిపింది. అంతేకాకుండా డొమెస్టిక్ మెయింటెనెన్స్, రిపేర్ అండ్ ఓవర్‌హాల్ సేవలపై జిఎస్‌టిని 18శాతం నుంచి 5 శాతానికి తగ్గించామన్నారు. ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ, ఇతర విమానాశ్రయాల అభివృద్ధి, ఇప్పటికే




ఉన్న టెర్మినళ్ల విస్తరణ, మార్పులు, ఇతర కార్యకలాపాల కోసం రాబోయే ఐదేళ్లలో రూ.98 వేల కోట్ల మూలధన వ్యయాన్ని లక్ష్యంగా కలిగి ఉంది. విమానయాన రంగానికి ఎమర్జెన్సీ క్రెడిట్ లైన్ గ్యారెంటీ స్కీమ్ పథకాన్ని కూడా ప్రభుత్వం ఆమోదించిందని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

# వాణిజ్యం

## లేఆఫ్‌లకు బదులు 'ఇంటెల్' జీతాల్లో కోత


**ముంబై, ఫిబ్రవరి 2:** ఐటి దిగ్గజ సంస్థ ఉద్యోగులను తొలగిస్తూ ఖర్చులు తగ్గించుకునే పనిలో పడ్డాయి. ఉద్యోగులను తొలగిస్తున్న క్రమంలోనే ఇంటెల్‌సంస్థ ఉద్యోగులను తొలగించకుండా, వేతనాలు తగ్గించే యోచనలో ముందుకు కది లింది. ఇంటెల్ తన ఉద్యోగుల జీతాలను తొలగించనున్నట్లు ప్రకటించింది. అయితే కంపెనీ సిఇఒ స్థాయి నుంచి కిందిస్థాయి ఉద్యోగులవరకు తమ జీతాలను తగ్గించేందుకు నిర్ణయం తీసుకుంది. ఇంటెల్ తాజాగా ఆసంస్థ సిఇఒ పాట్ గెల్‌సింగర్ వేతనంలో 25శాతం కోత విధించగా, ఎగ్జిక్యూటివ్ స్థాయి ఉద్యోగులకు 15శాతం వేతనం తగ్గించను న్నారు. సీనియర్ మేనేజర్లకు 10 శాతం, మధ్యస్థాయి మేనేజర్లకు 5శాతం వేత




నాల్లో కోత విధించేందుకు నిర్ణయం తీసుకుంది.

## ఫెడ్‌ఎక్స్‌లో 10% ఉద్యోగులు ఔట్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** ప్రముఖ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ ఫెడ్‌ఎక్స్ కార్ప్ కూడా ఉద్యోగులను తొలగించేందుకు నిర్ణయించింది. అమెరికాలో ఇప్పటికే 12 వేల మంది సాధారణ ఉద్యోగులను తొలగించిన సంస్థ ఇప్పుడిక మేనేజ్‌మెంట్ వర్క్ ఫోర్స్ ను తగ్గించుకునేందుకు నిర్ణయించింది. షిప్పింగ్ మందగమనం నేపథ్యంలో ఫెడెక్స్ కార్ప్ తన గ్లోబల్ మేనేజ్‌మెంట్ సిబ్బందిలో 10శాతం కంటే ఎక్కువ మందిని తొలగిస్తున్నట్లు వాల్ స్ట్రీట్ జర్నల్ తెలిపింది. ఈ మేరకు తమ సిబ్బందిని ఇ-మెయిల్ సమాచారాన్ని అందించింది. అలాగే కంపెనీ ఆఫీసర్, డైరెక్టర్ ర్యాంకుల పరిమాణాన్ని తగ్గిస్తున్నట్లు, కొన్ని టీంలను కలిపివేస్తున్నట్లు చీఫ్ ఎగ్జిక్యూటివ్ రాజ్ సుబ్రమణ్యం వెల్లడించారు. సంస్థ అభివృద్ధి కోసం దురదృష్టవశాత్తూ ఇలాంటి నిర్ణయం తీసుకోక తప్పలేదని పేర్కొన్నారు. డిసెంబరులో దాని ఆర్థిక ప్రకటన ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా 5,50,000 కంటే ఎక్కువ మంది ఉద్యోగులు ఉన్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.